RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 320, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 23 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-

## పాక్ లో ఉగ్రదాడి... 16 మంది మృతి

పాక్‌లో సైనిక కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి



ఈ దాడిలో లెఫ్టినెంట్ కల్నల్ సహా ఇద్దరు సైనికులు మృతి

భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు హతం

2లో

# దొంగలను నడిరోడ్డుపై నిలబెడతా

## రాష్ట్రంలో బూతులు తిట్టేవారిని పరామర్శిస్తున్నారు

- ★ నెయ్యే కాదని సిట్ తేల్చింది
- ★ కాంగ్రెస్ ప్రవర్తన సిగ్గుచేటు
- ★ పరామర్శల పేరిట బలప్రదర్శనలా?
- ★ అంతర్జాతీయ సదస్సులో అర్ధనగ్న ప్రదర్శన దారుణం



నరసరావుపేట: సాక్షాత్తూ వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని శాసనమండలిలోకి తీసుకెళ్లారు. చంద్రబాబు మాట్లాడుతూ పాదరక్షలు వేసుకుని స్వామి చిత్రాలను విసిరేశారు. ఇలాంటి వాళ్లతో రాజకీయం చేయాలా? వేంకటేశ్వరస్వామి విషయాన్ని బయట మాట్లాడకూడదనుకున్నాను. రెండు రోజులు ఓపిక పట్టాను. నాపైనే నెపం వేసే ప్రయత్నం చేస్తుంటే ఎలా ఊరుకుంటాను? దొంగే దొంగ అంటుంటే.. దొంగను పట్టి నడిరోడ్డుపై నిలబెట్టాల్సిన బాధ్యత నాపై ఉంది. అందుకే మాట్లాడుతున్నా. మీరంతా ఈ విషయంలో నాతో నడవాలి.

'తిరుమల తిరుపతి దేవస్థానంలో నాసిరకం ప్రసాదాలు గత ఐదేళ్లు అందరూ తిన్నారు. వైకాపా వారు భక్తుల మిగతా..2లో

## పెట్టుబడి వాతావరణానికి నష్టం కలిగించిన వ్యక్తి జగన్



2లో

- అలాంటి వ్యక్తి 'యూత్ కాంగ్రెస్' నిరసనలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు నటిస్తున్నారు: లోకేశ్
- దేశ ప్రయోజనాల కోసం చింతిస్తున్నట్లు నటించడం విడ్డూరంగా ఉంది
- ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నిరసనలపై జగన్ ఆందోళన వ్యక్తం
- "2017లో ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు భంగం కలిగించేందుకు ఎయిర్‌పోర్ట్ వద్ద ధర్నా

## రూ.50 లక్షల విరాళంతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం



పవన్‌కల్యాణ్ దత్తత గ్రామం కొణిదెలకు కొత్తదశ

వివిధ పథకాల కింద రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు

అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మిగతా..2లో

# పార్టీలో సీట్ల కోసం ఏ కోటాలూ ఉండవు

- కాంగ్రెస్ మెజార్టీ 2 నుంచి 12 శాతానికి పెంచాం
- అసెంబ్లీ ఎన్నికల్లో ఆధిక్యత 2% ఓట్లే
- మున్సిపల్ ఎన్నికల్లో 12 శాతానికి పెరిగింది
- పార్టీపై ప్రజల్లో పెరిగిన నమ్మకం, విశ్వాసమే కారణం



హైదరాబాద్: "డీసీసీ అధ్యక్షుల ప్రతి చర్యనూ మేం గమనిస్తున్నా ప్రతిరోజు మార్కులు వేయం. మనం ఎంత బాగా చదువుకున్నా ఏడాదికి ఒకసారే పరీక్షలు పెడతారు. పదవి వచ్చింది కదా.. ఏం చేసినా ఎవరు చూస్తారులే...ఎన్నికల ముందు ఎవరో ఒకరిని పట్టుకుంటే ఏదో ఒక కోటాలో సీటు వస్తుందని కొందరు అనుకుంటున్నారు. ఇక ఏ కోటాలూ ఉండవు. పార్టీలో మెరిట్ కోటా మాత్రమే ఉంటుంది. పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని దుర్వినియోగం చేసుకుంటే మిమ్మల్ని ఆ దేవుడు కూడా బాగుచేయలేడు. సద్వినియోగం చేసుకుంటే సీఎం స్థాయికైనా ఎదగడానికి ఈ పదవి మీకు ఉపయోగపడుతుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మిగతా..2లో

# దేశం ఆత్మనే కాంగ్రెస్.. పార్టీని, దేశాన్ని ఎవ్వరూ విడదీయలేరు

## పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయొద్దు..

- ★ పనిచేసే వారికే కాంగ్రెస్‌లో తగిన ప్రాధాన్యం
- ★ ప్రజల మనసు గెలవడంతోనే ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్ల శాతం పెరుగుతోంది
- ★ డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



వికారాబాద్: కాంగ్రెస్‌లో ఏ కోటా ఉండదు.. కేవలం మెరిట్ కోటా మాత్రమే ఉంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బాగా పనిచేసే వారికి పార్టీలో తగిన ప్రాధాన్యం దక్కుతుందని చెప్పారు. వికారాబాద్‌లోని అనంతగిరి హరిత రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డీసీసీ అధ్యక్షులుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. దేశం ఆత్మనే కాంగ్రెస్.. కాంగ్రెస్ పార్టీని దేశాన్ని ఎవ్వరూ విడదీయలేరు అని చెప్పారు. దేశ స్వాతంత్ర్యానికి 140 ఏళ్ల ముందే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని.. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్.. కాంగ్రెస్ తెచ్చిన స్వాతంత్ర్యం.. ఇచ్చిన రాజ్యాంగాన్ని మిగతా..2లో



## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు.. కూటమిలో కమల్ హాసన్ చేరడంతో మారనున్న సీట్ల లెక్క

2021 తరహాలోనే సీట్ల పంపకాలు కోరుకుంటున్న డీఎంకే

ఎక్కువ స్థానాలు ఆశిస్తున్న కూటమి పార్టీలు కాంగ్రెస్, డీఎండీకే

కొత్తగా కమల్ హాసన్ కూటమిలో చేరడంతో మారనున్న సీట్ల లెక్కలు

తమిళనాడు: త్వరలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే పార్టీకి పొత్తుల విషయంలో చిక్కులు కనిపిస్తున్నాయి. సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (ఎస్‌పీఏ)లో సీట్ల పంపకాలకు సంబంధించి నేటి నుండి చర్చలు ప్రారంభం కానున్నాయి. మిగతా..2లో

## లెబనాన్ పై ఇజ్రాయెల్ వైమానిక దాడి .. 10 మంది మృతి



2లో

- లెబనాన్‌లోని బెకా లోయపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు
- హిజ్బుల్లా సీనియర్ కమాండర్‌తో పాటు 10 మంది మృతి
- దాడిలో చిన్నారులు, సాధారణ పౌరులు కూడా మరణించినట్లు వెల్లడి

# భానుడి భగభగ

- అప్పుడే వేసవి భగభగలు
- పది రోజుల ముందే ముగిసిన శీతాకాలం
- మూడు రోజులుగా రోజుకు సగటున 0.5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుదల
- చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదు





హైదరాబాద్: చలికాలం ముగిసింది. పది రోజుల ముందే రాష్ట్రంలో చలి తీవ్రత పూర్తిగా తగ్గిపోగా... వేసవి భగభగలు అప్పుడే మొదలయ్యాయి. సాధారణంగా రాష్ట్రంలో చలికాలం డిసెంబర్ నుంచి ఫిబ్రవరి చివరి వరకు ఉంటుంది. కానీ ఈసారి నవంబర్ నెలలోనే చలి



తీవ్రత అధికంగా నమోదు కాగా... డిసెంబర్‌లో తీవ్రస్థాయికి చేరింది. జనవరి నెలాఖరు వరకు తీవ్రత ఎక్కువగా ఉండగా... ఫిబ్రవరి రెండో వారం నుంచి చలి క్రమంగా తగ్గింది. ప్రస్తుతం పది రోజుల ముందే చలి తీవ్రత పూర్తిగా మిగతా..2లో

## పాక్ లో ఉగ్రదాడి... 16 మంది మృతి

ఢిల్లీ: పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని బన్ను జిల్లాలో శనివారం సైనిక కాన్వాయ్ లక్ష్యంగా జరిగిన ఆత్మాహుతి దాడిలో ఇద్దరు పాక్ సైనికులు, ఐదుగురు ఉగ్రవాదులు సహా మొత్తం 16 మంది మరణించారు. మృతుల్లో లెఫ్టినెంట్ కల్నల్ స్థాయి అధికారితో పాటు పౌరులూ ఉన్నట్లు సమాచారం. పలువురు సైనికులు గాయపడ్డారు. 15 రోజుల వ్యవధిలో ఇది మూడో ఆత్మాహుతి దాడి. నిఘా వర్గాల సమాచారంతో బన్ను జిల్లాలో భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టాయి. బన్ను నగరాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులకు సిద్ధమైన ఓ ఆత్మాహుతి దళ సభ్యుడిని, ఉగ్రవాదులను సైన్యం అడ్డుకుంది. ఈ క్రమంలో జరిగిన తీవ్రమైన కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. అనంతరం, ఉగ్రవాదులు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని సైనిక కాన్వాయ్‌లోని ఒక వాహనంపైకి నడిపి ఢీకొట్టారు. ఈ ఘటనలో లెఫ్టినెంట్ కల్నల్ షాజాదా గుల్ అమరులయ్యారని సమాచారం. అయితే, ఇటీవలి కాలంలో పాక్‌లో ఉగ్రదాడులు పెరిగాయి. కొద్దిరోజుల క్రితం బజౌర్ జిల్లాలోని ఓ చెక్ పాయింట్ వద్ద మరో ఆత్మాహుతి దాడి జరిగింది. పేలుడు పదార్థాలతో కూడిన వాహనం ఢీకొట్టడంతో ఆ సమయంలో 11 మంది సైనిక సిబ్బంది సహా 12 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే మలంగిలోని ఓ మదర్సా ఉన్న భవనం వద్ద కూడా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి భవనం పూర్తిగా ధ్వంసం అవ్వడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని భవనాలు, అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి.

## పెట్టుబడి వాతావరణానికి నష్టం కలిగించిన వ్యక్తి జగన్

అమరావతి: పెట్టుబడి వాతావరణానికి దేశంలో అత్యంత ఎక్కువ నష్టం చేసిన వ్యక్తి వైకాపా అధినేత జగన్ అని మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు దేశ ప్రయోజనాల కోసం చింతిస్తున్నట్లు నటించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. దిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నిరసనలపై జగన్ ఆందోళన వ్యక్తం చేయడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడుల్ని అడ్డుకోవడానికి, పారిశ్రామికవేత్తల్ని బెదిరించడానికి గతంలో జగన్ చేసిన చర్యలని పలు సంఘటనల్ని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. "2017లో ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు భంగం కలిగించేందుకు ఎయిర్‌పోర్ట్ వద్ద ధర్నా చేశారు. 2019లో ప్రపంచ పెట్టుబడిదారులతో కుదుర్చుకున్న విద్యుత్తు ఒప్పందాల్ని రద్దు చేశారు. 2020లో అమరావతిలో సింగపూర్ ప్రభుత్వం పెట్టుబడుల్ని అడ్డుకున్నారు. 2025లో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిధుల సమీకరణను అడ్డుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు లేఖ రాశారు. 2026లో (ఇప్పుడు) ఏఐ సదస్సులో చోటుచేసుకున్న ఘటనపై ఆందోళన అంటూ అకస్మాత్తుగా నటిస్తున్నారు" అని ఎద్దేవా చేశారు.

## లెబనాన్ పై ఇజ్రాయెల్ వైమానిక దాడి .. 10 మంది మృతి

ఢిల్లీ: పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. లెబనాన్‌లోని బెకా లోయ లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడిలో ఓ సీనియర్ హిజ్బుల్లా ఫీల్డ్ కమాండర్‌తో సహా 10 మంది మరణించారు. మరో 50 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. నవంబర్ 2024లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత జరిగిన అతిపెద్ద దాడి ఇదేనని తెలుస్తోంది. ఈ ఘటనపై లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పందించింది. మృతుల్లో సాధారణ పౌరులు కూడా ఉన్నారని, గాయపడిన వారిలో చిన్నారులు ఉన్నారని ధ్రువీకరించింది. మరణించిన 10 మందిలో ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ దాడితో బెకా లోయ ప్రాంతం శోక సంద్రంలో మునిగిపోయింది. మరోవైపు, ఈ దాడిని ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. తమపై దాడి చేసేందుకు హిజ్బుల్లా సన్నాహాలు చేస్తున్నట్లు కచ్చితమైన సమాచారం అందడంతోనే ఈ చర్యలు తీసుకున్నామని తెలిపింది. బెకా లోయలోని హిజ్బుల్లా కమాండ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే, ఈ ఘటనపై హిజ్బుల్లా వైపు నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. తాజా పరిణామంతో ఇరు దేశాల మధ్య మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు.. కూటమిలో కమల్ హాసన్ చేరడంతో మారనున్న సీట్ల లెక్క

మొదటి పేజి తరువాయి

సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (ఎస్‌పీఏ)లో సీట్ల పంపకాలకు సంబంధించి నేటి నుండి చర్చలు ప్రారంభం కానున్నాయి. 2021లో ఏ విధంగా అయితే పంపకాలు జరిగాయో ఈసారి అదే విధంగా ఉండాలని డీఎంకే కోరుకుంటోంది. అదే సమయంలో మిత్రపక్షాలు మరిన్ని ఎక్కువ సీట్లను ఆశిస్తున్నాయి. 2021లో 234 అసెంబ్లీ స్థానాలకు గాను డీఎంకే 188 పోటీ చేయగా, మిగిలిన సీట్లను మిత్ర పక్షాలకు ఇచ్చింది. ఇందులో కాంగ్రెస్ పార్టీ 25 సీట్లు తీసుకోగా, మిగిలిన పక్షాలు సింగిల్ డిజిట్‌కు పరిమితమయ్యాయి. ఈసారి కూటమిలోకి కమల్ హాసన్ పార్టీ మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) పార్టీ వచ్చి చేరింది. ఇప్పటికే మిత్రపక్షాలు తాము కోరుకుంటున్న స్థానాలతో కూడిన జాబితాను డీఎంకేకు అందించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సింగిల్ డిపాజిట్‌కు పరిమితమైన తాము ఈసారి డబుల్ డిజిట్ సీట్లను కోరుకుంటున్నామని కమ్యూనిస్టు పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఎక్కువ సీట్లను ఆశిస్తోంది. డీఎండీకే పార్టీకి ఆరు నుంచి ఎనిమిది సీట్లు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కమల్ హాసన్ ఎంఎన్‌ఎం పార్టీ 2024 లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయకుండా డీఎంకే కూటమికి మద్దతు ఇచ్చింది. ప్రతిగా కమల్ హాసన్ రాజ్యసభకు నామినేట్ అయ్యారు. ఈ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసింది. ఇప్పుడు డీఎంకే కూటమిలో చేరిన కమల్ హాసన్, తగిన సమయంలో తన పార్టీకి ఎన్ని సీట్లు కావాలో చెబుతానని ఇదివరకు ప్రకటించారు. అయితే డీఎంకే మాత్రం గత అసెంబ్లీలో పోటీ చేసిన స్థానాల కంటే తమకు తగ్గకూడదని కోరుకుంటోంది.

## రూ.50 లక్షల విరాళంతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం

అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పవన్‌కల్యాణ్ ఇంటి పేరు, ఆ ఊరి పేరు ఒకటే కావడం విశేషం. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన కర్నూలు జిల్లా పర్యటనలో ఉండగా కొణిదెల గ్రామస్థులు కొందరు తమ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. కిందటేడాది నందికొట్కూరు నియోజకవర్గ పర్యటనకు వెళ్లి కొణిదెల అభివృద్ధికి రూ.50 లక్షల విరాళం అందించారు. జిల్లా యంత్రాంగం సూచన మేరకు ఆ నిధులతో 90 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న ఓవర్‌హెడ్ నీటి ట్యాంకు నిర్మించారు. కొణిదెల గ్రామానికి 'పల్లె పండుగ 1.0'లో రూ.20 లక్షలకు పైగా వెచ్చించి 3 అంతర్గత రోడ్లు నిర్మించారు. 'పల్లె పండుగ 2.0'లో రూ.45 లక్షలతో చేపట్టిన 7 సీసీ రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయి. ఉప ప్రణాళిక నిధులతో స్థానిక జిల్లా పరిషత్తు స్కూలు నుంచి పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం వరకు 5 కి.మీ. మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి గ్రామం వరకు రోడ్డు పునరుద్ధరణకు రూ.45 లక్షలు ఉప ముఖ్యమంత్రి మంజూరు చేయించారు. ఆ గ్రామస్థుల అభ్యర్థన మేరకు 4 గోకులాలు, గృహ నిర్మాణశాఖ సహకారంతో 19 ఇళ్లు, నీటితొట్టెలు నిర్మించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతుల కోసం 49 ఫీడర్ ఛానళ్లు అభివృద్ధి చేశారు. రెండు చిన్న కాలువల పునరుద్ధరణ, 3 కమ్యూనిటీ చెక్‌డ్యాంలు బాగు చేశారు.

## అప్పుడే వేసవి భగభగలు

మొదటి పేజి తరువాయి



చలి తీవ్రత పూర్తిగా తగ్గుముఖం పట్టగా... చిటపట ఎండలు నమోదవుతున్నాయి. రెండ్రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. శనివారం రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 35 డిగ్రీ సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదైంది. ఈనెల 18వ తేదీ నుంచి రాష్ట్రంలో నమోదు కావాల్సిన సగటు ఉష్ణోగ్రతల కంటే అధికంగా నమోదవుతుండటం గమనార్హం.

వాతావరణంలో మార్పులతో...

ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా సీజన్ మార్పును గమనించవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలోని వాతావరణం వేగంగా మారుతోంది. ఉత్తర ప్రాంతం నుంచి చలి గాలుల తీవ్రత తగ్గింది. ప్రస్తుతం చలి తీవ్రంగా ఉండాల్సి ఉండగా... పొడి వాతావరణం నమోదవుతుండటంతో వేగంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఫలితంగా పగటిపూట ఉక్కపోత అధికంగా నెలకొంటోంది. గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో సీజన్‌లు ముందుకు జరుగుతున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈసారి రాష్ట్రంలో ముందస్తు వేసవి ప్రభావం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఒకట్రెండు రోజుల్లో వేసవి సీజన్ అంచనాలను వాతావరణ శాఖ విడుదల చేసే అవకాశం ఉంది. శనివారం రాష్ట్రంలో ప్రధాన నగరాల్లో నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే... గరిష్ట ఉష్ణోగ్రత భద్రాచలంలో 36.4 డిగ్రీ సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో 16.1 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, భద్రాచలం, మహబూబ్‌నగర్ జిల్లాలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంకంటే 1 నుంచి 2 డిగ్రీ సెల్సియస్ అధికంగా నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు

# పార్టీలో సీట్ల కోసం ఏ కోటాలూ ఉండవు



ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసం వల్లనే తెలంగాణ కాంగ్రెస్‌కు ఎన్నికల్లో ఓట్ల ఆధిక్యత పెరిగిందని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో భారాస కంటే కాంగ్రెస్‌కు అదనంగా వచ్చిన మెజార్టీ 2 శాతం ఓట్లే అయినా ఆ తర్వాత 4 నెలలకే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 4 శాతానికి, తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 12 శాతానికి పెరిగిందని ఆయన వివరించారు. ఇందుకు ప్రజల ఆదరణతో పాటు కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ కారణమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే డీసీసీ అధ్యక్షులకు గౌరవం పెరుగుతుందని, పైరవీలు చేస్తారనే ముద్ర పడితే అందరికీ లోకువవుతారని.. ఛీత్కారాలు వస్తాయని సీఎం అన్నారు. "నేను జడ్పీటీసీ సభ్యుని స్థాయి నుంచి సీఎం స్థాయికి చేరా. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు అప్పటి సీఎం వై.ఎస్.ను నేను ఎప్పుడు కలిసినా 'వాట్ హీరో' అని నన్ను గౌరవంగా పలకరించేవారు. ఏపీలో కాంగ్రెస్ నేతలు పడుతున్న ఇబ్బందులు చూడాలి. వారితో పోలిస్తే తెలంగాణలో పార్టీ నేతలు ఎంత సౌకర్యంగా ఉన్నారో గుర్తించాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీని అభివృద్ధి చేసుకోవాలి. రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలవాలి. ఈ దేశం ఆత్మనే కాంగ్రెస్ పార్టీ. దేశాన్ని, కాంగ్రెస్‌ను విడదీసి చూడలేం. ఈ ఆత్మను దెబ్బతీయాలని భాజపా వంటివి కుట్ర చేస్తున్నాయి. పార్లమెంటులో రాహుల్‌గాంధీని మాట్లాడనివ్వడం లేదు. గాంధీ కుటుంబాన్ని అవినీతి ఆరోపణలతో అవమానించేలా మాట్లాడేందుకు భాజపా ప్రయత్నిస్తోంది. దేశం కోసం ప్రాణాలిచ్చిన గాంధీ కుటుంబానికి ఈరోజు సొంత ఇల్లు కూడా లేదు. వారికి డబ్బులు ఒక లెక్కనా? నిజంగా గాంధీ కుటుంబానికి డబ్బులు కావాలంటే కాంగ్రెస్ కార్యకర్తలు పోగుచేస్తే రూ.పదివేల కోట్లు జమ అవుతాయి. నిజంగా ఆ కుటుంబానికి ఆర్థిక అవసరాలు ఉన్నాయంటే... తెలంగాణ నుంచి మనమందరం తలా ఒక చేయి వేస్తే రూ.వెయ్యి కోట్లు పోగేసి ఇవ్వగలిగిన శక్తి ఈరోజు కాంగ్రెస్‌పార్టీకి ఉంది. గాంధీ కుటుంబాన్ని అవమానపరచాలని రాజకీయంగా అడ్డుతొలగించాలని చూస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 63 శాతం బీసీలను ఎన్నుకున్నామంటే కాంగ్రెస్ వల్లనే సాధ్యమైంది. గతంలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేసే ముందు సభ్యత్వాలను నమోదు చేయమంటే గ్రామంలో ఒక నాయకుడు తనకు తెలిసినవారి, కావాల్సిన వారి పేర్లను రాసి ఇచ్చేవారు. అలా కాదని డిజిటల్ సభ్యత్వాల కోసం యాప్ రూపొందించి 42 లక్షల మంది సభ్యత్వాలను నమోదు చేశాం. ఏఐసీసీ నేతలకు అనుమానం వచ్చి ర్యాండమ్‌గా కొన్ని వేల నంబర్లకు ఫోన్ చేసి తనిఖీ చేస్తే వందశాతం వాస్తవమేనని తేలింది. అత్యధిక సభ్యత్వాలు చేసిన వారిని గాంధీభవన్‌కు పిలిపించి రాహుల్‌గాంధీతో సన్మానం చేయించాం.

ఈ దేశంలో కాంగ్రెస్‌తోపాటు వందేళ్ల పార్టీ చరిత్ర కలిగింది సీపీఐ ఒక్కటే. ఆ తరవాత రాజకీయ పార్టీలుగా ఏర్పడినవి ఈరోజు 'కాంగ్రెస్ ముక్త్ భారత్' నినాదంతో ఈ దేశానికే ప్రమాదకరంగా మారుతున్నాయి. బ్రిటిషర్లు కూడా మహాత్మాగాంధీని టచ్ చేయడానికి ధైర్యం చేయలేదు. కానీ భారతీయ జనతాపార్టీ వారసత్వం ఉన్నవారు గాంధీ ప్రాణాన్నే బలిగొన్నారు. మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలిచ్చిన వారసత్వంతో రాహుల్‌గాంధీ కష్టమనేది తెలియకుండానే ఈ దేశానికి ప్రధాని కావాలి. అయినా 150 రోజులు పాదయాత్ర చేసి పేదవారిని చేరాలని రాహుల్‌గాంధీ ప్రయత్నించారు. ఆ ప్రయత్నమే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు స్ఫూర్తి కావాలి. దేశంలో రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లను రద్దుచేయాలని జరుగుతున్న కుట్రను ఎదుర్కొనేలా మీకు ఇస్తున్న ఈ శిక్షణ ఎంతో ప్రత్యేకమైనది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త సచిన్‌రావు, ఏఐసీసీ కార్యదర్శి సచిన్‌సావంత్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాంమోహన్‌రెడ్డి, వెడ్మ బొజ్జు తదితరులు పాల్గొన్నారు.

నేను పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టిన తరవాత ప్రతి నాయకుడి ఇంటికి వెళ్లి కలిశా. అందరం కలిసి కొట్లాడితే తప్పకుండా మనకు మంచిరోజులు వస్తాయని చెప్పా. నేను వెళ్లి కలిసిన తరవాత పరిస్థితి మారింది. 'ఐదు, పది మంది నాయకులం పోట్లాడుకుంటే పార్టీని నమ్ముకున్న లక్షల మంది కార్యకర్తలకు అన్యాయం జరుగుతుంది కదా' అని అందరూ పెద్దమనసు చేసుకుని ముందుకొస్తే సరిగ్గా రెండున్నరేళ్లలోనే కాంగ్రెస్ ఓట్ల శాతాన్ని రెండున్నర నుంచి 40 శాతానికి తీసుకెళ్లగలిగాం. నేను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో... ఎస్సీ, ఎస్టీ వంటి అనుబంధ కాంగ్రెస్ విభాగాలకు ఛైర్మన్‌గా ఉండమంటే కొందరు నాయకులు చాలా అవమానకరంగా భావించారు. 'మా స్థాయి అంతగా పడిపోయిందనుకుంటున్నావా? నీ అదృష్టం బాగుండి పీసీసీ అధ్యక్షుడివి అయ్యావు' అని చెప్పి ఆ పదవులు తీసుకోవడానికి నిరాకరించారు. ఆ రోజు ముందుకొచ్చి ఆ పదవులు తీసుకున్న 37 మందిని ప్రభుత్వం వచ్చిన మరుక్షణం వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లుగా నియమించాం.

# దొంగలను నడిరోడ్డుపై నిలబెడతా



వైకాపా వారు భక్తుల నమ్మకాన్ని దెబ్బతీశారు. మేము పవిత్రతను కాపాడుతున్నాం. ఎన్నికల్లో నేను ఇచ్చిన హామీ ప్రకారం తితిదే ఈవోగా శ్యామలరావును నియమించి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. నెయ్యి నాణ్యంగా లేదని ల్యాబ్‌కు పంపితే జంతు కొవ్వు ఉందని తేల్చారు. ప్రజలకు తెలియజేయకపోతే అప్రతిష్ఠ వస్తుందని ల్యాబ్ రిపోర్టునే నేను ప్రకటించాను. దీన్ని రాజకీయం చేసి సుప్రీంకోర్టు వరకు వెళ్లేలా చేశారు. సిట్ వేశాం. అసలు నెయ్యే కాదని, రసాయనాలు ఉన్నాయని తేల్చింది. సిట్ స్పష్టంగా చెప్పినా.. తిరిగి దాన్ని మాపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. హెరిటేజ్ కంపెనీని తీసుకొచ్చి నా పేరు ప్రస్తావించి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కరడుగట్టిన నేరస్థులతో రాజకీయం చేయాలా? రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నా ఒక్కడిపైనే లేదు.. మీ అందరిపై ఉంది. చెడ్డవారిని దూరం పెట్టినప్పుడే రాజకీయాల్లో ప్రక్షాళన మొదలవుతుంది. నాకెందుకులే అని ఇంట్లో కూర్చుంటే మార్పు రాదు. ప్రజల కోసమే నాడు జైలుకెళ్లాను. కేవలం ప్రజలు, రాష్ట్రాభివృద్ధి కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నా.

'ఏఐ సదస్సులో కాంగ్రెస్ ప్రవర్తించిన తీరు ఆవేదన కలిగించింది. 70కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొన్న సదస్సులో కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన దేశ ప్రతిష్ఠకు నష్టం. ఇలాంటి చర్యల్ని ఖండిస్తున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'ఏఐ సదస్సులో ప్రపంచంలోని చాలా దేశాలు ఆవిష్కరణలు ప్రదర్శించగా, మన ఆవిష్కరణల్ని చూపించి ప్రపంచ దేశాల అభినందనలు అందుకున్నాం. ఐటీ, ఏఐల్లో ముందుండటంతో ప్రపంచ నాలెడ్జ్ ఎకానమీకి నాయకత్వం వహించే ఏకైక దేశం మనదేనని అందరూ కితాబిచ్చారు. మన యువత ప్రయోజనాలు కాపాడాల్సిన కాంగ్రెస్ బాధ్యతారహితంగా వ్యవహరించడం దుర్మార్గం. మన రాష్ట్రంలోనూ వైకాపా వంటి పార్టీని ఎప్పుడూ చూడలేదు. నేను బాంబులకు భయపడలేదు. అలిపిరిలో నాపై దాడి చేసినప్పుడు వేంకటేశ్వరస్వామి నన్ను కాపాడారు. ఆ స్వామికి అపచారం కలిగే పనులు వైకాపా నాయకులు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులే తిడుతున్నారు. ఇది న్యాయమేనా? మనం తిట్టించుకోవడానికి రాజకీయం చేస్తున్నామా? రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని గంజాయిమయం చేశారు. మదనపల్లెలో ఒకరు గంజాయి తాగి మృగంలా ప్రవర్తించారు. గంజాయి తాగి ఆడబిడ్డల జోలికొస్తే అదే చివరి రోజవుతుందని చెప్పిన మాటకు కట్టుబడి ఉంటాను. అలాంటి మృగాలు జైల్లో ఉండాలి లేదా ఉరిశిక్షతో పైకి పోవాలి.. చట్టం తన పని తాను చేస్తుంది' అని పేర్కొన్నారు.

చెత్త, రౌడీ రాజకీయాలు చేస్తున్నారు. పరామర్శల పేరిట బయటకు వస్తారు. మనుషుల్ని బలవంతంగా తెచ్చుకుని బలప్రదర్శనకు దిగుతున్నారు. వాళ్ల కార్ల కింద మనుషుల్ని చంపేసి ప్రభుత్వంపైకి నెట్టేస్తున్నారు. చనిపోయినవారి ఇళ్లకు పరామర్శకు వెళ్లరు.. వాళ్లనే పిలిపించుకుని పరామర్శిస్తారు. ఇదెక్కడా చూడలేదు. బూతులు తిట్టేవారిని పరామర్శిస్తారు. వాళ్ల కోసం చనిపోయిన వారిని మాత్రం పరామర్శించరు. విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థ నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం దిశగా తీసుకెళు‌తున్నాం. నాడు పెట్టుబడులు పెట్టాలన్నా ఎవరూ ముందుకు రాలేదు. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి, 13 శాతం అప్పులు చేశారు. కూటమిని నమ్మిన ప్రజలకు సూపర్ 6ను అనుకున్న సమయం కంటే ముందుగానే అమలుచేశాం. అవకాశాల్ని అందిపుచ్చుకోవడం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి. దీంతో 23 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. త్వరలో విద్యార్థులకు ఏఐలో శిక్షణ ఇచ్చేందుకు ఏఐ ట్యూటర్ వస్తారు. వ్యవసాయంలో ఏఐ అగ్రి ఎకానమీని తీసుకొస్తాం. ఇటీవల బిల్‌గేట్స్ కూడా వచ్చి రైతులు టెక్నాలజీ వినియోగిస్తున్న తీరును చూసి ఎంతో అభినందించారు.

బూట్లు తొలగించి.. జ్ఞాపిక అందుకుని..

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఆయన భార్య లీలావతి కలిసి సీఎంను సన్మానించారు. అనంతరం వారు వేంకటేశ్వరస్వామి ప్రతిమ ఉన్న జ్ఞాపికను బహూకరిస్తుండగా.. చంద్రబాబు కాళ్లకు ఉన్న బూట్లను తొలగించి అందుకున్నారు.

కోటప్పకొండ ప్రభల ప్రస్తావన

పల్నాడులో అడుగుపెట్టగానే వచ్చే వైబ్రేషన్సే వేరు. ఇటీవలే కోటప్పకొండ తిరునాళ్లు జరిగాయి. మునుపెన్నడూ లేని రీతిలో భక్తులు భారీగా హాజరయ్యారు. జిల్లా అధికారులు బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేశారు. శివరాత్రి అనగానే కోటప్పకొండ ప్రభలే గుర్తుకొస్తాయి. నేను అనునిత్యం పర్యవేక్షిస్తూనే ఉన్నాను. అందుకు వేరే కారణాలున్నాయి.

## దేశం ఆత్మనే కాంగ్రెస్.. పార్టీని, దేశాన్ని ఎవ్వరూ విడదీయలేరు



కాంగ్రెస్ తెచ్చిన స్వాతంత్ర్యం.. ఇచ్చిన రాజ్యాంగాన్ని వినియోగించుకొని ఉద్భవించిన పార్టీలు ఇప్పుడు కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటున్నాయని ఎద్దేవా చేశారు.

త్యాగాల పార్టీ కాంగ్రెస్

భారత దేశ ఆత్మగౌరవం గ్రామాల్లో ఉందని నమ్మే పార్టీ కాంగ్రెస్ అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇటీవల కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని రద్దు చేయాలని, లేదంటే సమూలంగా మార్చేయాలనే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. మహాత్మాగాంధీ, నెహ్రూ వంటి నాయకులు దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లారన్నారు. గాంధీ బ్రిటిష్ వారిపై తిరగబడితే వారు ఆయనపై కనీసం లాఠీ కూడా ఎత్తలేదని, కానీ మన దేశానికి చెందిన ఓ పార్టీ నాయకుల తుపాకీ గుండ్లకు బలి కావాల్సి వచ్చిందని తెలిపారు. గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. త్యాగాల చరిత్ర కలిగిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీ 4వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారని గుర్తు చేశారు.

పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయొద్దు..

'డీసీసీ అధ్యక్షులుగా ఎన్నికైనవారు జిల్లాకు అధిపతులమని భావించొద్దు.. వ్యతిరేకించిన వారిని అణచివేసే ప్రయత్నాలు చేయొద్దు'అని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ప్రతీ నాయకుడి ఇంటికి వెళ్లి కలిసి మద్దతు అడిగానని గుర్తు చేసుకున్నారు. అందరూ కలిసి పనిచేయడంతోనే రెండున్నర శాతం ఉన్న కాంగ్రెస్ ఓట్లను 40 శాతానికి తెచ్చుకోవడంతోపాటు అధికారంలోకి రాగలిగామని స్పష్టం చేశారు. 119 నియోజకవర్గాల్లో 42 లక్షల డిజిటల్ సభ్యత్వాలు చేయించామన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చామని చెప్పారు. డీసీసీ అధ్యక్ష పదవులను దుర్వినియోగం చేయొద్దని, పార్టీ విశ్వాసాన్ని దెబ్బతీయొద్దని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు శాతం తేడాతో అధికారంలోకి వచ్చిన మనం పార్లమెంట్ ఎన్నికల్లో 4 శాతం ఓట్లు పెంచుకున్నామని, మున్సిపల్ ఎన్నికల్లో 12 శాతానికి చేరుకున్నామని, ప్రజల మనసు గెలవడంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు.

గొంతు నొక్కే కుట్ర

బీజేపీ కాంగ్రెస్ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పార్లమెంటులో రాహుల్‌గాంధీని మాట్లాడనీయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, బడుగులు, బలహీన వర్గాల గొంతు నొక్కే కుట్ర చేస్తోందని ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్వాలిటీ లీడర్‌షిప్‌ను తయారు చేయటమే సంఘటన్ సృజన్ అభియాన్ లక్ష్యమని చెప్పారు. దేశంలో సంస్థాగత మార్పునకు ఇది దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, శిక్షణ నిర్వహణ కమిటీ ఛైర్మన్ టి.రామ్మోహన్‌రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ గడ్డం అనన్య తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు తీర్పును ఖాతరు చేయని ట్రంప్... టారిఫ్‌లు 10 శాతం నుంచి 15 శాతానికి పెంపు




ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్యంపై మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా దిగుమతులపై టారిఫ్‌ను 10 శాతం నుంచి 15 శాతానికి పెంచుతున్నట్లు శనివారం ప్రకటించారు. అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించిన తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. శనివారం తన ట్రూత్ సోషల్ ఖాతాలో ట్రంప్ ఈ వివరాలను పోస్ట్ చేశారు. "దశాబ్దాలుగా ఎన్నో దేశాలు అమెరికాను మోసం చేస్తున్నాయి. వాటిపై ఎవరూ ప్రతీకారం తీర్చుకోలేదు. నేను వచ్చిన తర్వాతే పరిస్థితి మారింది" అని ఆయన పేర్కొన్నారు. టారిఫ్‌లపై శుక్రవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును "అసంబద్ధమైనది, అమెరికాకు వ్యతిరేకమైనది" అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ తీర్పు తర్వాత ఎంతో ఆలోచించి కొత్త టారిఫ్‌లను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈసారి న్యాయపరమైన చిక్కులు రాకుండా సుంకాలు పెంచామని పేర్కొన్నారు. "సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించిన అనంతరం, 10 శాతం ప్రపంచవ్యాప్త టారిఫ్‌ను 15 శాతానికి పెంచుతున్నాను. ఇది పూర్తిగా చట్టబద్ధమైనది" అని ట్రంప్ తన పోస్ట్‌లో వివరించారు. రాబోయే నెలల్లో మరిన్ని సుంకాలను విధిస్తామని, ఇది తన 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (మాగా) ఎజెండాలో భాగమని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ టారిఫ్ విధానాలకు సుప్రీంకోర్టు తీర్పు ఎదురుదెబ్బగా భావిస్తున్న తరుణంలో, ఆయన ప్రత్యామ్నాయ చట్టపరమైన మార్గాల ద్వారా తన విధానాలను ముందుకు తీసుకెళ్తున్నారు. అయితే, ఈ నిర్ణయం ప్రపంచ వాణిజ్యం, వస్తువుల ధరలు, ఇతర దేశాలతో అమెరికా సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# ఎస్సీ కార్పొరేషన్ నిధులు ఎక్కడ

## ఎస్సీల పట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్య వైకరి.



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 22.: భీంగల్ పట్టణంలో ఎస్సీలు అభివృద్ధి కోసం ఏర్పటు చేసిన ఎస్సీ కార్పొరేషన్ ద్వార రుణలు సబ్సిడీలు అందించాల్సిన ప్రభుత్వం గత రెండు సంవత్సరలుగా ఎస్సీ సబ్సిడీ, ఉపాధి, సమస్యలను పట్టించుకోక తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అని సామజిక న్యాయ, మానవ హక్కుల పోరట నాయకుడు గుర్రం నరేష్ అన్నరు. ఎస్సీ కార్పొరేషన్ ద్వార ఇవ్వల్సిన లోన్లు నిలిపి వేయడం "రాజీవ్ యువ వికాస్" పేరుతో ప్రకటించిన బీసీ ఎస్సీ ల పథకల నిధులు ఎక్కడ పోయయో స్పష్టత లేకపోవడం ఎస్సీల అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యన్ని చూపుతుందని ఆయన విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల కాకపోవడంతో అనేక మంది యువకులు స్వయం ఉపాధి కోరుకునే అభ్యర్థులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నరు. వెంటనే పెండింగ్ లో ఉన్న కార్పొరేషన్ లోనులు విడుదల చేసి మార్చి నెలలో కొత్తగ రుణలు మంజురు చేయలని గుర్రం నరేష్ డిమాండ్ చేశారు. ఇకనైన ప్రభుత్వలు నిర్లక్ష్య వైఖరిని వీడి ఎస్సీల అభివృద్ధి కోసం కేటయించిన నిధులను తక్షణమే విడుదల చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని ప్రజ ఉద్యమ కారుడు గుర్రం నరేష్ డిమాండ్ చేశారు.

# సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే రాక



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 22.: ధర్పల్లి మండలంలో నేడు నిర్వహించానున్న సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 10 గంటలకు రామారావు విగ్రహం వద్దకు కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మండల అధ్యక్షుడు చిన్న బాలరాజ్ పిలుపునిచ్చారు. బంజారా సోదర ఆరాధ్య దైవం సేవాలాల్ ఆశయాలను గౌరవిస్తూ ఈ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఎంపీటీసీ, జెడ్పిటిసి వ్యవస్థ నాయకులకు ఒక పునాది



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం(నేటిశుభోదయ)ఫిబ్రవరి 22.: రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పిటిసి వ్యవస్థల భవిష్యత్తుపై వస్తున్నా ఊహాగానాలు క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తలలో ఆందోళన కలిగిస్తున్నాయి. గ్రామీణ రాజకీయాల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి మరియు సర్పంచ్ పదవులు కార్యకర్తలకు ప్రజలతో మమేకమై సేవ చేసేందుకు దొరికే గొప్ప వేదికలు. ఎంతోమంది యువ నాయకులు ఈ పదవుల ద్వారనే రేపటి తరం నాయకులుగా ఎదగాలని ఆశిస్తున్నారు. ఒకవేళ ఈ వ్యవస్థలను బలహీనపరిస్తే, క్షేత్రస్థాయిలో పార్టీని కాపాడుతున్న కార్యకర్తల ఉత్సాహం దెబ్బతినే ప్రమాదం ఉంది. రాజీవ్ గాంధీ ఆశించిన అధికార వికేంద్రీకరణను కొనసాగిస్తూ, స్థానిక సంస్థ ఎన్నికలను యధావిధిగా నిర్వహించి కార్యకర్తలకు సముచిత రాజకీయ అవకాశాలు కల్పించాలి. కార్యకర్తల ఆశయాలను గౌరవించినప్పుడు కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పార్టీ అధిష్టానం కార్యకర్తల పక్షన నిలిచి సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామని సిరికొండ మండల కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మొట్టల రాము తెలిపారు.

# నందుపల్లి గ్రామంలో హై మాక్స్ లైటింగ్ ఏర్పాటు

## సర్పంచ్ దేశపాగ నరసింహ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందుపల్లి గ్రామంలో.. సర్పంచి దేశపాగ నర్సింహ మాట్లాడుతూ.. గ్రామంలో హై మాక్స్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చొరవతో.. రెండు లైటింగ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ అన్నారు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు షేక్ షరీఫ్, కాశ గొని జగదీష్, హబీబ్, వీరందరూ ప్రత్యేక చొరవ చూయించి గ్రామానికి లైటింగ్ వచ్చే విధంగా సహకరించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు గ్రామ సర్పంచ్ తెలియజేశారు కార్యక్రమంలో రంగుల రవి హాజీరై తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేడు స్వరమాధురి సంగీత విభావరి

## గాయని మాలతికి సత్కారం



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్త మరావు, ఆరేపల్లి పున్నయ్య, కార్యదర్శి యస్.ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ అవార్డుల గ్రహీత వంజా మాలతినాయుడు ను ఘనంగా అభినందిస్తూ సత్కరించనున్నామని అన్నారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సుదీర్ఘ గానవాహిని జరుగుతుందని అనంతరం మాలతికి సత్కారం ,ప్రముఖ గాయకులచే సినీ సంగీత విభావరి కలదని పేర్కొన్నారు.

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి, కల్లూరు మున్సిపల్ ప్రజాప్రతినిధులు



ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ఇటీవల నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఆదివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్థ వంతంగా నిర్వహించి, పట్టణాల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా మంత్రి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ అచివర్స్ అవార్డు అందుకున్న కర్క నాగరాజు

సాధనాల వీరేంద్ర నీటి శుభోదయ కూకట్పల్లి ఫిబ్రవరి 22, 2026.: కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ కు చెందిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి మరియు పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు అత్యంత ప్రతిష్టాత్మకమైన వరల్డ్ అచివర్స్ అవార్డు 2026 అందుకున్నారు. దేశరాజధాని న్యూఢిల్లీ జనక్ పూరి హోటల్ హయత్ సెంట్రిక్‌లో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును భారత మాజీ క్రికెట్ ప్లేయర్ చేతన్ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు.సోషల్ సర్వీస్ మరియు ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగియరీ లో ఎంపికయ్యారు. అనంతరం అవార్డు గ్రహీత కర్కనాగరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తను చేసిన సామజిక సేవలు మరియు ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి వరల్డ్ అచివర్స్ సంస్థ వారు నన్ను అవార్డుకు ఎంపికచేసినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తో నా పై మరింత భాద్యత పెరిగిందన్నారు. ఈ రోజు నాకు చాలా గర్వంగా మరియు భావోద్వేగంగా ఉంది. వరల్డ్




అచీవర్స్ అవార్డు 2026 అందుకోవడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, నా ప్రయాణంలో నాకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి గుర్తింపు. హయత్ సెంట్రిక్‌లో మాజీ భారత క్రికెటర్ చేతన్ శర్మ నుండి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం నాకు చాలా గౌరవంగా ఉంది. ఈ క్షణం నా జీవితంలో అత్యంత చిరస్మరణీయమైన మైలురాళ్లలో ఒకటిగా నిలిచిపోతుంది. సామాజిక సేవ మరియు ట్రేడ్ యూనియన్ నాయకత్వం కోసం ఈ అవార్డు కార్మికుల సంక్షేమం మరియు సమాజ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయాలనే నా నిబద్ధతను బలపరుస్తుంది. నాయకత్వం అనేది పదవి గురించి కాదు, బాధ్యత, అంకితభావం మరియు సేవ గురించి అని నేను గట్టిగా నమ్ముతున్నాను. ప్రతి సవాలులో నాకు తోడుగా నిలిచిన కార్మికులు, మద్దతుదారులు మరియు నా కుటుంబ సభ్యులందరికీ నేను ఈ గౌరవాన్ని అంకితం చేస్తున్నాను. వారి ప్రోత్సాహం మరియు నమ్మకం నా గొప్ప బలం. నా ప్రయత్నాలను గుర్తించినందుకు వరల్డ్ అచీవర్స్ అవార్డు నిర్వాహకులకు కూడా నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ గుర్తింపు నన్ను మరింత అభిరుచి మరియు సమగ్రతతో పనిచేయడం కొనసాగించడానికి ప్రేరేపిస్తుంది అని వారు పేర్కొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మగౌరవ పోరాటానికి దక్కిన విజయం కవితక్క గర్జనతో దిగివచ్చిన సర్కార్

## - పాండురంగారెడ్డి

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ...?తెలంగాణ జాగృతి పోరాట పటిమకు నిదర్శనం. ?ఉద్యమకారుల పక్షాన కవితక్క ఉంటే.. కేటీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి సూటి ప్రశ్న.తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం సాగుతున్న పోరాటం సత్ఫలితాలను ఇచ్చిందని, ఇది తెలంగాణ జాగృతి పోరాట పటిమకు దక్కిన విజయమని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో ఆయన ప్రస్తుత రాజకీయ పరిణామాలు మరియు ఉద్యమకారుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించిన తీరును వివరించారు.జై తెలంగాణ.. అని గర్జించిన ఆ ఉద్యమ గొంతుకలు పునరాలోచనలో పడ్డాయి. స్వరాష్ట్ర సాధనతో సంబురపడ్డ ఆ గుండెలకు పుష్కర కాలమైనా ఆశించిన ఆత్మగౌరవం



దక్కక అల్లాడుతున్న ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్ర కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. "ఉద్యమకారుల సమస్యలను గాలికొదిలేస్తే బంగ్లా బయటకు గుంజుతారు" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన శక్తివంతమైన హెచ్చరికతోనే రాష్ట్ర ప్రభుత్వంలో చలనం వచ్చిందని ఆయన అన్నారు. ఈ ఒత్తిడి ఫలితంగానే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా వచ్చి ఉద్యమకారుల సమస్యలను వినడం, వారికి తక్షణమే న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ వైఖరిని పాండురంగారెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ఒకవైపు కవితక్క ఉద్యమకారుల కోసం అలుపెరగని పోరాటం చేస్తుంటే, మరోవైపు కేటీఆర్ ఉద్యమకారుల విషయంలో కనీసం నోరు మెదపకపోవడం విస్మయం కలిగిస్తోందని అన్నారు. "అధికారంలో ఉన్నప్పుడు ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేసి, అసలైన ఉద్యమకారుల ఉనికి లేకుండా చేశామన్న అపరాధ భావనతోనే కేటీఆర్ ముఖం చాటేస్తున్నారా? లేక తన తప్పును ఇంకా తెలుసుకోలేదా?" అని తెలంగాణ సమాజం తరపున ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులకు ఏ కష్టం వచ్చినా, వారి ఆత్మగౌరవానికి భంగం వాటిల్లినా కవితక్క ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలబడి పోరాడుతారని ఈ పరిణామం మరోసారి రుజువు చేసిందని పాండురంగారెడ్డి అన్నారు. ఉద్యమకారుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తెలంగాణ జాగృతి విశ్రమించదని ఆయన స్పష్టం చేశారు.కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు.

# మాతృభాష మాధుర్యం వర్ణింప నలవి కానిది

## ('విజ్ఞాన్' లో మాతృభాషా దినోత్సవం)

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ప్రపంచ ప్రజలందరూ వారి వారి మాతృభాషా గౌరవాన్ని , ఔన్నత్యాన్ని గుర్తుచేసుకొని వాటిని అభివృద్ధి పరుచుకొనుటకుగాను ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 21న అందరం 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం' జరుపుకుంటామని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లెందులో గల విజ్ఞాన్ విద్యాసంస్థ ఏర్పాటు చేసిన 'మాతృభాషా దినోత్సవ' ప్రత్యేక కార్యక్రమ సదస్సులో ఆయన మాట్లాడుతూ మన మాతృభాష 'తెలుగు' కు గల అక్షరాల ప్రత్యేక గుణం వల్ల 'నికోలో కొంటి' అనే యాత్రికుడు దీనిని 'ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్' అని పిలిచారని గుర్తుచేస్తూ నన్నయ, తిక్కన, ఎర్రన్న వంటి కవుల నుండి నేటి ఆధునిక శ్రీ శ్రీ, దాశరథి లాంటి గొప్ప కవులు మన మాతృభాషను సుసంపన్నం చేసి చరితార్థులయ్యారని పేర్కొన్నారు. ఎంతో ఘనచరిత్ర గల తెలుగు ప్రజల మాతృభాష భారత ప్రభుత్వం చే 2008లో 'ప్రాచీన భాషా' హోదా పొందిందని పేర్కొంటూ శిశువుకు ఉగ్గుపాలతో నేర్పే భాష మాతృభాష అని, ఇది అత్యంత సహజంగా, ఎలాంటి ప్రయత్నం లేకుండా నేర్చుకునే




అవకాశం ఉందని పేర్కొన్నారు. మాతృభాష అనేది కేవలం మాట్లాడుకునే మాధ్యమమే కాకుండా అది మన అస్తిత్వాన్ని, సంస్కృతిని, వారసత్వాన్ని, సంప్రదాయాల్ని,జ్ఞాన సంపదను, జీవన విధానాన్ని భవిష్యత్ తరాలకు అందజేసే ఒక అపూర్వ సాధనమని సూర్యనారాయణ తెలియజేశారు. దీనిని కాపాడుకుంటూ 'దేశభాషలందు తెలుగు లెస్స 'అనే వాక్యాన్ని నిజం చేయుటకు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషిచేయాలని తెలియజేస్తూ మనకు మాత్రమే ప్రత్యేకమైన 'అవధానప్రక్రియ' మన మాతృభాషకు గల వైశిష్ట్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని పేర్కొన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన సంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారీ మాట్లాడుతూ మాతృభాష ద్వారా నేర్చుకునే చదువు అవగాహనతో కూడుకొని ఉంటుందని, మంచి ధారణశక్తి, విషయ పరిజ్ఞానం, లోతైన జ్ఞాన సంపద మాతృభాషా ద్వారా విద్యనభ్యసించిన వారికి అబ్బే సహజ గుణాలను పేర్కొన్నారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు పేర్కొన్నట్లు మాతృభాష కండ్లు అయితే పరభాష కళ్లద్దాల వంటిదని, కళ్ళు లేకపోతే ఎలాంటి కళ్లద్దాలు ధరించినా ఉపయోగం శూన్యమని తెలియజేస్తూ చైనా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు తమ మాతృభాషలోనే విద్యాబోధనతో ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరాయని గుర్తు చేస్తూ తెలుగు రాష్ట్రాలు ఉన్నత స్థాయి వరకు బోధనా మాధ్యమంగా తెలుగును తప్పనిసరిచేయాలని తద్వారా రాబోయే తరాలు జ్ఞానసంపదా కేంద్రాలుగా విలసిల్లే సదవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.

# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలి

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి**

**ఏదులాపురం మున్సిపల్ పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**

ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను



చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ



శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ కి నూతనంగా చైర్ పర్సన్ గా ఎంపికైన అనిత, వైస్ చైర్మన్ నవీన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపారు. ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిందని, ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాత్రమే దృష్టి సారించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ చాలా విశాలంగా ఉంటుందని, ఇక్కడ ఓపెన్ ప్లేస్ చాలా ఉన్నదని, అనేక మౌళిక వసతుల కల్పన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఏదులాపురంను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి కౌన్సిలర్ రోజు ఉదయం వార్డు పరిధిలో పర్యటిస్తూ జరిగే పారిశుద్ధ్య పనులను, అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ప్రతి పని డబ్బుతోనే జరగదని మన పని తీరు ఆధారంగా అనేక మంచి కార్యక్రమాలు అమలు చేయవచ్చని తెలిపారు. వారానికి కనీసం ఐదు రోజులు రెండు గంటల పాటు వార్డులో సమయం గడపాలని అన్నారు. 15 రోజులలో మరొక సమావేశం నిర్వహించి విడతల వారీగా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలి అనే అంశంపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు. మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి పర్యటనలు ఓపెన్ ప్లాట్లలో నీరు నిలవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడడం గమనించామని, నాలాల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా జీవితంలో మనకు వచ్చిన అవకాశాన్ని పేదలకు మంచి చేసేందుకు వినియోగించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మునవర్ అలీ, మునిసిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ భారతి లా కాలేజీలో ఘనంగా గ్రాడ్యుయేషన్




## న్యాయవాదులు సేవాభావంతో పనిచేయాలి

## - ఓయూ లా డీన్ ప్రొఫెసర్ వెంకటేశ్వరులు

నేటి శుభోదయ శేరి లింగంపల్లి ప్రతినిధి: నేటి ఆధునిక కాలంలో ఎదురవుతున్న సవాళ్లను, ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏ ఐ) వంటి సాంకేతిక మార్పులను తట్టుకుని నిలబడేలా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఓయూ లా కాలేజ్ డీన్, హెచ్ఓడీ ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వరులు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు మండలం ముత్తంగిలోని విశ్వ భారతి కాలేజ్ ఆఫ్ లా ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటేశ్వరులు మాట్లాడుతూ.. న్యాయవాదులు క్లయింట్ల పట్ల గౌరవంతో మెలగాలని, వారి సమస్యలను ఓపికగా వినాలని సూచించారు. న్యాయ వృత్తిలో రాణించాలంటే నిరంతర అధ్యయనం అవసరమని, రోజుకు 18 గంటల పాటు కష్టపడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వృత్తిని కేవలం ధనార్జన కోసం కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి సేవ చేయాలని ఆయన హితవు పలికారు. 2022-2025 విద్యా సంవత్సరంలో న్యాయవిద్య పూర్తి చేసిన 150 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమంలో పట్టాలను అందజేశారు. గౌరవ అతిథి



ప్రొఫెసర్ డా. విజయలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ కెరీర్‌ను అభివృద్ధి చేసుకుంటూనే సమాజానికి సేవ చేయాలని, తద్వారా విద్యాసంస్థల గౌరవాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు "అనంత రాజమ్మ స్మారక అవార్డులను" అందజేశారు.

**శృతి మండా: గోల్డ్ మెడల్ (బంగారు పతకం).**

**శైలజ కొండాపురం: సిల్వర్ మెడల్ (వెండి పతకం).**

కళాశాల కరస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని సమక్షంలో విజేతలకు మెడల్స్ అందజేశారు. ఈ వేడుకలో అధ్యాపకులు గురుమూర్తి, తేజస్వీ, కీర్తి, రమ్యశ్రీతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న విద్యార్థులు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగుతూ ఉత్సాహంగా గడిపారు.

## యూత్ కాంగ్రెస్ నేతకు కేశంపేట నుంచి బైక్ ర్యాలీ

### భారీ మెజారిటీ గెలుపు.. అందే మోహన్‌కు అభినందనల వెల్లువ



కేశంపేట, నేటి శుభోదయ: అందే మోహన్ షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అనుమగల రమేష్ ఆధ్వర్యంలో కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. భారీ మెజారిటీతో గెలుపొందిన మోహన్‌కు అభినందనలు తెలుపుతూ కేశంపేట నుండి కేశంపేట మండలం నుంచి షాద్‌నగర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి తోమిదిరేకుల సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి, బోధనంపల్లి సర్పంచ్ నగేష్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మోహన్‌ను పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మోహన్ యువతకు ఆదర్శంగా నిలుస్తారని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ రాఘవేందర్, వట్టెల లింగం, అకిల్, ఆనంద్ రెడ్డి, రాజేష్, మల్లేష్, భీమయ్య, శ్రీకాంత్, రామ్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ షాద్‌నగర్ మున్సిపాలిటీని కులమతాలకు అతీతంగా, వివక్ష లేకుండా, ప్రజాసేవ ప్రధాన లక్ష్యంగా అభివృద్ధి చేయాలని మోహన్‌ను కోరారు.



## కేశంపేటలో మొక్కజొన్న రైతులకు త్వరలో చెల్లింపులు

### మొక్కజొన్న రైతులు అధైర్యపడవద్దు: కాంగ్రెస్ నాయకులు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలంలో మార్క్ఫెడ్‌కు మొక్కజొన్నలు విక్రయించిన రైతులు బకాయిలు రాకపోయినా అధైర్యపడవద్దని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లె ఆనంద్ కుమార్ తెలిపారు. రైతులకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇప్పటికే మార్క్ఫెడ్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చెల్లింపులు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. కేశంపేట మండలంలో దాదాపు 1400 మంది రైతులు మొక్కజొన్నలను విక్రయించగా, అందులో కొంతమందికి ఇప్పటికే డబ్బులు జమయ్యాయని చెప్పారు. ఇంకా 561 మంది రైతులకు రావాల్సిన మొత్తం త్వరలో వారి ఖాతాల్లో జమ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరికి పైసా బకాయి లేకుండా చెల్లింపులు జరుగుతాయని ఆయన భరోసా ఇచ్చారు. రైతులు ఆందోళన చెందకుండా ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరంనియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని అమీర్ పేట్ గ్రామంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. గ్రామంలో అర్కాన్ హాస్పిటల్ యజమాన్యం చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజల పెద్ద ఎత్తున పాల్గొన్నారు ప్రజల పట్ల తమకు ఉన్న ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ఉచిత వైద్య శిబిరంలో గ్రామస్తులకు ఉన్న సమస్యల పట్ల అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాళ్లకి వెంటనే తెలియజేయడం ముఖ్యంగా బీపీ షుగర్ ఇలాంటి వైద్యాలు చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామంలో పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలియజేశారు

## అమీర్ పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి కేఎల్ఆర్

### అమీర్ పేట్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా కేఎల్ఆర్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్ పేట్ గ్రామంలో.. నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ప్రభుత్వం తరఫున వచ్చే ఇందిరమ్మ ఇండ్లను ప్రతి ఒక్కరికి అందే విధంగా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.. అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. గ్రామంలో ఇప్పటికే చాలా మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది ఇంకా ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవాలని ఎవరైనా అనుకుంటే వెంటనే తెలియపరచవలసిందిగా గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు ఏ రాజేందర్, యాదగిరి గౌడ్, వెంకటేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కడల భాస్కర్, ఎర్ర చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి ని కలిసిన ఉద్యోగ సంఘాల నేతలు



ఖమ్మం,(**నేటి శుభోదయ**): తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆదివారం ఖమ్మం లో గల వారి క్యాంప్ కార్యాలయంలో ఏదులాపురం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ విజయ్, ప్రధాన కార్యదర్శి ఎర్రమల్ల శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు శోభన్ నాయక్, బి కిషన్ నాయక్, కోశాధికారి గంధసిరి మల్లయ్య, సహాయ కార్యదర్శి సాయి బాబా, వై దేవయ్య, వి వెంకటరమణ, మద్ది పుల్లయ్య తదితర బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు . అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది.



# వార్డుల్లో తిరగండి, సమస్యలు తీర్చండి

### వారంలో ఐదు రోజులు, రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే

### ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం

### కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం

### మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: "ఎన్నికల వరకే రాజకీయం, గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. "ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది" అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికినీరు నిలవకుండా చూడటం, నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామితో పెట్టుకున్నావ్ జగన్ ఇక వైసీపీ పతనమే

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




నంద్యాల, నేటి శుభోదయ ::: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్నావ్, నీ స్వార్థ రాజకీయం కోసం శ్రీవారిని వాడుకుంటున్నావ్ జగన్ ఇక మీ వైసీపీ పతనం మొదలైనట్లేనని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం భారత తొలి తిరుగుబాటు యోధుడు ఉయ్యాలవాడ నరసింహరెడ్డి 179 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించి విలేకరులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడారు. శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీల ప్రవర్తన చాలా అభ్యంతకరం, ఛిగ్గుచేటనీ, శ్రీ వేంకటేశ్వరస్వామిని వైసీపీ రాజకీయాల్లోకి లాగడం, వాడుకోవడం భాధేస్తోందన్నారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకీ రారు, శ్రీవారిని రాజకీయంగా వాడుకోవడం మహా పాపమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామిని నల్లరాయి అన్న నాస్తికుడు భూమన కరుణాకర్ రెడ్డి కీ టీ టీ డి చైర్మన్ ఇచ్చి వైసీపీ ఎంతో పాపం ముటకట్టుకుందని, భూమన హిందువు కాదని, ఆయన కూతురు వివాహం ఏ సాంప్రదాయం ప్రకారం చేశారో తిరుపతి, రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. మరో వైసీపీ నేత టీ టీ డి చైర్మన్ ఉన్న వై వి సుబ్బారెడ్డి తిరుమలలో గోవిందనామం బదులు బైబిల్ చేత పట్టుకొని జగన్ రక్షకా అంటు తిరుగుతారు. వైసీపీ గత ఐదేళ్ల పాలనలో దేవుళ్ళకు, దేవాళయాలకు రక్షణ లేకుండా చేశారని, తిరుమల దేవాలయ విద్యుత్ అలంకరణలో సిలువను చూపిస్తారు, టీ టీ డి బస్సు టికెట్ల పై అన్యమత ప్రచారం చేస్తారు, శ్రీ రాముడి తల తీసి ఎత్తుకెళుతారు, దేవుడి రథం తగలబెడతారు ఆ మహా పాపం వల్లే వైసీపీ 11 సీట్లకు పడిపోయింది. అయినా వైసీపీలో మార్పు రాలేదు, ఆ నాయకులకు బుద్ది రాలేదని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసన మండలిలో శ్రీవేంకటేశ్వరస్వామినీ పాంప్లేట్లలా మార్చి, కాళ్లకు చెప్పులు, బూట్లు వేసుకొని వైసీపీ ఎమ్మెల్సీ లు ప్రచారం చేయడం, ధర్నా చేయడం, గోవిందా, గోవిందా, జై జగన్ అంటు నినాదాలు ఇది మంచి పద్ధతి కాదని ప్రజలు విమర్శలు చేస్తే మళ్లీ బుకాయిస్తూ చెప్పులు వేసుకోలేదంటారు, అక్కడ మహిళా ప్రతినిధులు వారి ఇళ్లలో నిత్యం పూజలు చేస్తారు, వారికీ ఇది తప్పు అనిపించలేదా, చాలా భాధగా ఉందన్నారు. జగన్ ఒక వైపు రౌడీలను తయారు చేస్తూ, మరో వైపు దేవుళ్లను తిట్టేవాళ్ళను తయారు చేస్తున్నారనీ, జగన్ ఇటీవల మాట్లాడుతూ ఆచితూచి మాట్లాడాలని అంటున్నారని, మాట్లాడడం కాదు జగన్ ఆచి తూచి అడుగులు వేస్తే బాగుపడతావ్ అన్నారు. కొందరు వైసీపీ పిల్ల నాయకులు ఆసుపత్రి కీ, జైలుకు, తిన్నా, పడుకున్నా టీడీపీ నే గుర్తుకు వస్తుందన్నారు, మా ఉమ్మడి పాలన ప్రజా పాలన చేస్తున్నాం కాబట్టే మీకు భయమేస్తోంది, ఇది నిజం మీ వైసీపీ పతనం మొదలైందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును చేదించిన కూసుమంచి పోలీసులు



ఖమ్మం, ఖమ్మం రూరల్, కూసుమంచి, నేటి శుభోదయ ::: రచయిత, యూ ట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును ఖమ్మం జిల్లా కూసుమంచి పోలీసులు ఛేదించారు. శ్రీనివాస్ హత్యకు దారి తీసిన పరిస్థితులను, పరిణామాలను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఆర్థిక లావాదేవీల వివాదమే శ్రీనివాస్ దారుణ హత్యకు దారి తీసినట్లు చెప్పారు. అశ్వరావుపేటకు చెందిన సుపారీ ముఠా శ్రీనివాస్ ను కత్తులతో పొడిచి, ఇనుపరాడ్లతో కొట్టి చంపినట్లు ఏసీపీ తెలిపారు. ఈ హత్యోదంతానికి, పవన్ కళ్యాణ్ పై శ్రీనివాస్ రాసిన పుస్తకానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఏసీపి తిరుపతిరెడ్డి కథనం ప్రకారం.. బొగ్గుల శ్రీనివాస్ హత్యకు దారి తీసిన పూర్తి వివరాల్లోకి వెళితే... బొగ్గుల శ్రీనివాస్ హైదరాబాద్ లో నివసిస్తూ యూ ట్యూబర్ గా, రచయితగా ప్రాచుర్యం పొందాడు. యూ ట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ లలో వీడియోలు చేస్తుండేవాడు. శ్రీనివాస్ తో పాటు మేకల వేణుమాధవ్ రెడ్డి అనే వ్యక్తి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన సందర్భంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు బొగ్గుల బిబి



క్వీ పేరుతో జి ఎస్ టి లైసెన్స్ ఉండగా, వేణుమాధవ్ రెడ్డి 'మేకా ప్రాజెక్ట్స్' పేరుతో ఓ కంపెనీని స్థాపించి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు. బొగ్గుల శ్రీనివాస్ హైదరాబాద్ లో నివసిస్తూ యూ ట్యూబర్ గా, రచయితగా ప్రాచుర్యం పొందాడు. యూ ట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ లలో వీడియోలు చేస్తుండేవాడు. శ్రీనివాస్ తో పాటు మేకల వేణుమాధవ్ రెడ్డి అనే వ్యక్తి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన సందర్భంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు బొగ్గుల బిబి

క్వీ పేరుతో జి ఎస్ టి లైసెన్స్ ఉండగా, వేణుమాధవ్ రెడ్డి 'మేకా ప్రాజెక్ట్స్' పేరుతో ఓ కంపెనీని స్థాపించి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు. అయితే ఇందుకు రూ. కోటి పైనే జీఎస్టీ జరిమానా చెల్లించాల్సిన పరిస్థితుల కారణంగా శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డిల మధ్య తీవ్ర విభేదాలు, వివాదాలు తలెత్తాయి. ఆర్థిక ఒత్తిడికి బొగ్గుల బిబి క్వీ కంపెనీ జీఎస్టీ లైసెన్స్ తిరిగి యాక్టివేట్ చేయించడం, కోటి రూపాయల జరిమానా భారం తదితర అంశాలు తోడవడంతో వేణుమాధవ్ రెడ్డి మదిలో హత్య యోచన మెదిలింది. ఈమేరకు కుట్ర పన్నిన వేణుమాధవ్ రెడ్డి అశ్వారావుపేటకు చెందిన పోకల కోటేశ్వర్ రావును, షేక్ అబ్దుల్ హఫీజ్ ను, మహ్మద్ అజ్మత్ ఆలీ ఖాన్ తో కలిసి శ్రీనివాస్ హత్యకు కుట్ర పన్నాడు. కుట్ర అమలులో భాగంగా పోకల వెంకటేశ్వర్ రావు, అబ్దుల్ హఫీజ్, అజ్మత్ ఆలీఖాన్ ముఠాకు రూ. 5.00 లక్షల మొత్తాన్ని వేణుమాధవ్ రెడ్డి సుపారీగా చెల్లించాడు. చెల్లించాల్సిన డబ్బును ఇస్తామంటూ ఈనెల 13వ తేదీన రాత్రి శ్రీనివాస్ ను ఆయా ముఠాతోపాటు వేణుమాధవ్ రెడ్డి నమ్మించారు. డబ్బుకోసం విజయవాడకు వెడదామని చెప్పి శ్రీనివాస్ ను కారులో తీసుకువెళ్లారు. ఆ మరుసటి రోజు 14వ తేదీన తెల్లవారుజామున నకిరేకల్ నుంచి జనగామ వైపునకు వెళ్లే దారిలో నిర్మానుష్య ప్రదేశంలో నిందితులు కత్తులు, ఐరన్ రాడ్లతో శ్రీనివాస్ తలపై కొట్టి, పొడిచి దారుణంగా హత్య చేశారు. శ్రీనివాస్ ను ఈ విధంగా చంపిన తర్వాత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు పథకరచన చేశారు. ఇందులో భాగంగానే మృతదేహాన్ని కారులో తీసుకుని పాలేరు రిజర్వాయర్ లోకి పడేసి, అదుపుతప్పిన కారు ప్రమాద ఘటనగా నమ్మించేయత్నం చేశారు. అయితే మొత్తం ఘటనలో ట్విస్ట్ ఏమిటంటే కారును రిజర్వాయర్ లోకి తోసేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన సుపారీ ముఠా మాత్రం పోలీసుల దర్యాప్తు నుంచి తప్పించుకోలేకపోవడం. కాగా ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు జరిపిన కూసుమంచి సీఐ సంజీవ్, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఎస్ఐలు నాగరాజు, సంతోష్, జగదీష్, ప్రొబేషనరీ ఎస్ఐ దివ్యలను ఏసీపీ తిరుపతిరెడ్డి అభినందించారు. అదేవిధంగా ఈ కేసులో సహకరించిన శ్రీకాంత్, సతీష్, వినయ్, ఉదయ్, పూర్ణచందర్ రావు, శ్రీశైలం, శ్రీలత, సయ్యద్, శోభన్, సీతారాములు, హోంగార్డు రాంబాబును ఏసీపీ ప్రశంసించారు. నాలుగు టీంలుగా దర్యాప్తును విజయవంతంగా పూర్తిచేసి, నిందితులను అరెస్ట్ చేసిన ఆయా అధికారులకు, సిబ్బందికి రివార్డులను కూడా ఏసీపీ అందించారు.

## అజాద్ కు ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రతినిధులు



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొదటి విద్యాశాఖా మాత్యులు స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అజాద్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూదుముంతల గంగరాజు యాదవ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,కొణతాల రామకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు జహీర్ భాయ్,కల్వకుంట్ల గోపాల్,కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వెన్నం సోదరులను పరామర్శించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**వెన్నం రాఘవేందర్ రెడ్డి మృతి పట్ల సంతాపం**

**వెన్నం రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సీఎం**

**జనసంద్రంగా మారిన రెడ్యాల**

ఖమ్మం, మహబూబాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రెడ్యాల గ్రామానికి చెందిన వెన్నం రాఘవేందర్ రెడ్డి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఈ నెల 11 న వెన్నం రాఘవేందర్ రెడ్డి మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రెడ్యాల గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెన్నం సోదరులైన టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టివి గ్రూప్ ఆఫ్ చైర్మన్ వెన్నం విజయ్‌లను ప్రత్యేకంగా కలిసి ఓదార్చారు. సీఎం పర్యటన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామ ప్రజలు కూడా సీఎం రాకతో పెద్ద సంఖ్యలో అక్కడికి చేరు కున్నారు.వెన్నం రాఘవేందర్ రెడ్డి మరణం గ్రామానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.సిఎం రాక తో రెడ్యాల గ్రామ జనసంద్రంగా మారింది.సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే లు మురళి నాయక్,రామ్ చంద్రు నాయక్,ఎంపీ బలరాం నాయక్, పాల్గొన్నారు.

# కలకాలం కలిసి ఉండాలి

**నవ జంటకు మంత్రి పొంగులేటి, మాధురి దంపతుల ఆశీస్సులు**



ఖమ్మం, పాల్వంచ, నేటి శుభోదయ ::: పాల్వంచ లో గల సుగుణ గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆయన సతీమణి మాధురి పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూకంటి గోపాల్ రావు, వాణి శ్రీ దంపతుల కుమారుడు సుమంత్, ప్రతాపనేని బుచ్చిబాబు, తనూజ దంపతుల కుమార్తె రేష్మితలపై అక్షింతలు వేసి "నూరేళ్లు చల్లగా, కలకాలం కలిసి ఉండాలి" అని దీవించారు.

# మంథని డిపో మేనేజర్ కు వినతిపత్రం

**బిజెపి మాజీ మండల అధ్యక్షులు బోయిని నారాయణ**



మంథని,ఫిబ్రవరి -22 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి, కూచిరాజ్ పల్లి, శ్రీరామ్ నగర్ బస్ స్టాప్ ల వద్ద ప్రతి బస్సును ఆపాలని దూర ప్రయాణాలు చేసే ప్రయాణికులు అర్ధరాత్రి వేళ ఆ స్టేజీల వద్ద బస్సులు ఆపకపోవడంతో మంథని బస్టాండ్ కి వచ్చి బస్సు ఎక్కాల్సి వస్తుందని, అర్ధరాత్రి వేళల్లో స్వగ్రామాలకు వెళ్లడానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ స్టేజీల వద్ద ప్రయాణికులకు సహకరించి ప్రతి బస్సును ఆపాలని ఆదివారం మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ కు బీజేపీ మాజీ మంథని మండల అధ్యక్షులు, మంథని మున్సిపల్ 5వ వార్డు బిజెపి కాంటెస్టడ్ కౌన్సిలర్ అభ్యర్థి బోయిని నారాయణ వినతిపత్రం అందజేశారు.

# కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే సహించం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని**

**వనమా కాలనీలో ముఖ్య కార్యకర్తలతో కోనేరు చిన్ని ఆత్మీయ సమావేశం**

**ఎస్.జె.కె. అహ్మద్‌ను అభినందించిన కోనేరు చిన్ని**



ఖమ్మం, పాల్వంచ, నేటి శుభోదయ ::: కొత్తగూడెం నియోజక వర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే సహించబోమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) హెచ్చరించారు. ఆదివారం పాల్వంచ పట్టణ పరిధిలోని వనమా కాలనీలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కోనేరు చిన్నిని వనమా కాలనీ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యక్రమాలకు హాజరైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వం అని, బిల్లులు ఆపేస్తామని స్థానిక సిపిఐ నేతలు బెదిరించినట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. సంక్షేమ పథకాలు ఆపేస్తామని సిపిఐ నేతలు బెదిరింపులకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడానికి కాంగ్రెస్ కార్యకర్తలందరూ శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, సీపీఐ నేతల బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమితులైన ఎస్.జె.కె. అహ్మద్‌ను కోనేరు చిన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, మూడవ డివిజన్ కార్పొరేటర్ హోలీ శ్రీను,కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, ముస్లిం మైనారిటీ నాయకులు మస్తాన్ ఖురేషి, ఎండి అక్బర్, స్థానికులు కొత్త సిద్ధారెడ్డి, ఏవి రాఘవులు, బోన లక్ష్మీనారాయణ, చిమ్మినాయుడు, రావూఫ్, రజాక్, షబ్బీర్ ఎస్.డి.అంజద్, జిల్లెపల్లి స్టాలిన్, గద్దర్ భాష, ఖాసిం, వేలాద్రి, శనగ రామచంద్ర, స్థానిక మహిళలు సక్కుబాయి, విజయ, లంక రాణి, వరలక్ష్మి, మదీనా, సుజాత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యోగులు టిజిఈ హైట్స్ సముదాయంలో భాగస్వామ్యం కావాలి

**ఉద్యోగ సంఘాల నేత ఏలూరి శ్రీనివాసరావు**





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పోలేపల్లి లోని టిజిఈ హైట్స్ లో ఉద్యోగులు సమావేశం టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ తరపున నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టిజిఈజేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ టిజిఈ హైట్స్ వర్క్ పురోగతిని సమీక్షించారు, పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని మార్చి 15వ తారీకు వరకు నాలుగు టవర్స్ లోని సెల్లార్ లో పార్కింగ్ పనులు పూర్తి అవుతాయని, నాలుగు టవర్స్ కి పెయింటింగ్ రిపేర్ వర్కులు పూర్తి అవుతున్నాయని ఇంటర్నల్ రోడ్స్ వర్క్ నడుస్తుందని , ఇప్పటివరకు ప్లాట్లు బుక్ చేసుకున్న వారికి బ్యాంకు లోన్ శాంక్షన్ చేయడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రొసీజర్ ను కంప్లీట్ చేస్తున్నామని తెలిపారు . దీనికి సహకరించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన బ్యాంక్ మేనేజర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగుల గేటెడ్ కమ్యూనిటీలో భాగస్వామ్యం కావాలని కోరారు. మార్చి 15వ తారీఖున జరిగే ఉద్యోగ సమ్మేళనాన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సకల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరీ శ్రీనివాసరావు ని ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి, టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు శ్రీకాంత్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెడ్ ఎస్ జైపాల్, టీజీవో మాజీ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, ఎస్బిఐ కవిరాజు నగర్ బ్రాంచ్ మేనేజర్ కట్టుకూరి వెంకటేశ్వర్లు, ఎన్ ఎస్ టి బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం గోపి, మాధవరావు, యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్, హాస్టల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు రుక్మారావు, నెల్లూరు నాగేశ్వరరావు, విజయ, టీఎన్జీవో జిల్లా నాయకులు కోణార్, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, టీజీవో కార్యవర్గ సభ్యులు పుష్పరాజ్, సతీష్ వేణు మనోహర్ రావు, టీజీవో కొత్తగూడెం జిల్లా బాధ్యులు మహేష్, దస్రు, రవి కిరణ్, గుంటుపల్లి వేణుగోపాల్ రావు, దేవేందర్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరం అధ్యక్షులు సైదులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు, హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు గెజిటెడ్ అధికారులు, ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు

**వెబ్ సైట్ సమస్యలు పరిష్కరిస్తాం**

**రామ్ నారాయణ కు హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి**

**సమస్యలు పరిష్కరించాలని కోరిన టి యు డబ్ల్యూ జే ఐ జే యు బృందం**

**కేబుల్ చానల్స్, చిన్న పత్రికలకు కూడా అక్రిడేషన్లు కల్పించాలని విజ్ఞప్తి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టు యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల అక్రిడేషన్, వెబ్ సైట్, కేబుల్ చానల్స్, చిన్న పత్రికల సమస్యలపై మంత్రి పొంగులేటి కి టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకుల బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ సారధ్యంలో ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారాయణ ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 44709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని, తమరు ఇచ్చిన జీవో ప్రకారం చూస్తే 50 శాతం కార్డులు కూడా రావనే గందరగోళం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయని, వెబ్ సైట్ ఓపెన్ చేస్తే అందులో అడిగే ప్రశ్నలు కార్డులు ఇచ్చేలా లేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వెబ్సైట్ ఫార్మేట్ సులభతరంగా లేదని ప్రస్తావించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గత సాంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ నుంచి లెటర్ పంపితే కమిషనర్ కార్యాలయం ఆమోదించి వారిని కమిటీ లో సభ్యులుగా తీసుకున్నారని, ప్రస్తుతం దానిని పక్కన పెట్టి కలెక్టర్లకు అధికారం కల్పించడానినీ తప్పు పట్టారు. ఇది అత్యంత విచారకరమన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జీవో ప్రకారం కలెక్టర్ అందరిని నామినేట్ చేస్తారనే ఉందని , ఇది సాధ్యం కాదని, కలెక్టర్కు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుందని పేర్కొన్నారు. మా విన్నపాన్ని పరిశీలించి గతంలో అక్రిడేషన్ కమిటీలు ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని రామ్ నారాయణ మంత్రిని కోరారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్, డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించడం జరిగిందని, దీంతో ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. చిన్న పత్రికల వారు కూడా తమకు గతంలో మాదిరిగా కార్డులు రావని ఆందోళనలో ఉన్నారని, కేబుల్ చానల్స్ జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని వివరించారు. గతంలో వారు కార్డులు పొందినప్పటికీ , ఈసారి కార్డులు రావని ఆందోళన చెందుతున్నారని 20 నిమిషాల పాటు అన్ని అంశాలపై మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అక్రిడేషన్ వెబ్ సైట్ ను సరళీకరణ చేస్తామన్నారు. అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు జరుగుతుందని, జర్నలిస్టులు, సంఘాల నాయకులు ఆందోళన చెందరాదన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మోయినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవరావు యెగినాటి, జిల్లా నాయకులు ఏలూరు వేణు గోపాలరావు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



# "చర్చకు రమ్మంటే, కారుతో గుద్దేస్తారా?

**"263 ఎకరాల భూదాహం, నాడు నయీంతో కబ్జాలు, నేడు డిగ్రీ కాలేజీపై కన్ను**

**"నిలదీస్తే దాడులు, ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు ఇదా ఇందిరమ్మ రాజ్యం?**

**"నాడు దొంగ సారా, నేడు భూకబ్జాలు షబ్బీర్ అలీ చీకటి చరిత్రను ఎండగట్టిన బీజేపీ"**

**కామారెడ్డిలో ఎమ్మెల్యేపై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**డిగ్రీ కాలేజీ భూములను కాపాడేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమన్న కాటిపల్లి రమణారెడ్డికి బీజేపీ అండ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే అది కబ్జాకోరులకు, మాఫియా ముఠాలకు రెడ్ కార్పెట్ వేసినట్లేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ గూండాలు సృష్టించిన బీభత్సాన్ని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూదాహాన్ని ఆయన ఆధారాలతో సహా ఎండగట్టారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక అడుగడుగునా ఆయనను అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పతనం ప్రారంభమైనట్లే" అని హెచ్చరించారు.

## చర్చకు రమ్మంటే, కారుతో గుద్దేస్తారా?

కామారెడ్డిలోని 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు, సరస్వతీ శిశుమందిర్, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ఆస్తులపై కాంగ్రెస్ రాబందుల కన్ను పడిందని వారు ఆరోపించారు. "ఆ భూముల్లో అక్రమాలు జరుగుతున్నాయని బురదజల్లిన కాంగ్రెస్ నేతలకు మా బీజేపీ ఎమ్మెల్యే సింహంలా సవాల్ విసిరారు. 'అవినీతి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తా దమ్ముంటే శిశుమందిర్ వద్దకు డాక్యుమెంట్లతో చర్చకు రండి' అని రమణారెడ్డి పిలుపునిస్తే కాంగ్రెస్ నేతలకు వణుకు పుట్టింది. చర్చకు రాకుండా, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి అనే కాంగ్రెస్ గుండాను పంపి నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కారుతో వేగంగా గుద్ది చంపే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన మా బీజేపీ కార్యకర్తలు ఆ కారును అడ్డుకుని, ఎమ్మెల్యే ప్రాణాలు కాపాడి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక గూండా రాజ్యమా?" అని కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని బీజేపీ మండిపడింది. రమణారెడ్డిని, అలాగే ఆయనకు అండగా వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. "ఇది కేవలం ట్రైలర్ మాత్రమే అసలు సినిమా ముందుంది. మా ఎమ్మెల్యేను ముట్టుకుంటే రేపటి నుంచి గ్రామాల్లోకి కాంగ్రెస్ నేతలను ఎలా తిరగనిస్తామో చూస్తాం. మాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని రమణారెడ్డి చేసిన శంఖారావానికి రాష్ట్ర బీజేపీ మొత్తం అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.

## దొంగ కట్టెలు, దొంగ సారా వ్యాపారమే ఆయన పునాది

అసలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వారు ఈ సందర్భంగా వివరించారు. "దొంగ కట్టెలు, దొంగ సారా అమ్ముకుంటూ బతికిన వ్యక్తి షబ్బీర్ అలీ. ఇప్పటికీ ఆయనపై ఫారెస్ట్ ఆఫీసులో కేసులు ఉన్నాయి. తనను పైకి తెచ్చిన బట్టు పోచయ్య లాంటి పెద్ద మనుషులను మోసం చేసిన చరిత్ర ఆయనది. మున్సిపల్ పర్మిషన్ లేకుండా 5 అంతస్తుల భవనం కట్టిన ఈ పెద్దమనిషి ఇప్పుడు నీతులు చెబుతున్నారా?" అని ఎద్దేవా చేశారు.

## నయీం గ్యాంగ్‌తో కబ్జాలు, మున్సిపల్ పదవుల అమ్మకాలు

"గతంలో కేఆర్ రాజారెడ్డి గారి 100 ఎకరాల భూమిని గ్యాంగ్‌స్టర్ నయీంను అడ్డుపెట్టుకుని లాక్కున్నారు. మురళీధర్ రెడ్డి, కాశారాం లాంటి అమాయకుల భూములను గుంజుకున్నారు. ఆర్డీవోలను బెదిరించి 1500 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. నిన్నటి దాకా రైతుల ఉసురుపోసుకునేలా మాస్టర్ ప్లాన్ స్కామ్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డి దగ్గర కోటి రూపాయలు, కైలాష్ శ్రీనివాస్ దగ్గర 18 లక్షలు, ఇలా మున్సిపల్ చైర్మన్ పదవులను అంగట్లో అమ్ముకున్న దళారి షబ్బీర్ అలీకి నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న కాటిపల్లి వెంకటరమణారెడ్డిని విమర్శించే స్థాయి లేదు," అని వారు ఉద్ఘాటించారు.

## ప్రజల ఆస్తులకు బీజేపీయే శ్రీరామరక్ష

కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ అరాచకాలపై రేగిన ఈ మహా సంగ్రామం రేపు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు. ప్రజా ఆస్తులను, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక వైపు ఎమ్మెల్యే రమణారెడ్డి, మరోవైపు భారతీయ జనతా పార్టీ అహర్నిశలు పోరాడుతుందని కాంగ్రెస్ కబ్జాకోరుల పతనం కామారెడ్డి గడ్డ మీదే ప్రారంభమైందని వారు సంచలన ప్రకటన చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు వక్కలంక సుబ్రమణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు అల్లిక అంజయ్య, రవి రాథోడ్, రవి గౌడ్, తాజ్మనోథ్ భద్రం, శాసనాల సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

### ఏదులాపురం నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మూడో వార్డు కౌన్సిలర్ లకు సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: సాయి గణేష్ నగర్ లోని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో నూతనంగా ఎన్నికైన ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి సుమన్ లను ఆదివారం ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి,బొకేలు అందచేసి సన్మానించారు. ఈసందర్భంగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ తాము ప్రతి రోజు స్విమ్మింగ్ చేసే గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ప్రాంతం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందువల్ల గౌరవ సూచకంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లను కలిసి సన్మానించామని, అదేవిధంగా మూడో వార్డు నుండి మా అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ కొమరగిరి సుమన్ భార్య సత్యావతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భంగా వారిని కూడా సన్మానించామని



పేర్కొన్నారు.ప్రతి రోజు దాదాపు రెండు వందల మంది స్విమ్మర్లు గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరు లో ఈత కొడుతుంటామని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా ఉంటారని, మున్నేరు కు నిర్మిస్తున్న కరకట్ట కు రెండు వైపులా మెట్లు నిర్మించాలని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ ను కోరినట్లు తెలిపారు.ఈత నేర్చుకోవడానికి బాలికలు, మహిళలు కూడా వేసవిలో వస్తారని వారి సౌకర్యార్థం రెండు స్నానపు గదులు బట్టలు మార్చుకోవడానికి ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, అధ్యక్షులు కోదాటి గిరి, ప్రధాన కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం,గౌరవ సలహాదారులు కనకం జనార్ధన్ రావు, జాయింట్ సెక్రటరీ లు షేక్ జానీమియా, బోయిన విశ్వనాథం, ఎక్జిక్యూటివ్ మెంబర్ లు కొమరగిరి సుమన్,ఏ.యన్.ఆర్.,దోనే నాగేందర్ రెడ్డి,పద్మనాభ రెడ్డి,నల్లు వెంకట్ రెడ్డి,కొలికపాక నాగేశ్వరరావు,మద్ది నాగేశ్వరరావు,పరమేష్,మోరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కనకబండి సీతమ్మ మరణం సిపిఐకి తీరని లోటు

### నివాళులర్పించిన బాగం, దండి, మౌలానా, కర్నాటి



ఖమ్మం , నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు, జిల్లా సమితి సభ్యులు కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ (80) శనివారం అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆదివారం తమ స్వగ్రామం భైరవునిపల్లి లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పార్థివదేహాన్ని కి ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడారు. సీతమ్మ లేని లోటు సిపిఐ కి తీరని లోటని అన్నారు.ఆమె అందరి తో కలివిడిగా ఆప్యాయంగా ఉండేది అని కొనియాడారు. పార్టీ కార్యక్రమాల్లో పలు పంచాయతీ విషయాలలో పను సూచనలు చేసేదని తెలిపారు. ఆమె మరణం బాధాకరమని



అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు గుండపనేని హరినాథ్, గుండపనేని చలపతిరావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, బాగం నరసింహారావు, పాల్తియ శ్రీనివాసరావు, పాలపాటి అశోక్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఆలేటి ఉమామహేష్ సహాయ కార్యదర్శిలు పార్టీ శ్రేణులు ఉన్నారు. అదే విధంగా సీతమ్మ కు వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించిన వారిలో. మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపుసల సీతారాములు,గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ , కూరాకుల నాగభూషణం, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, నల్లని మల్లికార్జునరావు, వల్లాల రాధాకృష్ణ, కె.వి.రెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, యడ్ల తిరుపతిరావు, పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, పగిడికత్తుల రామదాసు, సి.వై. పుల్లయ్య ఉన్నారు.

## మార్చి 31లోగా రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలి

### చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మీ

ఖమ్మం, నేటి శుభోదయ ::: మార్చి 31లోగా కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి ధరఖాస్తులు కోరుతుందని, ఈ అవార్డులు చేనేత కళాకారులు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల నగదు బహుమతి, చేనేత శాలువ, మెమొంటో, మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించనున్నట్లు తెలిపారు. 2025 డిసెంబర్ 31 నాటికి చేనేత కళాకారులకు 30 సంవత్సరాల పైబడి వయస్సు, చేనేత రంగంలో 10 సంవత్సరములకు తగ్గకుండా అనుభవము, చేనేత డిజైనర్లు 25 సంవత్సరముల పైబడి వయస్సు, చేనేత డిజైన్స్ రంగములో 5 సంవత్సరములకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండాలని అన్నారు. అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారము నింపి మార్చి 31, 2026 లోగా సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ హన్మకొండ కార్యాలయములో సమర్పించాలన్నారు. తదుపరి వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని, మే 15, 2026 లోపు దరఖాస్తుదారుడి ఉత్పత్తిని మగ్గంపై తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తు ఫారం, ఇతర వివరాల కోసం సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ హన్మకొండ కార్యాలయంలో సంప్రదించాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయ లక్ష్మీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు బొమ్మ తో నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల రెండవరోజు సమావేశంలో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొని నూలు ఓడికి న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ శిక్షణ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లాల నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు చందర్ నాయక్



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 22.: సిరికొండ మండలంలోని ధూప్య తండ గ్రామంలో సాగుతున్న ఉపాధి హామీ పనులను ఆదివారం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మాలవతు చందర్ నాయక్ పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి పోతనతో కలిసి పనుల నాణ్యతను, పురోగతిని తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం పెంచాలని, నాణ్యత పాటించాలని సూచించారు. నిబంధనల ప్రకారం కులిలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు.

# యువత వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

### తమకు నచ్చిన రంగాల్లో నైపుణ్యం సాధించాలి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి. భారత 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపు స్వర్ణభారత్ ట్రస్ట్ విజయవాడ ఛాప్టర్ లో యువతతో ముఖాముఖి



రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22(నేటి శుభోదయ): యువతరం తమకు తగిన రంగంలో ప్రావీణ్యం సంపాదించి వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని,తద్వారా సుస్థిర దేశ ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని భారత13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపు నిచ్చారు.ఆదివారం ఆయన స్వర్ణభారత్ ట్రస్ట్ విజయవాడ ఛాప్టర్ ఆత్కూర్ లో వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ముఖాముఖి ముచ్చటించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ..మన దేశం ఒకప్పుడు చాలా శక్తిమంతమైన దేశం.ప్రపంచానికి విశ్వగురువు అని పేరుగాంచిన దేశం.మధ్యలో



ఇంగ్లీష్ వాళ్ళు, ఇతరులు వచ్చి మన దేశం పై దండయాత్ర చేసి,మన దేశాన్ని దెబ్బతీసి,మన విద్యా విధానాన్ని పాడుచేసి,మన అలవాట్లు కూడా కొన్ని మార్చి పాశ్చాత్య అనుకరణ మనకి ఒక అలవాటుగా తయారు చేసి వెళ్లారు.వాళ్ళని తిట్టుకుంటూ కూర్చొంటే సమస్యకు పరిష్కారం ఉండదు.ఇప్పుడు ప్రపంచంలో అత్యంత వేగంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న దేశం మన దేశం.దానికి కారణం మన యువత,మన ప్రజలే.మనవారందరూ కష్టపడి చదువుకొని శిక్షణ పొంది,తమ తెలివితేటలతో కొత్త విషయాలు కనుక్కొని ముందుకు వెళ్తున్నారు.భారత దేశంలో తెలివిగలవారికి,ప్రతిభావంతులకు కొదవలేదు అని చెప్పారు.2047 నాటికి వికసిత్ భారత్ అవతరించాలని ప్రధాని మోదీ లక్ష్యంగా నిర్దేశించారు.అప్పటికి ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన రంగంలో నైపుణ్యం సాధించి,తోటి వారు కూడా నైపుణ్యం సాధించేలా కృషి చేయాలి.ప్రతి ఒక్కరూ అవకాశాలను అందిపుచ్చుకుని ఆదర్శంగా తయారైతే దేశం వికసిస్తుంది.ఎవరి స్థాయిలో వారు రాణిస్తూ మంచి దారిలో వెళ్తే మంచి స్థాయికి చేరుకుంటాం అని వెంకయ్యనాయుడు చెప్పారు.అందరూ పెద్ద పెద్ద చదువులు చదివే అవకాశం ఉండదని,అయినా వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని వెంకయ్యనాయుడు యువతకు ధైర్యం చెప్పారు.నర్సింగ్,ఫార్ములేషన్స్, ఎలక్ట్రికల్,ప్లంబింగ్,సీసీ కెమెరాల ఏర్పాటు వంటి వృత్తి కోర్సులకు సమాజంలో చాలా డిమాండ్ ఉందని,వాటిని నేర్చుకుంటే ఎవరి కాళ్లపై వాళ్లు నిలబడవచ్చని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.'స్వర్ణభారత్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం పేద వర్గాల పిల్లలు,అమ్మాయిలకు డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడేలా చేయడం. " అని చెప్పారు.జీవితంలో పైకి రావాలంటే సన్మార్గంలో నడవాలని వెంకయ్యనాయుడు సూచించారు.ఇటీవల కాలంలో మాధ్యమాల్లో చూస్తున్న కొన్ని పోకడలు,యువత మత్తుకి బానిసలు అవ్వడం,చెడు అలవాట్లకు లోను అవటం వంటి విషయాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సంస్కారం లేని ఏ పని అయినా వ్యర్థం అన్నారు."జీవితంలో పైకి రావాలంటే మొట్టమొదటి మంచి అలవాటు సమయపాలన.సూర్యోదయం కన్నా పూర్వమే లేచి వ్యాయామం చేయాలి.భారతీయ భోజనం చేయాలి.సజ్జలు,రాగులు, జొన్నలు, ఆరికలు లేదా తక్కువ పోలిష్ చేసిన బియ్యం ఆహారంలో భాగంగా చేసుకోవాలి."అని సూచించారు.ట్రస్ట్ స్థాపించి ఆగస్టు నాటికి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆయన తన శుభాకాంక్షలను తెలియజేశారు. అడ్డంకులకు కుంగిపోకూడదు.అట్లూరి అశోక్ అంతకుముందు స్వర్ణ భారత్ ట్రస్ట్ ట్రస్టీ,సైకాలజీ నిపుణులు, ఆంధ్రా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు అట్లూరి అశోక్ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు జీవన నైపుణ్యాల (లైఫ్ స్కిల్స్) ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సంస్థలో శిక్షణ పొందగలడం మంచి అవకాశమని,సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇక్కడ నేర్పించే కోర్సులన్నీ గౌరవ ప్రదమైన వృత్తిలో స్థిరపడడానికి ఉపయోగపడేవేనని,దేశానికి అవసరమైన కోర్సులని చెప్పారు. జీవితంలో పైకి రావడానికి క్రమశిక్షణ.కష్టపడి పనిచేయడం, పట్టుదల,టీమ్ వర్క్ అవసరమని అన్నారు. చెడు అలవాట్లకు లోనవ్వకుండా ఉండాలన్నారు.ఇవి కాకుండా సివిక్ సెన్స్ ఉండాలని చెప్పారు.వీటన్నింటి ఉపయోగాలను సోదాహరణంగా వివరించారు. జీవితంలో అడ్డంకులు ఎదురవడం సహజమని,వాటికి కుంగిపోకుండా అధిగమించడానికి ప్రయత్నించేవారే జీవితంలో విజయం సాధించగలుగుతారని చెప్పారు.ఎవరితో వారే పోటీ పడాలని, పక్కవారితో పోల్చుకుంటే ఏమీ రాదని అన్నారు.



తాబేలు,కుందేలు కథను గుర్తుచేస్తూ ఎవరూకూడా కుందేలులా పనిని మధ్యలో వదిలేయకూడదని,తాబేలులా కొంచెం కొంచెం అయినా నిరంతరం చేస్తూనే ఉండాలని,అప్పుడే విజయం సాధ్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరదేశి,సీఈఓ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.ప్రస్తుతం స్వర్ణభారత ట్రస్ట్,విజయవాడ చాప్టర్,ఆత్కూర్ క్యాంపస్ లో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల్లో ఎలక్ట్రీషియన్ కోర్సులో 20 మంది,ప్లంబింగ్ (21) సోలార్ ఇన్స్టాలర్ ( 22),కారు మెకానిజం (23),ఎయిర్ కండిషన్ రిపేర్ (24) కంప్యూటర్ కోర్సులు-టాలీ (24),పీజీడిసిఎ (24),డిటిపి( 23),ఐటి బేసిక్స్( 12) ఫార్మా రంగ శిక్షణలు-కెమిస్ట్ ప్రొడక్షన్ (51),అగ్రి క్లినిక్స్,అగ్రి బిజినెస్ సెంటర్స్ (22) నర్సింగ్ (16),టైలరింగ్ లో 22 మంది శిక్షణ పొందుతున్నారు.

# కళ్యాణం కమనీయం

### భరత్ నవ్యల పరిణయం వేద మంత్రం అగ్నిసాక్షి భూలోక స్వర్గంలా జరిగిన కళ్యాణం వైభవంగా వైరాలో రిసెప్షన్ వేడుకలు

వైరా, నేటి శుభోదయ ::: వైరా లయన్స్ క్లబ్ సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ శోభ దంపతుల ఏకైక కుమారుడు చిరంజీవి భరత్ నవ్యల పెళ్లి వేడుక అంగరంగ వైభవంగా పలనాడు జిల్లా పిడుగురాళ్ల మండలం నడికుడి నందు జరిగింది. స్వస్థ శ్రీ చాంద్రమానైన శ్రీ విశ్వాస నామ సంవత్సర పాల్గొనమాస శుక్ల చతుర్థి శుక్రవారం రాత్రి గ 11.29 నిమిషాలకు రేవతి నక్షత్ర యుక్త తులాలగ్న పుష్కరాంశముహూర్తమున అత్యంత వైభవంగా







బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితుల మధ్య జరిగింది. తరలివచ్చిన బంధువులు స్నేహితులతో రంగురంగుల పట్టు వస్త్రాలు అలంకరించిన యువతీ యువకులు బంధువులు సంబరాలతో సందడిగా మారింది. తన ప్రాణాలే నీవని ధర్మేచక తన మనసంతా నీదని అర్తేచగా తన వ లపంతా నీదని కామేచగా అవధులు లేని ప్రేమకే మోక్షేచగా మూడు ముళ్ళతో ఏడు అడుగులు వందలాది మంది అతిరథ మహారథులు మంత్రులు ఎంపీలు కన్నార్పకుండా కల్యాణ తంతును వీక్షిస్తున్న వేళ అగ్నిసాక్షిగా దంపుతులు ఇరువురు ఒకటైన క్షణాలు మర్చిపోలేని అనుభూతి కలిగించాయి. హ ర్షధ్వనాల నడుమ పెళ్లి పుస్తకంలో మరువలేని సంతకం చేసిన నవ దంపతులు మరో జన్మకు తొలి స్వాగతం పలికారు. శ్రీరస్తు శుభమస్తు అంటూ శ్రీకారం చుట్టుకున్న వారి వివాహ వేడుక ఇల వైకుంఠంలో భారీ సెట్టింగ్ ల నడుము కనివిని ఎరుగని రీతిలో జరిగింది.

### నల్లమోతు వారి రిసెప్షన్ వేడుకలు

నల్లమోతు లక్ష్మీనారాయణ, శోభ దంపతుల కుమారుడు భరత్ వివాహం నవ్యతో నడికుడిలో జరిగింది. అనంతరం వైరాలో ఆదివారం కమ్మవారి కళ్యాణమండపం నందు రిసెప్షన్ వేడుకలు నిర్వహించారు. రిసెప్షన్ వేడుకల్లో అతిథిలంతా పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరు కుటుంబాలకు చెందిన నల్లమూర్తి పర్వతనేది కుటుంబసభ్యులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాజీ ఎంపీపీలు కట్టాకృష్ణార్జునరావు, లింగాల కమల్ రాజు, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్ రావు, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాద్ రావు, కొల్లా రాంబాబు, మాదినేని లక్ష్మణ్ రావు, నాగరాణి దంపతులు, రాయపూడి వెంకటేష్ రజనీ దంపతులు, మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు, ఏదు నూతల బుచ్చి రామారావు శ్రీదేవి దంపతులు, తోటకూర శ్రీకాంత్, వంశీ, వనమా చిన్ని, అబ్బూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన సామ్రాట్ గుప్తాకు

### టిడబ్ల్యుజేఎఫ్ అండ



ఖమ్మం, నేటి శుభోదయ ::: రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీబీజేపి జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ గుప్తాను టిడబ్ల్యుజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్ లు పరామ ర్శించారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యూనియన్ నాయకులు స్పందించి ఖమ్మంలోని భవాని హాస్పిటల్‌కు తరలించి అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహింప జేశారు. వైద్యుల సూచన మేరకు ఆయన కుడి కాలుకు సాధారణ శస్త్రచికిత్స నిర్వహించగా ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ చక్రవర్తి వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకుని అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. ప్రమాద సమాచారం అందుకున్న జిల్లా నాయకులు వంగ పుంగమ గౌడ్, కందరబోయిన నాగకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని సామ్రాట్ గుప్తాను ఆసుపత్రికి తరలించడంలో సహకరించారు. అనంతరం శస్త్రచికిత్స పూర్తయ్యాక ఆయనను వైద్యుల సూచన మేరకు విశ్రాంతి కోసం తన నివాసానికి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి సామ్రాట్ గుప్త కు వైద్య సేవల సహకారం అందించిన జర్నలిస్టు మిత్రులను అభినందించారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ 2843) కుటుంబం ఎప్పుడూ ఐక్యంగా ఉండాలని, ఇలాంటి ప్రమాదకర ఘటనలు జరిగినప్పుడు పరస్పర సహకారం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## స్వర్గీయ రాఘవేందర్ రెడ్డికి ఘన నివాళి అర్పించిన

### ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, మహబూబాబాద్, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వర్గీయ వెన్నం రాఘవేందర్ రెడ్డికి ఘనంగా నివాళు లర్పించారు.బిగ్ టీవీ ఛానెల్ యజమాని విజయ్ కాంత్ రెడ్డి తండ్రి రాఘవేందర్ రెడ్డి ఈనెల 11వతేదీన దివంగతులు కాగా, ఆదివారం వారి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా కొత్త రెడ్యాల గ్రామంలో దశదిన కర్మకాండ జరిగింది.ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి ఎంపీ రవిచంద్ర పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించి,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.దివంగత రాఘవేందర్ రెడ్డి కుమారులు శ్రీకాంత్ రెడ్డి,విజయ్ కాంత్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేసిన

### ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, ఏలూరు, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు సాయి ఫణిహిమ సుమంత్-శ్రీఅంజన సభ రేష్మితలను ఆశీర్వదించారు. ఊకంటి గోపాలరావు-వాణిశ్రీ దంపతుల ఏకైక కుమారుడు సాయి ఫణిహిమ సుమంత్ పెళ్లి ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం మలసానికుంట వాస్తవ్యులు ప్రతాపనేని బుచ్చిబాబు-తనూజ దంపతుల ఏకైక కుమార్తె శ్రీఅంజన సభ రేష్మితతో విజయవాడ నగరం కంకిపాడులో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. వీరి వివాహ విందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని సుగుణ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఆదివారం మధ్యాహ్నం ఏర్పాటైంది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర అక్షింతలు వేసి పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులకు తన ఆశీస్సులు అందజేశారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి జాతరలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి వేల్పూర్ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 22.: వేల్పూర్ మండలంలోని కుక్కునూరు గ్రామంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి జాతరలో మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్పు ఊషూ ఆటల పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన వేములకొండ అభిషేక్ గౌడ్



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 20, 21 న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఊషు పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ సబ్ జూనియర్ కేటగిరీలో 48 కేజీల విభాగంలో (గోల్డ్ మెడల్) ప్రథమ బహుమతి, 20వేల రూపాయలు నగదు బహుమతి కూడా సాధించడం జరిగింది. అభిషేక్ గౌడ్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఉషా ఆటలో జాతీయ శిక్షకులు పి పరిపూర్ణాచారి దగ్గర శిక్షణ పొందుతూ ఉన్నాడు. అభిషేక్ గౌడ్ ఖమ్మం రోటరీ నగర్ లో ఖమ్మం పబ్లిక్ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నాడు. అభిషేక్ గౌడ్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొందిగా పాఠశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఖమ్మం జిల్లా డివైస్ ఓ అధికారి సునీల్ కుమార్, ఊషు క్రీడలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, గ్రామ పెద్దలు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ స్టేట్ ఓపెన్ ఇంటర్ స్కూల్స్ కరాటే ఛాంపియన్షిప్ విజేతలుగా సాత్విక, సుశాంత్




దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామము కు చెందిన ఖమ్మం అసిస్టెంట్ లైన్మెన్ బొర్రా ప్రసాద్ కు పన్నెండు సంవత్సరాల వయస్సు ఆరోవ తరగతి చదువుతున్న కుమార్తె బొర్రా సాత్విక, పది సంవత్సరాలు వయసు ఐదోవ తరగతి చదువుతున్న కుమారుడు బొర్రా సుశాంత్ కలరు. వీరు ఇరువురు కరాటే లో ఉత్తమ ప్రతిభ చూపుతున్నారు. వీరిద్దరూ ఖమ్మం బి.బి.ఎం హైస్కూల్లో చదువుతూ కరాటే లో చిన్ననాటి నుండి శిక్షణ పొందుతున్నారు. ఖమ్మం పట్టణ షాదిఖానా లో ఆదివారం జరిగిన కరాటే టోర్నమెంట్ లో బొర్రా సాత్విక బాలికల విభాగంలో సిల్వర్ మెడల్, సర్టిఫికెట్ లభించగా, బాలుర విభాగంలో గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, షీల్డ్ లభించాయి. అతి చిన్న వయస్సులో పలు టోర్నమెంట్ లలో విజయం సాధిస్తున్న అక్కా తమ్ముడు లను పాఠశాల యాజమాన్యం కాంతారావు, కరాటే కోచింగ్ సి. హెచ్ రమేష్, నాగుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కందిమళ్ళ లక్ష్మీనారాయణ, సర్వేశ్వరావు, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు ప్రశంసలు తెలిపి, భవిష్యత్తులో మరిన్నీ విజయాలు సాధించాలి అని ఆకాంక్షించారు.

## ఆచారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్!

### తలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో ఉప్పల వెంకటేష్ పైన పిటిషన్ ఇచ్చిన బీజేపీ నాయకులు

### తలకొండపల్లి బిజెపి మండల అధ్యక్షుడు తిరుమని రవి గౌడ్




**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్ అధ్యక్షతన సోషల్ మీడియా లో మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి పైన గత 10రోజులుగా అనుచ్చితమైన వాక్యలు చేస్తూ వ్యక్తిగతంగా దూషిస్తూ ఇస్తానుసారంగా మాట్లాడుతున్న ఉప్పల వెంకటేష్ పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది. తిరుమణి రవి గౌడ్ మాట్లాడుతూ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఖబర్దార్! డబ్బుల రాజకీయం చేస్తూ యువత్తను తప్పుదోవలో నడిపించడమే కాకుండానిరంతరం ప్రజా సమస్యలపైన పోరాటం చేసే మా నాయకుడిని ఆచారి ని విమర్శలు చేయడం మానుకో,లేని యెడల చట్ట పరమైన చర్యలతో బుద్ధి చెప్పాలి అని పిటిషన్ దాకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి శానమోని పాండు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి కుమార్,గట్టు ఇప్పలపల్లి బీజేపీ సర్పంచ్ చంద్రశేఖర్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి,గుండ్రతి జంగయ్య.హారీఫ్, మండల ప్రధాన కార్యదర్శులు సుదర్శన్,హరికాంత్,దుగ్గపురం బాలకృష్ణ,శ్రీశైలం,పోతుగంటి మహేష్, సిదయ్య,ఠాగూర్ శ్రీను,శేఖర్,నూకం మహేష్,ఈసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మరమ్మతులకు నోచుకోని బోర్లకు మోక్షం

### వేసవి తాపం పై ముందస్తు చర్యలు
### వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిన బచ్చోడు గ్రామపంచాయతీ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యం లో బచ్చోడు గ్రామంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ సెక్రటరీ నిఖిల్, గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో మరమ్మతులకు నోచుకోని బోర్లకు మరమ్మతులు చేసి పునరుదించే కార్యక్రమం ప్రారంభించారు. గ్రామంలో పనిచేయకుండా ఉన్న బోర్లను గుర్తించి మోటర్లు మరమ్మతులు చేయడం పైప్ లైన్లను సరి చేయడం నీటి ట్యాంకులకు శుభ్రపరచడం వంటి వేగంగా చేపడుతున్నారు. వేసవిలో తాగిన సమస్యలు తలెత్తకుండా ప్రతి కాలనీలో సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసు కుంటున్నారు. గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సెక్రటరీ నిఖిల్ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ చర్యలు హర్షణీయమైన గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు. వేసవి ముందే తాగునీటి సమస్యలపై దృష్టి సారించడం గ్రామ అభివృద్ధికి మంచి శుభ పరిణామం అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించిన సర్పంచ్ మల్లికార్జున్ బచ్చోడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సర్పంచ్ మల్లికార్జున నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామం లో మౌలిక వసతులు అభివృద్ధి సరఫరా పారిశుద్ధ్యం రోడ్ల మరమ్మతులు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వేసవి తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి మరమ్మతులకు నోచుకోని బోర్లకు పునరుద్ధరించడం నీటి ట్యాంకులను శుభ్రపరచడం వంటి చర్యలు చేపట్టడం గ్రామ అభివృద్ధికి ఆయన కట్టుబాటును చూపిస్తుంది. అలాగే గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చెత్త సేకరణ వ్యవస్థ వెలుగుదల పచ్చదనం పెంపు కోసం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేయడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పదంలో బచ్చోడు గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లాలని సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ సంకల్పంతో పని చేస్తుండటం బచ్చోడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## ఉమ్మడి కుటుంబంతోనే సంతోషం - అయిత సత్యనారాయణ



గజ్వేల్ నియోజకవర్గం 22 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: ఉమ్మడి కుటుంబంతోనే సంతోషం ఉంటుందని కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ అన్నారు ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ పుష్పలత దంపతుల కుమార్తెలు అల్లుళ్ళు రేణికుంట శ్వేతా కృష్ణా దంపతులు, ఉప్పలంచ జ్యోతి సంతోష్ కుమార్ దంపతులకు వడి బియ్యం పోసి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా అయిత సత్యనారాయణ మాట్లాడుతూ ఉరుకుల పరుగుల జీవితంలో కుటుంబంతో కలిసే క్షణాలను కొంతమంది వీడుతున్నారని అలా కాకుండా ఉమ్మడి కుటుంబంతో జీవించి అప్పుడప్పుడు అందరూ ఒకచోట కలుసుకొని వేడుకలు నిర్వహిస్తూ అందరితో కలిసిమెలిసి ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని, సమాజంలో వ్యక్తుల సంతోషానికి భద్రతకు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునాది అని, ఉమ్మడి కుటుంబంలో పెద్దల మార్గదర్శకత్వం వారి అనుభవాలు యువతకు సరైన దిశను చూపుతాయని, ఒకరికి ఒకరు తోడుగా ఉండటం వల్ల కష్టసుఖాల్లో పాలుపంచుకునే వీలుంటుందని, పండుగలు శుభకార్యాలు, ఉమ్మడి కుటుంబంలో జరుపుకోవడం వల్ల మన సంస్కృతి సాంప్రదాయాలు వచ్చే తరానికి అందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో అయిత సత్యనారాయణ పుష్పలత కుటుంబ సభ్యులు, వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాం

### మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కర్ పద్మాబాయి నర్సింగరావు

### వైస్ చైర్ పర్సన్ దంపతులకు మిత్రుల ఘన సన్మానం



గజ్వేల్ నియోజకవర్గం 22 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్గా బాధ్యతలు చేపట్టిన కళ్యాణ్ కర్ పద్మాబాయి, నర్సింగరావు దంపతులను ఆదివారం వారి మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు ఆశీస్సులతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు, ముఖ్యంగా 17వ వార్డు ఓటర్ల దీవెనలతో భారీ మెజారిటీతో గెలిచినందుకు వారు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో వైస్ చైర్ పర్సన్గా అవకాశం కల్పించిన మాజీ మంత్రి హరీష్ రావుకు వారు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా నిరంతరం పని చేస్తామని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేసిన వారు తెలంగాణ రాష్ట్రంలోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని ముందంజలో ఉంచే విధంగా పని చేస్తామన్నారు. ఈ సంతోషకరమైన సమయంలో తమను ప్రత్యేకంగా సన్మానించిన మిత్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అమరేందర్ రావు, వెంకట్ రెడ్డి, రవి సురేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## పద్మశాలి కౌన్సిలర్లను సన్మానించిన 26వ వార్డు అపర్ణ శివరాజు పాటిల్ లింగాయత్



సదాశివపేట ఫిబ్రవరి 22 నేటి శుభోదయ ప్రతినిధి : స్థానిక చేనేత సహకార సంఘం భవనం నందు నూతనంగా ఎన్నుకోబడిన పద్మశాలి కౌన్సిలర్లను సన్మానించడం జరిగింది. 26వ వార్డు అపర్ణ శివరాజు పాటిల్ లింగాయత్. పద్మశాలి కౌన్సిలర్లు ఒకటవ వార్డు న్యాలం అర్జున్ ఫణి కృష్ణ .నాగుల మానెమ్మ రాములు .వైద్యం ప్రియాంక పవన్ కుమార్ .బిట్ల నికిత ప్రేమ్ కుమార్. మరియు పద్మశాలి పెద్దలను పద్మశాలి సేవా సమాజం అధ్యక్షుడు మేకల జనార్దన్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతా ఆనంద్ కుమార్ మరియు పాతకేరి అధ్యక్షుడు చిల్వరి రవి కార్యదర్శి కొంగరి ప్రభు కోస్గి నర్సింలు. గొల్ల కేరి అధ్యక్షుడు గుజ్జరి ఆంజనేయులు కార్యదర్శి మధునాల నర్సింలు హాట్కరి పేట అధ్యక్షుడు అడ్డగట్ల మనోహర్ కార్యదర్శి ఎన్నం మల్లేశం లోపలి కోట అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ కార్యదర్శి విజయ్ కుమార్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం చికుర్తి అంబయ్య గాజుల కృష్ణ భీమనపల్లి నర్సింలు చిలువరి మల్లేష్ సోమశంకర్ మధునాల నర్సింహులు మేనేజర్ చిలువరి వెంకటేశం గోనె శంకర్ కృష్ణ నాగుల విజయకుమార్ సగం రాములు, శ్రీనివాస్ కోట రవీందర్ విశ్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు నిమ్మాయిల మల్లేశం చింతా జనార్ధన్ పద్మా మాణిక్యం వైద్యం శ్రీశైలం ప్రభాకర్ శ్రీనివాస్ మల్లేశం నర్సింలు, రుమాల కృష్ణ చింత ఆదర్శ కుమార్ నాగారం రాము పండాల జగన్నాథం చింతశేఖర్ నాగారం శివశంకర్ తదితర సభ్యులు హాజరై ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: గాండీవం న్యూస్ చిన్నంబావి మండలం ఫిబ్రవరి 22 : చిన్నంబావి మండలం లోని వెల్లటూరు గ్రామం లో గత వారం రోజుల క్రితం వెల్లటూరు గ్రామం లో మరణించిన మాజీ జడ్పీటీసీ పరమల్ల బాల కిష్టయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళు లర్పించారు . వారి కుటుంబానికి మనోదైరం కల్పిస్తూ, బాలకిష్టయ్య తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేయడం జరిగింది,అదే గ్రామానికి చెందిన ఆకుల నరసింహ గుండె పోటుతో మరణించగా వారి కుటుంబాన్నీ పరామర్శించడం జరిగింది,మరియు ఇటీవల మల్లీశ్వరి అనే మహిళ పంటపొలానికి పురుగు మందులు పిచికారి చేసిన తర్వాత ఎండ తీవ్రత వల్ల శ్వాస సంబంధితతొ ఇబ్బంది ఏర్పడి చనిపోయిందని తెలుసుకొని వారి కుటుంబాన్నీ పరామర్శించి వారి కుటుంబానికి మనోదైరం కల్పించడం జరిగింది. చిన్నమరూర్ గ్రామము లో యువకుడైన పింజరి బాలపీర్ గుండె పోటు తో మరణించాడు అని తెలుసుకొని బాలపీర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి మనోదైరం కల్పిస్తూ భరోసాను ఇవ్వడం జరిగింది. అలాగే వెల్లటూరు గ్రామం లో గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి మంత్రి జూపల్లి కృష్ణారావు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. మంత్రి చొరవతో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ద్వారా చిన్నంబావి మండలానికి 2 మోటర్ బైక్ లు.వీపనగండ్ల మండలానికి 2 మోటర్ బైక్ లు శాంక్షన్ కావడం జరిగింది,వాటిని మంత్రి చేతుల మీదుగా వికలాంగులైన లబ్దిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు. అధికారులు.వికలాంగులసంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటాం

### కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్



గజ్వేల్ నియోజకవర్గం 22 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ తెలిపారు. తనను విశ్వసించి ఆదరించిన వార్డు ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిల ఆశీర్వాదంతో, వార్డు ప్రజల పూర్తి మద్దతుతో తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో 15వ వార్డు ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే స్పందించి పరిష్కరించే దిశగా అహర్నిశలు పనిచేస్తానని, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని వారు స్పష్టం చేశారు. అనంతరం నక్క రాములు గౌడ్ మిత్రులు వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కృష్ణ, మహేందర్, బాబు, మహేష్, వీరేశం గుప్తా, శ్రవణ్ పాల్గొన్నారు.

## త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



సదాశివపేట ఫిబ్రవరి 22 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేటస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలుశ్రీకృష్ణ నగర్ కాలనీ లోని త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్రికెట్ పోటీలు ఆదివారం నిర్వహించడం జరిగింది, వాళ్లు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఆటలు జీవితంలో ఒక భాగం చేసుకోవాలనే ఉద్దేశంతో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయులు నియమించాలని కోరారు, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు క్రికెట్ బ్యాటును, వికెట్లను అందించడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆరో వార్డు స్థానిక బిఆర్ఎస్ నాయకుడు నాగుల విజయ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అనిల్, ఉషు కోచ్ ముజీబ్ ,మన్సూర్ , నిర్వాహకులు మహేష్, బన్నీ, రాజు ,నవీన్ ,వెంకట్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర జాతర ఘటనపై బీఎస్పీ ఆగ్రహం!

**చిన్నారి మరణానికి కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి**

**కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి మునిస్వామి డిమాండ్**



నేటి శుభోదయ గాండీవం న్యూస్ కొల్లాపూర్ ఫిబ్రవరి 22: నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర జాతరలో చోటుచేసుకున్న చిన్నారి మృతి ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని బీఎస్పీ కొల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ మునిస్వామి డిమాండ్ చేశారు.జాతరలో చిన్నారి ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్న మునిస్వామి, బాధ్యులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలో ఇంకా వేళ్లూనుకున్న మనువాద కుల వివక్ష భావజాలమే ఇలాంటి ఘటనలకు కారణమవుతోందని విమర్శించారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ పరిహారం ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. నిందితులను కాపాడేందుకు యత్నిస్తే పార్టీ తరఫున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు."బహుజనుల ప్రాణాలకు విలువ లేదా? చిన్నారి మృతికి కారణమైన వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేయాలి" అని మునిస్వామి అన్నారు.

## ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన




ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో ఉద్యానశాఖ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఐవి శ్రీనివాసరెడ్డి నీటి యాజమాన్యం గురించి మాట్లాడుతూ నీరు సమతుల్యం గా ఇచ్చిన తోటలలో




దిగుబడి పెరుగుతుంది అని తెలియజేశారు.అలాగే ఉద్యాన శాఖ తరుపున వచ్చే రాయితీలను వాడుకుంటూ తోటలలో ఫార్మ్ పాండ్ పెట్టడం వల్ల నీటి సద్వినియోగం జరుగుతుంది అని తెలిపారు. ఎరువులు వేసేటప్పుడు ఒకేసారి కాకుండా ఎక్కువ విడతలలో వేసుకున్న యెడల వినియోగం పెరిగి మొక్క పెరుగుదల బావుంటుందని తెలియజేశారు. వేసవి లో మొక్క చుట్టూ చాఫ్ చేసిన ఆకులను మల్చింగ్ లాగా వేసుకుంటే కలుపు మొక్కలు నివారణ తో పాటుగా నీటి వినియోగం బావుంటుంది అని తెలిపారు. అంతర పంటలు గురించి మాట్లాడుతూ మొదటి మూడు సంవత్సరాలు అంతర పంట వేసుకునే క్రమం లో మొక్క కొమ్మలు నరికి పైన కట్టివేయటం మంచి పద్ధతి కాదు అని మొక్కకి కావాల్సినంత గాలి వెలుతురు తగలటం చాలా ముఖ్యం అని తెలిపారు. పాత తోటలలో కోకో,




వక్క లాంటి మొక్కల పంపకం చేపట్టటం వల్ల ఆదాయం పెంచుకోవచ్చని ప్రస్తావించారు. వైరా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు ఫార్మ్ మెకనైజేషన్ ద్వారా వచ్చే సబ్సిడీ అవకాశాలు అందిపుచుకోవాలని ,అలాగే పశువుల ఎరువులు ఆయిల్ పామ్ తోటలలో వేసుకున్నప్పుడు తగినంత నీరు ఇవ్వాలని సూచించారు.అంతే కాక ఫెర్టిగేషన్ పద్ధతిలో ఎరువులు ఇవ్వటం వల్ల దిగుబడి గణనీయంగా పెంచుకోవచ్చని సూచించారు. సత్తుపల్లి ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఉద్యాన శాఖ పథకాలు వివరించారు. అలాగే సత్తుపల్లి వ్యయసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్ష చేయించుకోవాలని మట్టి ఆరోగ్యం చాలా కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సైంటిస్ట్ ఐవి శ్రీనివాసరెడ్డి, వైరా ఉద్యాన శాఖ అధికారి వేణు, సతుపల్లి వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, వెంసూర్ ఉద్యాన అధికారి శ్రావణి, విస్తరణ అధికారులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-22 నేటి శుభోదయ: పెద్ద పల్లి జిల్లాఅంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ లాగిశెట్టి సునీత- తిరుపతి దంపతుల కుమార్తె అఖిల- శ్రీనివాస్ దంపతుల నిశ్చితార్థ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కార్మిక నేత, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశికారి వధూవరులకు అక్షింతలు వేసి వారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా కౌశిక్ హరి మాట్లాడుతూ నూతన వధూవరులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, పిల్లాపాపలతో కలకాలం చల్లగా జీవించాలని అఖిల శ్రీనివాస్ దంపతులను ఆశీర్వదించడం జరిగింది అని తెలిపారు.ఈకార్యక్రమంలో కార్మిక నేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అర్షణపల్లి రాజు, గాలెంకి ప్రసాద్, మద్దికుంట శంకర్, సాగర్ ,భూ పెల్లి ప్రసాద్, రాజిరెడ్డి ,రాజేందర్ ,నరేష్, చుక్కయ్య ,ప్రశాంత్ గౌడ్ , బరు పట్టి తిరుపతి, హరి యువసేన యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు ఉదయం మురళీకృష్ణుడు



యాదాద్రి భువనగిరి జిల్లా6 బ్యూరో ఫిబ్రవరి 22 (నేటి శుభోదయ)శ్రీ కృష్ణాలంకారం దర్శనమిచ్చిన స్వామి వారు తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు యాదాద్రీశుడు. ఆలయ తిరువీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు.ఈ సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించార



## రెండు బైకులు ఢీ.. ఒకరి పరిస్థితి విషమం




చిన్నంబావి, ఫిబ్రవరి 21 వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని చిన్న మారూర్-- పెద్ద మారూర్ గ్రామాల మధ్య చిన్నమారు క్రాస్‌రోడ్ వద్ద శనివారం రెండు బైక్ లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పెంట్లవెల్లి మండలం గోప్లాపూర్ గ్రామానికి చెందిన గొల్ల రామచంద్రుడు (48) తీవ్రంగా గాయపడ్డాడు.ఏపీ 22 హెచ్ 9100 నంబర్ గల బైక్‌పై ప్రయాణిస్తున్న రామచంద్రుడికి తలకు బలమైన గాయాలు కావడంతో అతడి పరిస్థితి ప్రాణాపాయంగా ఉన్నట్లు సమాచారం. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న చిన్నంబావి మండల 108 అంబులెన్స్ సిబ్బంది, మెడికల్ టెక్నీషియన్ నరేందర్, పైలట్ రాఘవేంద్ర సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించి కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికు తరలించారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉండగా, పోలీసులు ఘటనపై విచారణ ప్రారంభించారు.

# సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోండి

**జీవితాన్ని ఆస్వాదించండి :**

**బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారత రాణి**




ఖమ్మం , నేటి శుభోదయ ::: విద్యార్థి దశ నుంచి సానుకూల దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని తద్వారా అన్ని సానుకూలంగా మారతాయని మనం ఏం కోరుకుంటామో అదే మన భవిష్యత్తు అని బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి హితవు పలికారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పి క్యాంపు నందుగల ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నడపబడుతున్న బాలుర వసతి గృహం నందు "ఒత్తిడి నిర్వహణ సంతోషకరమైన బాల్యం" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఎవరి జీవితము పూలపాన్పు కాదని కష్టతరమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ప్రయత్నం



చేస్తేనే విజయం యొక్క రుచిని ఆస్వాదిస్తారని అన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సజ్జన సాంగత్యం, సానుకూల దృక్పథంతో ఆలోచించడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చిన్న చిన్న విషయాలకి కృంగిపోవడము ఒత్తిడికి లోనవడము ఒంటరిని అనే భావనను వదిలివేయాలని, చదువుపై శ్రద్ధ ఆసక్తి , సాధన అనేది మన భవిష్యత్తు ను నిర్ణయిస్తాయని తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు సబ్జెక్టు పై పట్టు సాధించాలని చిన్నచిన్న విభాగాలుగా అంశాలను విభజించి చిత్రాల రూపంలో గుర్తుంచుకొని ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 10 అయినట్టుగా ఫోన్ చేసి సహాయం పొందాలని కోరారు బాలలకు సహాయకారిగా ఉండడానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ అపజయాలు ఎప్పుడూ మన భవిష్యత్తుకు కొలమానం కాదని కృంగిపోకుండా మరోసారి ప్రయత్నం లోపం లేకుండా శ్రద్ధ పెడితే విజయం చేతికందుతుంది అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు ఎక్కువగా ఆందోళనకు గురవుతున్నారని ఇది చాలా సాధారణ విషయమని దానిని అధిగమించాలంటే మనల్ని మనం తెలుసుకోవడం ఏకైక మార్గమని తెలిపారు. భావోద్వేగాలను అణిచివేయకుండా, నమ్మకమైన వ్యక్తులతో చర్చించడం ద్వారా లేదా మనసుకు నచ్చిన పని ఏదైనా ఆటలు ఆడడం డ్రాయింగ్ బుక్ రీడింగ్ ధ్యానం వంటివి అలవాటు చేసుకోవడం ద్వారా ఆందోళన తగ్గించుకోవచ్చని తెలిపారు. తమ సంస్థ ద్వారా నిరంతరం బాలలకు మానసిక ఒత్తిడి అధిగమించడానికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, వార్డెన్లు రుక్మారావు రమేష్ స్టాలిన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సంఘ సంస్కార్త శ్రీ సంత్ గురు రవి దాస్ మహారాజ్ 649 జయంతి వేడుకలు



సంగారెడ్డి ఫిబ్రవరి 22 నేటి శుభోదయ ప్రతినిధి : సమగర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణం లో ఘనంగా జరిగాయి ఇట్టి కార్యక్రమం లో అతిథులురాష్ట్ర యువజన సంఘాల సమితి అధ్యక్షులు డా. కూన వేణు గోపాల కృష్ణ, ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర. లు మాట్లాడు తు సంత్ గురు రవి దాస్ మహారాజ్ ఆధ్యాత్మిక బోధనలు, ఆయన సామాజిక వివక్ష పై ప్రజలకు తన రచనలు, కీర్తనలు, భజనలా ద్వారా చేసిన చైతన్యం భారత దేశ చరిత్రలో ఒక సామాజిక విప్లవం ల సాగిందని అన్నారు సంగారెడ్డి జిల్లా పట్టణం లోని సమగర మోచి కుల సంఘం భవనానికి, పేద లకు ఇండ్లు, స్వయం ఉపాధి రుణాల కోసం తూర్పు నిర్మలా జయప్రకాశ్ రెడ్డి స్థానిక మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ కుమార్ ల సహకారం తో సమగర మోచి కుల సంఘం సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తాం అని అన్నారు ఇట్టి కార్యక్రమం లో సమగర మోచి కుల సంఘంసంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మార్కుంది ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు కన్నెరి సీతారాం ఉపాధ్యక్షులు హెచ్ కిషన్ హెచ్ చిత్తానంద్ హెచ్ రాజు దుర్గారాజ్ చంద్రశేఖర్ శ్రీనివాస్ ఉమాశంకర్ మరియు తెలంగాణ రాష్ట్ర సమగర సంఘం వాయిస్ నాయకులు సంఘం సభ్యులు మహిళలు యువత,ఈ కార్యక్రమం పాల్గొని విజయవంతం చేశారు.

## సంగారెడ్డి పట్టణ పరిసర ప్రాంతాల్లో జరిగిన పలు వివాహ శుభకార్యాలు నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్



**సంగారెడ్డి ఫిబ్రవరి 22 నేటి శుభోదయ ప్రతినిధి : ఈ సందర్భంగా వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. అలాగే నూతన గృహప్రవేశం చేసిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఇంటిలో ఐశ్వర్యం, ఆనందం నెలకొనాలని అభిలషించారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.**

## జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ రామ్ తాళ్లూరి గారి ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు



మల్కాజిగిరి, ఫిబ్రవరి 22:**(నేటి శుభోదయ):** మేడ్చల్ నియోజక వర్గం దమ్మాయిగూడ డివిజన్‌లో సంపత్ నాయక్ గారు శివారెడ్డి గారిని పరిచయం చేపిస్తూ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. జనసేన పార్టీ ప్రధాన



కార్యదర్శి రామ్ తళ్ళూరి ఆధ్వర్యంలో స్థానిక యువ నాయకుడు బీరం సాంబ శివ రెడ్డి తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు పార్టీ కండువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామ్ తళ్ళూరి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావడం ఆనందకరమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులకు పార్టీ ఎప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. బీరం సాంబ శివ రెడ్డి లాంటి యువ నాయకుల చేరికతో దమ్మాయిగూడ డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు ఆర్.కే సాగర్ గారు, సంపత్ నాయక్ గారు, కత్తి సైదులు గారు, ఉప్పల్ నియజకవర్గం సర్వేశ్వర్ రావు గారు, సాయి కుమార్ గారు, రమేష్ గారు, వీరామహిళలు పద్మజ, అరుణా, లక్ష్మి తదితరులు పాల్గొని సాంబ శివ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత, స్థానిక ప్రజలు, అభిమానులు హాజరై ఉత్సాహభరిత వాతావరణం నెలకొల్పారు.

## ప్రియమైన మీడియా మిత్రులకు నమస్కారాలు.

**ఆఈరోజు వనపర్తి జిల్లాలో 108 అంబులెన్స్ సేవల డిస్ట్రిక్ట్ మేనేజర్‌గా డి. రత్నమయ్య గారు అదనపు బాధ్యతలు స్వీకరించారు.**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన వైద్య సహాయం అందించడంలో GVK EMRI నిర్వహిస్తున్న 108 మరియు 102 అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. సేవల నాణ్యతను మరింత మెరుగుపరచి, సమయానికి స్పందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు అత్యవసర సమయంలో 108 లేదా 102 నంబర్లకు కాల్ చేసి సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## కుల వివక్షతను అరికట్టాల్సిన ప్రభుత్వం దోషుల పక్షాన నిలబడడం సిగ్గుచేటు

**రెండు పసి కందును చంపిన దుండగులను అరెస్టు చేయాలి**

**రజక సంఘం నాయకులు ఉపసర్పంచ్ అక్కరాజు నాగరాజు**



గజ్వేల్ నియోజకవర్గం 22 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో రజక కుటుంబాన్ని గుడిలోకి రావద్దంటూ దాడి చేసిన ఘటనలో పసికందును చంపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని తిమ్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చి డెబ్బై తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి భారతదేశంలో కులవ్యక్షత కొనసాగుతోంది ఇప్పటికీ కులం దురాహంకారంతోటే రెండు నెలల పసికందును కాలితో చంపిన రెడ్డిలను అరెస్టు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డిల ప్రభుత్వమని స్పష్టం అవుతుందని అన్నారు గుడిలోకి రానివ్వకుండా అడ్డుకొని దాడి చేసిన వారి పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళితే పోలీసు యంత్రాంగం రెడ్డిల పక్షాన నిలబడి కంప్లైంట్ తీసుకోవడానికి నిరాకరించి అత్యా నేరం మోపకుండా చనిపోయిన తర్వాత కూడా అటెంప్ట్ మర్డర్ అని ఎఫ్ఆర్ లో నమోదు చేయడం పోలీసుల నిర్లక్ష్యం ధోరణి కనబడుతుంది అన్నారు ప్రభుత్వం స్పందించి ఈ ఘటనకు కారణమైన ప్రతి ఒక్కరిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## అమెరికాలో మహాభారతం నాటి త్రీడీ చిత్రం



మంథని, ఫిబ్రవరి-22 నేటి శుభోదయ: అమెరికాలోని ఫ్లోరిడా నగరంలో ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడే లేక్ వర్క్ బీచ్ స్ట్రీట్ పెయింటింగ్ ఫెస్టివల్ లో ఈసారి దాదాపు 850 మంది ఆర్టిస్టులు పాల్గొన్నారు. అందులో మన దేశం నుంచి కేవలం కృష్ణ మాత్రమే ఎంపిక చేసి ఆహ్వానించారు. 850 లో టాప్50 ఆర్టిస్టులలో కృష్ణ ని కూడా ఎంపిక చేసి, ఫీచర్డ్ ఆర్టిస్ట్ గా గౌరవించారు. 21, 22 తేదీలలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో కృష్ణ మొదటి రోజు మహాభారతంలోని మయసభ లో ప్రస్తావించబడిన మాయాకొలను ను చిత్రీకరించారు. ఈమధ్య ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రసిద్ధి చెందుతున్న ఈ త్రీడీ ఆర్ట్ మన మహాభారతం లోనిదేనని,



అందుకే ఈ మాయకొలనుని చిత్రీకరించానని కృష్ణ తెలిపారు. ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అనే విషయాన్ని తను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ, దేశగొప్పదనాన్ని విదేశాల్లో చాటడం తనకు గర్వంగా ఉంటుందని తెలిపారు. కృష్ణ వేసిన త్రీడి ఆర్ట్ చూసి, అమెరికా వాళ్ళు చాలా ఆశ్చర్యపోయారు. తనను ఆహ్వానించిన ఈవెంట్ ఆర్గనైజర్స్ సుజానే, షరాన్ లకి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ది ఆర్టిస్ట్ ఫ్రమ్ భారత్, ది ఆర్ట్ ఫ్రమ్ మహాభారత్ అని అమెరికా మీడియా అభిప్రాయపడింది. ఈ మంగళవారం ఫ్లోరిడా లోని కల్చరల్ కౌన్సిల్ లో కృష్ణ త్రీడి చిత్రాలు ప్రదర్శించే అవకాశం ఉంది.

## అష్టలక్ష్మి దేవాలయ చైర్మన్ దంపతులకు యాదగిరిగుట్ట స్వామివారి ప్రసాదంతో సత్కారం



యాదగిరిగుట్ట 22 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సుప్రసిద్ధ అష్టలక్ష్మి దేవాలయ చైర్మన్ యాద అశోక్ గుప్త - సుమిత్ర దంపతుల కుమారుడి వివాహ వేడుకలను పురస్కరించుకుని, వారికి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు అందాయి. కుమారుడి కళ్యాణోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం నుండి తీసుకువచ్చిన స్వామివారి ప్రత్యేక ప్రసాదాన్ని అశోక్ గుప్త దంపతులకు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని సేవలో తరిస్తున్న అశోక్ గుప్త కుటుంబానికి నరసింహస్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సత్కార కార్యక్రమంలో అష్టలక్ష్మి దేవాలయ కమిటీ సభ్యులు లింకలపల్లి శ్రీనివాస్ గుప్తా మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## లాభదాయకంగా ఆయిల్ పామ్ సాగు




ఖమ్మం, వేంసూరు, నేటి శుభోదయ ::: లాభదాయకంగా ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వేంసూరు మండలం యెర్రగుంటపాడు గ్రామంలో గడ్డం రామకృష్ణారెడ్డి తోటలో ఉద్యానశాఖ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఐవి శ్రీనివాసరెడ్డి నీటి యాజమాన్యం గురించి మాట్లాడుతూ నీరు సమతుల్యం గా ఇచ్చిన తోటలలో దిగుబడి పెరుగుతుంది అని తెలియజేశారు.అదే విధంగా ఎరువుల వాడకం గురించి వివరించారు. ఎరువులు వేసేటప్పుడు ఒకేసారి కాకుండా ఎక్కువ విడతలలో వేసుకున్న యెడల వినియోగం పెరిగి మొక్క పెరుగుదల బావుంటుందని తెలియజేశారు.వేసవి లో మొక్క చుట్టూ చాఫ్ చేసిన ఆకులను మల్చింగ్ లాగా వేసుకుంటే కలుపు మొక్కలు నివారణ తో పాటుగా నీటి వినియోగం బావుంటుంది అని తెలిపారు. అంతరపంటలు గురించి మాట్లాడుతూ మొదటి మూడు సంవత్సరాలు అంతర పంట వేసుకునే క్రమం లో మొక్క కొమ్మలు నరికి పైన కట్టివేయటం మంచి పద్ధతి కాదు అని మొక్కకి కావాల్సినంత గాలి వెలుతురు తగలటం చాలా ముఖ్యం అని తెలిపారు.అంతే కాక పాత తోటలలో కోకో మరియు వక్క లాంటి మొక్కల పంపకం చేపట్టటం వల్ల ఆదాయం పెంచుకోవచ్చని ప్రస్తావించారు. వైరా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు ఫార్మ్ మెకనైజేషన్ ద్వారా వచ్చే సబ్సిడీ అవకాశాలు అందిపుచుకోవాలని ,అలాగే పశువుల ఎరువులు ఆయిల్ పామ్ తోటలలో వేసుకున్నప్పుడు తగినంత నీరు ఇవ్వాలని సూచించారు.అంతే కాక ఫెర్టిగేషన్ పద్ధతిలో ఎరువులు ఇవ్వటం వల్ల దిగుబడి గణనీయంగా పెంచుకోవచ్చని సూచించారు. సత్తుపల్లి ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఉద్యాన శాఖ పథకాలు వివరించారు. అలాగే వేంసూర్ వ్యయసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్ష చేయించుకోవాలని మట్టి ఆరోగ్యం చాలా కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో సైంటిస్ట్ ఐవి శ్రీనివాసరెడ్డి, వైరా ఉద్యాన శాఖ అధికారి వేణు, వెంసూరు వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, వెంసూర్ ఉద్యాన అధికారి శ్రావణి, విస్తరణ అధికారులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశనికి హాజరైన ఎమ్మెల్యే

### పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి కుమారుడు అమర్నాథ్ రెడ్డి గృహప్రవేశం



తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి కుమారుడు అమర్నాథ్ రెడ్డి దివ్యభారతి దంపతుల బి.యన్. రెడ్డి హైదరాబాదులో నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి. నూతన గృహప్రవేశ దంపతులుఅమర్నాథ్ రెడ్డి, దివ్యభారతి దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాల్ రెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులను అదుకోవాలి

### మంత్రి పొంగులేటి కి సందీప్ వినతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్ హెచ్ ఎం జేఏసీ ఖమ్మం జిల్లా పక్షాన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల యొక్క ప్రధాన సమస్య రెగ్యులరేషన్ పై వినతి పత్రం అందించడం జరిగింది. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి క్యాబినెట్ సమావేశంలో చర్చించి బడ్జెట్ పై పూర్తి సమాచారం తీసుకుని రెగ్యులరైజేషన్ కి అవకాశం కల్పిస్తామని పూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ఎన్ సందీప్, జిల్లా కోఆర్డినేటర్ సురేష్, డాక్టర్ దొడ్డ మాధవి, శ్రావణ్, డాక్టర్ వెంకట్ లాల్, హరీష్, రాంప్రసాద్, విజయ్ కుమారి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతల యువసేన ఆధ్వర్యంలో చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుక



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (నేటి శుభోదయ )బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు చింతల యువసేన మరియు వారి అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేసి అనంతరం రాయగిరిలోని సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతల వెంకటేశ్వర రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, శ్రీ యాదాద్రి లక్ష్మీనృసింహ స్వామి వారి ఆశీస్సులతో భవిష్యత్తులో వారు ఎన్నో అత్యున్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వలపు విజయ్, దండబోయిన బలరాజ్ యాదవ్, గాజుల నవీన్, పల్లెపాటి రవికుమార్, ఎలిమినేటి మహేంద్ర రెడ్డి, దోషపాటి హరీష్, కూదే శ్రీశైలం, మోతే మనోహర్, నాగారం నరేష్ మరియు చింతల యువసేన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ లో ముదిరాజ్ కమ్యూనిటీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ప్రారంభించిన రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి వాకిలి శ్రీహరి



రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(నేటి శుభోదయ):బీసీల్లో మార్పు మొదలైంది,కమ్యూనిటీ భవనాలు బీసీల ఐక్యతకు దోహదపడతాయి. విద్యా,ఉద్యోగ రంగాల్లో బీసీలకు న్యాయం జరుగాలంటే అందుకోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అవసరం అని తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఉద్ఘాటించారు.ఆదివారం శంషాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మెరుగు సురేష్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సిద్ధాంతి గ్రామంలో ముదిరాజ్ భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్,రాజేంద్రనగర్ ఎమ్మెల్యేలు టి ప్రకాష్ గౌడ్,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎంపీలు ఈటెల



రాజేందర్ ముదిరాజ్,చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్ ఇన్చార్జి కార్తిక్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..42 శాతం రిజర్వేషన్లు అమలుకోసం పోరాడాలన్నారు.బీసీలను ఒకే గొడుగు కిందకు తీసుకు వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.బీసీలను ఒకే గొడుగు కిందకు తీసుకు వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది.నియోజకవర్గాల వారీగా బీసీ భవనాల నిర్మాణానికి ఒక విధానం తీసుకొంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో 90కి పైగా ఉన్న బీసీ కులాలు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు.వెనుకబడిన కులాల జీవిత ప్రమాణాలు,బతుకులు మారడం కోసం కమ్యూనిటీ భవనాలు దోహద పడాలన్నారు.ఈసారి బడ్జెట్ లో భవనాల నిర్మాణం కోసం అధిక నిధులు కేటాయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా అని తెలిపారు.కోకాపేటలో నిర్మించనున్న ముదిరాజ్ భవనం నిర్మాణానికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతా అని అన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ముదిరాజ్,టీపీసీసీ సభ్యులు ముద్ద గోని వేణు గౌడ్,అందే బాబయ్య ముదిరాజ్,డిఎల్ పాండు ముదిరాజ్,బైరమోని మల్లేష్ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్ ముదిరాజ్,మాజీ జెడ్పిటిసి శంషాబాద్ తన్వి రాజు ముదిరాజ్,శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్,శంషాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు టౌన్ అధ్యక్షులు సంజయ్ యాదవ్,శంషాబాద్ మాజీ సర్పంచ్లు ఆర్ గణేష్ గుప్తా,రాచమల్ల సిద్దేశ్వర,సీనియర్ నాయకులు జలపల్లి నరేందర్,చంద్ర రెడ్డి,మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్,కొత్తూరు కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్,పాలమకుల్ సర్పంచ్ కోటేష్ గౌడ్,మదనపల్లి సర్పంచ్ మౌనిక ఆంజనేయులు ముదిరాజ్,నాగారం సర్పంచ్ లింగ ముదిరాజ్,నాగర్ కుంట సర్పంచ్ మల్లేష్ ముదిరాజ్,కొందుర్గు మాజీ సర్పంచ్ యాదయ్య ముదిరాజ్,సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ వైఎస్ ముదిరాజ్,వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు మెంబర్లు,వివిధ కుల సంఘాల అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు,సిద్ధాంతి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్,ఉపాధ్యక్షులు చేరుకోని శంకర్ ముదిరాజ్,పల్లెమన్ సిద్దేశ్వర్ ముదిరాజ్,ఎల్లయ్య ముదిరాజ్,కుమార్ ముదిరాజ్,బొబ్బిలి శేఖర్, మెరుగు కన్నయ్య,పల్లెమోన్ యాదగిరి,



బండి రమేష్,ఉమామహేశ్వర్, హనుమంత్,లోకేష్,పిట్టల సుధాకర్, పల్లెమోని హరినాథ్ ముదిరాజ్,కొంకరి రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ కళాశాలలకు కొత్త కష్టాలు

- ఫీజు రియంబర్స్మెంట్ డైరెక్టుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్లో పడడంతో కాలేజీ ఫీజు చెల్లింపుల్లో అవరోధాలు
- బ్యాంకు ఖాతాకు చేరిన సొమ్మును సొంతానికి వాడుకుంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు
- విద్యార్థుల బ్యాంకు ఈఎంఐ లకు ఫీజు రియంబర్స్మెంట్ పైకాన్ని కట్ చేస్తున్న బ్యాంకులు
- ఫీజులు విద్యార్థులు ఇవ్వకపోవడంతో మేనేజ్మెంట్స్ పరేషాన్
- పైగా సర్టిఫికెట్ల కోసం పైరవీలతో మేనేజ్మెంట్స్ పై ఒత్తిడి
- జాయింట్ ఎకౌంట్లో ఫీజు రీయంబర్స్మెంట్ వేస్తే అనర్థాలకు అడ్డుకట్ట
- ఏపీలో డైరెక్ట్ స్టూడెంట్స్ పద్ధతికి స్వస్తి పలికి పాత పద్ధతి అమలు
- తెలంగాణలో జాయింట్ అకౌంట్ సరైన మార్గం అంటున్న కళాశాలల యాజమాన్యాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: గత మూడు సంవత్సరాలుగా ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు పీకల్లోతూ అప్పుల ఊబిలో కూరుకొని పోయాయి. కళాశాలలను నిర్వహించడం పెద్ద సవాలుగా మారింది. కళాశాలల సిబ్బందికి జీతభత్యాలు చెల్లించడానికి, విద్యా వనరులు కల్పించడానికి, కాలేజీ బస్సుల నిర్వహణకు , అద్దె భవనాల రెంట్ చెల్లించడానికి నెల నెలా ఏదో ఒక రూపంలో అప్పులు చేసి కళాశాలల నిర్వహణను యాజమాన్యాలు నెట్టుకొస్తున్నాయి. మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ను చెల్లించాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఉద్యమాలను తీవ్రతరం చేశాయి. చివరకు బీటెక్ కళాశాలలో యాజమాన్యాలు గత్యంతరం లేక బీటెక్ కళాశాలలకు తాళాలు వేసి ఉద్యమబాట పట్టాయి. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రజా ప్రభుత్వం విడతల వారీగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించేందుకు అంగీకరించాయి. దీనిలో భాగంగా ఫీజు రియంబర్స్మెంట్ను విడతల వారీగా విడుదల చేస్తూ వచ్చాయి. అయితే ప్రభుత్వం ఇక్కడ ఒక మెలిక పెట్టింది. ఫీజు రియంబర్స్మెంట్ పైకాన్ని కళాశాలల మేనేజ్మెంట్ కు కాకుండా విద్యార్థుల బ్యాంకు ఖాతాలోకి నేరుగా వేస్తామని చెప్పడంతో బీటెక్ కళాశాల మేనేజ్మెంట్స్ కు కొత్త కష్టాలు వచ్చి పడ్డాయి. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థుల బ్యాంకు ఖాతాలోకే నేరుగా ఫీజు రియంబర్స్మెంట్ ను విడతల వారీగా విడుదల చేస్తున్నది. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం మూడు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కళాశాలల యాజమాన్యాలకు కొత్త కష్టాలు పరేషాన్ కు గురి చేస్తున్నాయి.

### ఫీజు రియంబర్స్మెంట్ పైకాన్ని సొంతానికి వాడుకుంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ఫీజు రియంబర్స్మెంట్ పైకాన్ని విద్యార్థుల బ్యాంక్ ఖాతాలోకి నేరుగా వేయడం కళాశాలల మేనేజ్మెంట్స్ కు శాపంగా మారింది. తమ అకౌంట్లోకి పడిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విద్యార్థులు కళాశాలలలో చెల్లించకుండా ఆ పైకాన్ని సొంత ఖర్చులకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపయోగిస్తున్నారు. విద్యార్థులు ఇతర అవసరాలకు వాడుకున్న పైకాన్ని బ్యాంకు లోన్ ఈఎంఐ ల ద్వారా చెల్లించస్తున్న క్రమంలో ఫీజు రియంబర్స్మెంట్ పైకం బ్యాంక్ అకౌంట్లో పడుతుండడంతో బ్యాంకు వారు ఈఎంఐ బకాయిలు కింద వెంటనే కట్ చేస్తున్నారు.

### దీంతో కళాశాలల యాజమాన్యాల కష్టాలు మళ్లీ మొదటికి వచ్చాయి.

మూడు సంవత్సరాలుగా ఎదురుచూసిన ఫీజు రేయింబర్స్మెంట్ బకాయిలు విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో పడడం, ఆ విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ను కళాశాలలకు చెల్లించకపోవడంతో కళాశాలల నిర్వహణ పెనుభారం గా మారింది. ఫీజు రియంబర్స్మెంట్ ను సొంతానికి వాడుకుంటూ ఫీజులు అడిగితే కళాశాలలో ఏవో కబుర్లు చెప్పడం విద్యార్థులకు పరిపాటిగా మారింది. మూడు సంవత్సరాల ఎదురుచూపులకు కళాశాల మేనేజ్మెంట్ కు తీవ్ర నిరాశ ఎదురయింది. ఫీజు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేసినప్పుడు విద్యార్థులు రాజకీయ నాయకులతో , అధికారులతో పైరవీలు చేస్తున్నారు. పైగా కోర్స్ అయిపోయిన తర్వాత సర్టిఫికెట్లు ఇవ్వాలంటూ ఫీజు చెల్లించకుండానే పైరవీలతో కాలం గడుపుతున్నారే తప్ప తమ బ్యాంకు ఖాతాలో పడిన ఫీజు రీయింబర్స్మెంట్ను కళాశాలలకు చెల్లించడానికి ముందుకు రావడం లేదు. దీంతో కళాశాలల యాజమాన్యాల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా మారింది.

### మేనేజ్మెంట్ స్టూడెంట్ జాయింట్ అకౌంట్ లో రియంబర్స్మెంట్ ఫీజు వేయాలి

ఫీజు రియంబర్స్మెంట్ పైకం డైరెక్ట్ గా విద్యార్థుల బ్యాంకు ఖాతాలోకి రావడంతో ఆ పైకాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సొంత ఖర్చులకు వాడుకోవడంతో కళాశాలల ఫీజుల విషయం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా మారింది. ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థులు ఖచ్చితంగా కళాశాలకు చెల్లించడానికి మేనేజ్మెంట్ విద్యార్థుల జాయింట్ బ్యాంకు అకౌంట్ లో చేసినప్పుడు ఆ పైకం విద్యార్థుల చదువులకు సక్రమంగా వినియోగించినట్లు అవుతుంది. ప్రభుత్వం శాస్త్రీయంగా ఆలోచించి విద్యార్థుల చదువులు సక్రమంగా ఎటువంటి ఆటంకం లేకుండా ముందుకు సాగడానికి జాయింట్ అకౌంట్ ప్రత్యామ్నాయంగా కనిపిస్తుంది. ప్రభుత్వం సీరియస్ గా ఈ అంశంపై ఆలోచించి సరైన నిర్ణయం తీసుకున్నప్పుడు అటు కళాశాలలకు, ఇటు విద్యార్థులకు రెండు వైపులా ప్రయోజనం చేకూరుతుంది. ఆంధ్రప్రదేశ్లో గతంలో ఫీజు రీయంబర్స్మెంట్ పైకాన్ని డైరెక్ట్ గా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోకి వేసినప్పుడు ఆ పైకాన్ని విద్యార్థులు సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకోవడంతో కళాశాలలకు ఫీజులు రాకపోవడం శాపంగా మారడం, బీటెక్ కళాశాలలు మూతపడే దుస్థితికి దిగజారడం జరిగింది. దీంతో ప్రస్తుత ఏపీ ప్రభుత్వం శాస్త్రీయంగా ఆలోచించి మళ్లీ పాత పద్ధతిలోనే కళాశాల మేనేజ్మెంట్ ఖాతాలోనే ఫీజు రియంబర్స్మెంట్ పైకాన్ని పంపిస్తుండడం జరుగుతున్నది.మన తెలంగాణలో కళాశాలల పరిస్థితులు దిగజారకుండా ఉండాలంటే ప్రభుత్వం జాయింట్ ఎకౌంటు పద్ధతిలో ఫీజు రీయింబర్స్మెంట్ పైకాన్ని ఏస్తే కళాశాలల మనుగడ నిరాటంకంగా కొనసాగుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## వెంకటాపూర్ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం సర్పంచ్

### వాహనదారుల సౌకర్యార్థం, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లు, ముళ్ల పొదలు తొలగింపు

### వెంకటాపూర్ సర్పంచ్ బుజ్జూరు పుష్పమ్మ అంజన్ రెడ్డి



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ బుజ్జూరు పుష్పమ్మ అంజన్ రెడ్డి గ్రామ అభివృద్ధిలో భాగంగా గత రెండు రోజులుగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మరియు వాహనదారుల సౌకర్యార్థం, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లు, ముళ్ల పొదలను జేసీబీ సాయంతో తొలగిస్తున్నారు.ఈ చర్యలు ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడానికి, ప్రమాదకరమైన మలుపుల వద్ద సురక్షిత ప్రయాణానికి దోహదపడతాయి.గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజల యొక్క విజ్ఞప్తి మేరకు సర్పంచ్ బుజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి వెంకటాపూర్ గ్రామపంచాయతీ నుండి జగబోయినపల్లి గేటు వరకు మరియు లక్ష్మీనారాయణ స్వామి గుడి నుండి అంతారం శివారు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించడం జరిగింది.అదేవిధంగా రోడ్డుపై ఏర్పడినటువంటి భారీ గుంతల మూలంగా రవాణా ఇబ్బందిగా మారింది. కాబట్టి వాటిని మట్టితో పూడ్చడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సొంత ఇంటి కల సాకారం చేసుకున్న

### సోంపొంగు అనిల్ దంపతులు

### స్వయంకృషితో ఎదగాలనే సంకల్పంతో ముందడుగు వేయాలి

### పలు శుభకార్య వేడుకలలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ



బోనకల్ :: **(నేటి శుభోదయ):** బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో నివసిస్తున్న సోంపొంగు వెంకటేశ్వర్లు--పద్మావతి దంపతుల చిన్న కుమారుడు అనిల్ తన భార్య త్రివేణితో కలిసి స్వంత ఇంటి కలను సాకారం చేసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చే ఇల్లు కోసం ఎదురుచూడకుండా స్వయంగా కష్టపడి, పట్టుదలతో నూతన గృహాన్ని నిర్మించుకోవడం గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నారు. నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భానోత్ జ్యోతి కొండను ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా హాజరైన బానోత్ జ్యోతి కొండ మాట్లాడుతూ..."తమ శ్రమతో స్వంత ఇంటిని నిర్మించుకోవడం ఎంతో ఆనందదాయకమని , స్వయంకృషితో ఎదగాలనే సంకల్పంతో ముందడుగు వేయాలని వారిని అభినందించారు. ఈ సందర్భంగా అనిల్--త్రివేణి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలోని అమ్మ డీజే వారి కుటుంబంలో శుభకార్యంనికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పర శీను, అంతోటి సునీత, అంతోటి రవి ప్రసాద్, టీఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి తెల్లూరి రమేష్, విష్ణమ్మ దంపతులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## చిత్రపురి కాలనీలో రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపన,నూతన గుడి ప్రారంభోత్సవనికి మణికొండ మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి





రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22(నేటి శుభోదయ):కోదండ రాముడిని కొలిస్తే కొంగుబంగారంగా సిరిలులోలికే సిరిసంపదలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించడం జరుగుతుందని మణికొండ మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మణికొండ డివిజన్లోని చిత్రపురి కాలనీలో రామాలయంలోవిగ్రహప్రతిష్టాపన,నూతన గుడి ప్రారంభోత్సవనికి మణికొండ మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమనికి విచ్చేసి సి బీరప్ప,రాజేష్,రవి కాంత్ రెడ్డిలు ఆ భగవంతుని ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు.

## జీవనశైలి మార్పులతోనే గుండెజబ్బులకు చెక్

### గుండె ఆరోగ్యంపై అవగాహన సదస్సులో డాక్టర్. నక్క శ్రీకాంత్ స్పష్టం



మంచిర్యాల ఫిబ్రవరి 22, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో : మారుతున్న జీవనశైలి కారణంగా గుండె సంబంధిత వ్యాధులు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డా. నక్క శ్రీకాంత్ సూచించారు. సికింద్రాబాద్లోని యశోద హాస్పిటల్లో సేవలందిస్తున్న ఆయన, శనివారం మంచిర్యాల పట్టణంలోని నార్త్ ఇన్ హోటల్లో నిర్వహించిన గుండె ఆరోగ్య అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గుండెకు వచ్చే వివిధ రకాల వ్యాధులు, వాటి లక్షణాలు, ప్రమాద కారకాలు, నివారణ మార్గాలపై సవివరంగా వివరించారు. సరైన ఆహార నియమాలు పాటించడం, నిత్య వ్యాయామం చేయడం, పొగతాగడం--మద్యం పూర్తిగా దూరంగా ఉంచడం, మానసిక ఒత్తిడిని నియంత్రించడం వంటి జీవనశైలి మార్పులతో గుండెజబ్బులను చాలా వరకు నివారించవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సమయానికి చికిత్స పొందవచ్చని సూచించారు. అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నియంత్రణలో ఉంచుకోవాలని చెప్పారు. అలాగే, మంచిర్యాల ప్రజల సౌకర్యార్థం ఇకపై ప్రతి నెల మొదటి శనివారం, మూడవ శనివారం రోజుల్లో మెడిలైఫ్ హాస్పిటల్లో గుండె సంబంధిత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా, యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ బ్రాంచిలో సంవత్సరంలో 365 రోజులు, 24/7 ఇంటర్వెన్షన్ కార్డియాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుండె ఆరోగ్యంపై ఇలాంటి అవగాహన సదస్సులు ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాయని, ఆరోగ్యకర జీవనశైలికి మార్గనిర్దేశం చేస్తాయని కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు సూచించారు.

## బోనకల్ ఎస్సీ గురుకుల లో సంఘటన పై ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు

### ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ అరా....



బోనకల్ :: **(నేటి శుభోదయ):** బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థిని కళాశాల భవనం పై నుండి దూకి న సంఘటనను తెలుసుకొని... ఆదివారం ఆయన స్థానిక మండల ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి గురుకుల కళాశాల సందర్శించి తోటి విద్యార్థులను గాయపడిన విద్యార్థిని సంఘటన వివరాలను అడిగి తెలుసుకుని అనంతరం సంఘటనపై కళాశాల ప్రిన్సిపల్ పద్మావతిని సంఘటన వివరాలు మరియు విద్యార్థినికి అందుతున్న వైద్య గురించి అడిగి తెలుసుకుని... ఆ విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించవలసిందిగా.. విద్యార్థిని పూర్తిగా కోలుకొనే అంతవరకు కళాశాల ప్రిన్సిపాల్ మరియు టీచర్లు పూర్తి బాధ్యత వహించాలని కోరారు.. తన వెంట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగలి మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి మరీ కరణం మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు గద్దల రవీంద్ర మాదిగ ,మంద వినోద్ పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ట





ఏన్కూర్, (నేటి శుభోదయ):: ఏన్కూర్ మండల పరిధిలోని బురద రాఘవాపురం గ్రామానికి చెందిన నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఆదివారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అత్యంత వైభవంగా వేదమంత్రోచ్ఛారణ నడుమన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా రామనామ స్మరణతో మారుమోగింది. అర్చకులు నిర్ణయించిన ముహూర్తానికి విగ్రహ ప్రతిష్ట కలశ స్థాపన నిర్వహించారు. అనంతరం అన్నదానం తీర్థ ప్రసాదాలు అందజేశారు . పోలీస్ శాఖ భద్రత ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ ను నియంత్రించారు. బురద రాఘవపురం గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఘనంగా ఏర్పాట్లు చేశారు.



# దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక హెచ్చరిక



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశంలో డిజిటల్ మోసాలు పెరిగిపోతున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణ కంటే డిజిటల్ మోసాలను కట్టడి చేయటం పోలీసులకు పెద్ద కష్టంగా మారింది. ప్రజలలో అవగాహన కల్పిస్తున్నా సరే ఎక్కడో ఒక చోట ప్రజలు మోసపోతూనే ఉన్నారు. ఈ క్రమంలో తాజాగా నేడు మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ డిజిటల్ మోసాలపైన ప్రజలను అప్రమత్తం చేశారు.

### డిజిటల్ అరెస్ట్ పై ప్రధాని మోదీ వ్యాఖ్యలు

ప్రధానమంత్రి మన్ కి బాత్ కార్యక్రమంలో డిజిటల్ అరెస్ట్ గురించి మరోసారి ప్రస్తావించారు. డిజిటల్ అరెస్ట్, డిజిటల్ మోసాలపై సమాజంలో ఇప్పటికే చాలా అవగాహన వచ్చిందన్నారు. అయితే ఇటువంటి సంఘటనలు ఇప్పటికీ మన చుట్టూ జరుగుతున్నాయన్నారు. ఇవి క్షమించరానివని, డిజిటల్ అరెస్టుకు, ఆర్థిక మోసానికి అమాయకులు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా, అవగాహనతో ఉండటం చాలా ముఖ్యమన్నారు.

### కేవైసీ పట్ల అప్రమత్తంగా ఉండాలన్న ప్రధాని మోదీ

బ్యాంకు లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, కేవైసీ- నో యువర్ కస్టమర్- పట్ల అప్రమత్తత అత్యంత ముఖ్యమైన అంశమని ప్రధాన మంత్రి మోదీ తెలిపారు. ఈ ప్రక్రియ అందరికీ తెలిసినప్పటికీ అప్రమత్తంగా ఉండాలన్నారు. మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాన్నారు. బ్యాంక్ ఖాతా సురక్షితంగా ఉండేలా బ్యాంకులు ఎప్పటికప్పుడు తిరిగి- కేవైసీ నిర్వహిస్తాయన్నారు.

### కేవైసీ పేరుతో సైబర్ మోసాలు, జాగ్రత్త

ఇదే అవకాశంగా నేరస్థులు నకిలీ కాల్స్ చేస్తారని, ఎస్ ఎం ఎస్, లింకులను పంపుతారని, అలాంటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మీకు వచ్చే మెసేజ్ లను నమ్మొద్దని, అనుమానం ఉంటే నేరుగా బ్యాంకుకే వెళ్లి నిర్ధారించుకోవాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సందేశాన్ని గమనించి, కేవైసీని నవీకరించుకోవాలన్నారు. కేవలం బ్యాంక్ యాప్స్ లేదా బ్రాంచ్‌ల ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

### పాస్ వర్డ్స్ తరచూ మారుస్తూ జాగ్రత్తగా ఉండాలి

ఒకే పాస్ వర్డ్ చాలా కాలం పాటు ఉంచకుండా పాస్‌వర్డ్‌లు తరచూ మారుస్తూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలలో అప్రమత్తతే అన్నిటి కన్నా ముఖ్యమని, కనుక ప్రజలు డిజిటల్ మోసాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అప్రమత్తంగా లేకుంటే మీ కష్టార్జితం సైబర్ నేరగాళ్ళ పాలు అయ్యే ప్రమాదం ఉంటుందని ప్రధాని మోడీ హెచ్చరించారు.

# ఫోటోల రగడ.. ప్రోటోకాల్ పంచాయతీ!

### షాద్‌నగర్ రాజకీయాల్లో ముదురుతున్న 'వార్'

### వరుస ఘటనలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న అధికారులు..

### సర్పంచ్‌లు వర్సెస్ ఎమ్మెల్యేగా మారిన పరిస్థితి

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 22 : షాద్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కంటే 'ప్రోటోకాల్' వివాదాలే ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఒక పక్క అధికార పార్టీ ఎమ్మెల్యే, మరోపక్క ప్రతిపక్ష పార్టీలకు చెందిన సర్పంచ్‌ల మధ్య సాగుతున్న ఈ 'ఫోటో కాల్' రగడ.. నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త చిచ్చు రాజేస్తోంది. అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, భూమి పూజల సందర్భంగా జరుగుతున్న ఈ అంతర్గత లొల్లి పతాక స్థాయికి చేరుకుంటోంది.



### మొగిలిగిద్ద నుంచి కాసులబాదు వరకు.. అదే తీరు!

గత కొద్ది రోజులుగా నియోజకవర్గంలో జరుగుతున్న వరుస సంఘటనలు ఈ వివాదానికి ఆజ్యం పోస్తున్నాయి. మొన్నటికి మొన్న మొగిలిగిద్దలో డిప్యూటీ సీఎం పాల్గొన్న అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని రగడ మొదలైంది. అ వెంటనే విషయం బయటకు పొక్కడంతో తేరుకున్న అధికారులు మళ్ళీ బ్యానర్లను మార్చి వేశారు. ఆ వేడి చల్లారకముందే, నేడు కాసులబాదులో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలోనూ అదే సీన్ రిపీట్ అయ్యింది. ఎమ్మెల్యే పర్యటనల్లో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, కనీసం ఫోటోల్లో కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు చోటు దక్కకుండా చేస్తున్నారని సర్పంచ్‌లు బహిరంగంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల తీరుపై విమర్శల జడివాన

ఈ ప్రోటోకాల్ పంచాయతీకి అధికారుల అత్యుత్సాహమే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారిక కార్యక్రమాల నిర్వహణలో స్థానిక సర్పంచ్‌లను, ఇతర ప్రజాప్రతినిధులను సమన్వయం చేయడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. "అధికారుల తీరుతోనే ఈ చిన్న గొడవలు పెద్దవిగా మారుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరిగే పనుల వద్ద ఫోటోల కోసం పాకులాడటం కాకుండా, ప్రోటోకాల్ నిబంధనలను పక్కాగా అమలు చేస్తే ఇలాంటి ఇబ్బందులు తలెత్తవు" అని పలువురు అభిప్రాయపడుతున్నారు. గడిచిన రెండు ఏళ్ల కాలంలో సర్పంచులు లేకపోవడంతో అభివృద్ధి పనుల కార్యక్రమాలు ఎలా చేసిన నడిచింది కానీ ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగి అధికార ప్రతిపక్ష పార్టీలు సర్పంచ్ పదవీలు దక్కించుకున్నారు. అయితే ఇక్కడ అధికార పార్టీ సర్పంచులు ఉన్న గ్రామాల్లో ఎలాంటి పంచాయతీ లేకున్న ప్రతిపక్ష పార్టీ సర్పంచులు ఉన్న దగ్గర మాత్రం అసలు కథ మొదలు అవుతుంది.

### మాటల్లో 'అభివృద్ధి'.. చేతల్లో 'రాజకీయం'!

ఎన్నికల సమయంలోనే రాజకీయం ఉండాలని, గెలిచిన తర్వాత పార్టీలకు అతీతంగా అందరం కలిసి అభివృద్ధి కోసం పనిచేద్దామని నేతలు వేదికలపై గొప్పగా చెబుతుంటారు. కానీ, వాస్తవానికి వచ్చేసరికి ఫోటోల్లో కనిపించడం కోసం, క్రెడిట్ కొట్టేయడం కోసం ఒకరినొకరు నెట్టేసుకునే స్థాయికి గొడవలు వెళ్లడంపై సామాన్య ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ 'అంతర్యం' ఆ పెరుమాళ్ళకే తెలియాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### పరిష్కారం ఎమ్మెల్యే చేతుల్లోనే..?

ఈ వివాదాలు మరింత ముదిరి శాంతిభద్రతల సమస్యగా మారకముందే స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, ప్రతిపక్ష పార్టీల సర్పంచ్‌లకైనా, స్థానిక ప్రజాప్రతినిధులకైనా ప్రోటోకాల్ ప్రకారం దక్కాల్సిన గౌరవం దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపైనే ఉందని వారు పేర్కొంటున్నారు. ?మరి ఈ ఫోటోల రగడకు ముగింపు పడుతుందో లేక "ప్రోటోకాల్ పంచాయతీ" మరింత దూరం వెళ్తుందో వేచి చూడాలి

## చేగుర్ గ్రామపంచాయతీలో 8వ వార్డులో తాగునీటికి పరిష్కారం చేసిన 8వ వార్డ్ మంకాల శ్రీశైలం

### బోర్ డ్రిల్లింగ్ ప్రారంభించిన గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం



**(నేటి శుభోదయ):** షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామం 8వ వార్డులో తాగునీటి కొరత తీవ్రంగా ఉండటంతో గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం తక్షణమే స్పందించి బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించి సొంత ఖర్చుతోనే బోర్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ నిర్ణయం తీసుకోవడం గ్రామస్థుల్లో ప్రశంసలు పొందుతోంది. బోర్ డ్రిల్లింగ్ పనులను గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు పబ్బే పూజిత ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, మాజీ వార్డు సభ్యుడు పబ్బే శ్రీశైలం, గ్రామ నాయకులు పబ్బే సుధాకర్, మల్లపురం విజయభాస్కర్, దాత గళ్ళు భాస్కర్, కృష్ణ, పబ్బే రమేశ్, పబ్బే నరేందర్, కొంగరి రవి, దొర కృష్ణ, పబ్బే రాజు, వై నవీన్, వై ప్రవీణ్, ఎన్ సత్యం, కందోడ రవీందర్, దోర రమేష్ తదితరులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బండోని గుడలో మల్లన్న బోనాల ఉత్సవం

### మల్లన్న స్వామి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 22: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని నందిగామ మండలం బండోని గూడ గ్రామంలో మల్లన్న స్వామి బోనాల ఉత్సవాలలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ విట్టల్,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, నాయకులు బంటారం మల్లేష్ గౌడ్ సమూలయ్య,జలగూడెం శ్రీశైలం, బండ అశోక్,బండ శ్రీను,బండ మల్లేష్,జెట్ట మహేందర్, ఇంటెనుక శ్రీశైలం,రత్నం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ కప్ప మమత పోచయ్యకు ఘన సన్మానం

### వార్డ్ అభివృద్దే ధ్యేయం - కప్ప మమత పోచయ్య



గజ్వేల్ నియోజకవర్గం 22 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ గా తనను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కప్ప మమత పోచయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం వారు వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, స్వయంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మమత పోచయ్య మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించి, తన ఘన విజయానికి ఎంతగానో సహకరించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రతాప్ రెడ్డికి, అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారందరికీ తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. వార్డులో ప్రజలు ఎదుర్కొనే ఎలాంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోనే 1వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఒక ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు.

## రంగనాథ స్వామి ఆలయం కు పనిముట్లు వితరణ

### ఆలయ అభివృద్ధికి అడుగులు, పనిముట్లు, నీటి సదుపాయం ఏర్పాటు



పులివెందుల, నేటి శుభోదయ ::: పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత, భక్తుల సౌకర్యం దృష్ట్యా అవసరమైన పనిముట్లు, త్రాగునీటి డ్రమ్ములను డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్ మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో పెరిగే పిచ్చి మొక్కలు, గడ్డి మరియు ఇతర వ్యర్థాలను తొలగించేందుకు అవసరమైన వివిధ రకాల పనిముట్లు అందించామని తెలిపారు. అలాగే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు త్రాగునీటి డ్రమ్ములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం రంగనాయకులు, ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణ, శ్రీ సాయి చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల అధినేత నారాయణరెడ్డి, గుప్త మెడికల్ అధినేత దినేష్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ సభ్యులు సరస్వతి, ప్రణీత్ కుమార్, మొహమ్మద్, సుబ్బరాయుడు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.





# కంచర్ల కు ఘన సన్మానం





ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం నగరపాలక సంస్థ 18వ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందిన కంచర్ల హిమాశ్రీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య ని ఆదివారం ఘనంగా సత్కరించారు . పంజాబీ గడ్డ 18వ డివిజన్ సాకలి బస్తీ వాసులు ఘనంగా సత్కరించిన మహిళా సోదరీమణులు, ఆ బస్తీ సోదరులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ మీరు నాపై నమ్మకం ఉంచి నా కూతురు గెలిపించిన మీకు నా జీవితాంతం రుణపడి ఉంటానని మీకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమం లో సిపిఐ నాయకులు క్రాంతి కుమార్, మన్నెంపెల్లి యశ్వంత్, భద్రయ్య, వీరభద్రం, రమేష్, నరసింహరావు, సందీప్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబోడ పోచమ్మ దేవాలయా నిర్మాణానికి నేను సైతం ఆర్థిక సాయం అందిస్తా:టి.గణేష్ మేస్త్రి



రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(నేటి శుభోదయ): పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం భాగంగా టి.గణేష్ ( మేస్త్రి ఎర్రబోడ నివాసి)గుడికి స్లాబ్ సంబంధించి సిమెంట్ 86 బస్తాలు రూ 25000 వేయిలు రూపాయలు అందచేశారు.వారికీ వారి కుంటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కొనియాడారు.

# 266 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు



## రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మంథని ఫిబ్రవరి-22 నేటి శుభోదయ: మంథని నియోజకవర్గం లోని ముత్తారం ,రామగిరి కమాన్ పూర్, పాలకుర్తి, కాటారం, మహాముత్తారం, మల్హార్, మహాదేవపూర్ ,పలిమెల మండలాలకు సంబంధించిన 266 సీఎంఆర్ చెక్కులు మంజూరు కాగా, వీటి విలువ దాదాపు ఒక కోటి 9 వేల రూపాయలు. ఈ చెక్కులను బాధితులకు ఫోన్ చేసి వారి ఇంటికి వెళ్లి ఇవ్వడం జరుగుతుందని, అందుబాటులో లేని వారు మంథనిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో తీసుకోగలరని పేర్కొన్నారు.

# కుమ్మెర ఘటనపై కేశంపేటలో కొవ్వొత్తుల ర్యాలీ




కేశంపేట, నేటి శుభోదయ: నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబంపై దాడి చేసి రెండు నెలల పసికందును దారుణంగా హత్య చేసిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనలో నిందితులుగా పేర్కొన్న గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి తదితరులను వెంటనే అరెస్టు చేసి మర్డర్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ–జెఏసి మరియు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.బాధిత కుటుంబానికి న్యాయం చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా కుల వివక్షకు తావు లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల ఇంచార్జ్ మహిపాల్ మహారాజ్, మండల రజక సంఘం అధ్యక్షులు రాములు, కోశాధికారి రమేష్, జేఏసీ నాయకులు రమేష్ గౌడ్, రవి, మల్లేష్, కృష్ణ, శ్రీకాంత్, శ్రీశైలం, శ్రీను, నరసింహ, విష్ణు, నరేష్, పురుషోత్తం, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజును ఆహ్వానించిన వీరభద్ర స్వామి వారి భక్తజన బృందం





ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం బేతాళపాడు (యాదవ నగర్)కు చెందిన భక్తజన బృందం సభ్యులు కలిశారు.గ్రామంలో భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి ప్రతిష్ఠ జరుపుతున్నామని,ఈ సందర్భంగా వచ్చే నెల 4 నుంచి 8వతేదీ వరకు నిర్వహించే మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఎంపీ వద్దిరాజును ఆదివారం సాయంత్రం భక్తజన బృందం సభ్యులు కలిసి ఆహ్వానించారు.

# మల్లన్న స్వామి జాతరలో టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి



రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(నేటి శుభోదయ):మంచిరేవుల గ్రామంలో మల్లన్న స్వామి జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ జాతరకు ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డిని ఆహ్వానించారు.జైపాల్ రెడ్డి మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,మంచిరేవుల గ్రామస్తులు పాల్గొన్నారు

# భీంగల్ పోచమ్మ ఆలయ అభివృద్ధికి భక్తుల విన్నపం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ(నేటిశుభోదయ) ఫిబ్రవరి 22.: భీంగల్ పట్టణంలోని గ్రామ దేవత పోచమ్మ ఆలయ అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. అలయ హద్దులు గుర్తించి చుట్టూ పహారీ నిర్మించాలని, భక్తుల సౌకర్యార్థం నల్లాలు ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్నారు. అలాగే మొక్కులు తీర్చుకోవడనికి ప్రత్యేక స్థలం, భక్తులు కూర్చోడనికి బెంచీలు ఏర్పాటు చేసి హైందవ ధర్మాన్ని చాటాలని చైర్మన్, కౌన్సిలర్లను భక్తులు కోరుతున్నారు.

# మూసీ సుందరీకరణ కాదు..ఇది రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దోపిడీ

**:మాజీ మంత్రి హరీష్ రావు**

**ముఖ్యమంత్రి వేసే ప్రతి అడుగు వెనుకా భూముల కబ్జాలు,రియల్ ఎస్టేట్ వ్యాపారమే.**

**పేదల ఇండ్లు కూల్చి.. మెగా కృష్ణారెడ్డికి భూములు కట్టబెట్టే కుట్ర ఇది.**

**పేదలకు డబ్బుల్లేవనే సీఎంకి..వందల కోట్లతో క్యాంపు ఆఫీసులకు పైసలెక్కడివి?**

**కేసీఆర్ మంచినీళ్లు ఇచ్చి బతుకులను నిలబెడితే..రేవంత్ రెడ్డి బుల్డోజర్లు పెట్టి వారి జీవితాలను కూలగొడుతున్నాడు.**

**డీపీఆర్ లేదు,ఎఫ్‌టీఎల్ తేలలేదు,అనుమతులు లేవు..ఏ చట్టం ప్రకారం ఇండ్లు ఖాళీ చేయమని నోటీసులు ఇస్తున్నారు?**

**ఇండ్లు కూల్చే బదులు నీళ్ల ట్యాంకులో విషం కలిపి చంపండి అని తల్లులు ఆవేదన చెందుతున్నా ఈ ప్రభుత్వానికి కనీస కనికరం లేదా?**

**మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులు బేషరతుగా వెనక్కి తీసుకోవాలి.**

**బాధితుల పక్షాన రాబోయే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తాం.**



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి 22 (నేటి శుభోదయ):మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో ఇండ్లు కోల్పోతున్న మధు పార్క్ అపార్ట్‌మెంట్ బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ మాజీ మంత్రి,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,మాధవరం కృష్ణారావు,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంఛార్జి కార్తీక్ రెడ్డి తదితరులు కలిసి పరామర్శించారు.కేసీఆర్ ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపిన హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్.. కేసీఆర్ మమ్మల్ని ఇక్కడికి పంపించారు.కేసీఆర్ కు మధు పార్క్ అపార్ట్‌మెంట్‌తో మర్చిపోలేని అనుబంధం ఉంది.కేసీఆర్ ఈ అపార్ట్‌మెంట్‌కు మూడుసార్లు వచ్చారు.టీఆర్ఎస్ పార్టీ పాలసీ విజన్ డాక్యుమెంట్‌ను ఇక్కడి వార్ రూముల్లో కూర్చునే తయారు చేశారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక.. ఇక్కడ మంచినీళ్లు లేక మీరు అపార్ట్‌మెంట్ ఖాళీ చేసి వెళ్లిపోతామంటే,అప్పటికప్పుడు వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించి ప్రత్యేక పైపులైన్ వేశారు.అప్పటి హోంమంత్రి నాయిని నరసింహారెడ్డితో బటన్ ఆన్ చేయించి మరీ మీకు నీళ్లు ఇచ్చారు.సబితక్కకు మీరు ఒక్క ఫోన్ చేస్తే రాత్రికి రాత్రే మీ ముందు రోడ్డు వేయించారు.నాడు మూసీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న సుధీర్ రెడ్డి మూసీని క్లీన్ చేయించి మీకు దోమల బెడద లేకుండా చేశారు.కేసీఆర్ ఎప్పుడూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ఎలా పెంచాలి,ప్రజలకు ఎలా మేలు చేయాలి అని ఆలోచించారు.ఈ అపార్ట్‌మెంట్‌ను నిలబెట్టే ప్రయత్నం కేసీఆర్ చేస్తే..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం జేసీబీలతో దీన్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నాడు.కాంగ్రెస్ ప్రభుత్వానికి మూసీ ప్రక్షాళనపై కనీస పాలసీ,ఒక విధానం లేదు.పూటకో తీరుగా వ్యవహరిస్తున్నారు. మూసీని శుద్ధి చేయాలని అందరూ



కోరుకుంటారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అప్పట్లోనే రూ.3800 కోట్లతో ఎస్టీపీలను నిర్మించి ఆ పని ప్రారంభించింది.కాళేశ్వరం నుంచి గోదావరి నీళ్లు తెచ్చి మూసీలోకి వదిలేందుకు డీపీఆర్‌లను కూడా కేసీఆర్ ప్రభుత్వం తయారు చేయించింది.అప్పుడు మా ప్రభుత్వానికి ఏ ఒక్క ఇల్లూ కూల్చే ఆలోచన రాలేదు.అసలు రేవంత్ రెడ్డి ఏం చేసినా దాని వెనుక కచ్చితంగా రియల్ ఎస్టేట్ వ్యాపారమే ఉంటుంది.ముఖ్యమంత్రిగా ఆయన వేసే ప్రతి అడుగులో భూముల పంచాయతీలు,రియల్ ఎస్టేట్ దోపిడీ దాగి ఉంటుంది.సెంట్రల్ యూనివర్సిటీ భూములు గుంజుకుందామని ప్రయత్నం చేస్తే సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది.ఎల్టీపీఎస్ భూములను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని ఆలోచన చేశాడు.ఫార్మాసిటీ కోసం కేసీఆర్ 14,000 ఎకరాలు సేకరిస్తే..దాన్ని ఫోర్త్ సిటీ అని పేరు మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు.ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరిట మీ ఇండ్లు కూల్చి,మీ భూములు లాక్కొని..వాటిని అంబానీకో,అదానీకో,మెగా కృష్ణారెడ్డికో కట్టబెట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు.మేం మీ జేబులు నింపుకోవడానికి చేసే ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పూర్తిగా వ్యతిరేకం.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక హైదరాబాద్‌లో కట్టిన ఇల్లు ఒక్కటీ లేదు.కూల్చిన బతుకులు,కూల్చిన ఇండ్లు తప్ప మరేమీ లేవు.చదువుకునే పిల్లలకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వమంటే డబ్బుల్లేవంటాడు.రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్,రైతులకు రైతుబంధు అడిగితే డబ్బుల్లేవంటాడు. గురుకులాల్లో అన్నం పెట్టక 162 మంది విద్యార్థులు చనిపోయారు.అడిగితే రాష్ట్రం దివాలా తీసింది,నా దగ్గర పైసల్లేవు నన్ను కోసుకు తింటారా అంటాడు.మరి పైసలు లేకపోతే మెస్సీతో ఫుట్బాల్ మ్యాచ్‌లకు, మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించడానికి వందల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి?.జూబ్లీహిల్స్‌లో రూ.100 కోట్లతో సీఎం క్యాంపు ఆఫీస్,రూ.5 కోట్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మూడో క్యాంపు ఆఫీస్ కట్టుకోవడానికి పైసలు ఎక్కడివి?.బడా కాంట్రాక్టర్లకు 20,000 కోట్లు బిల్లులు ఇచ్చారు.ఇప్పుడు ఎవరి జేబులు నింపడానికి మూసీ ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు ఖర్చు పెడుతున్నారు?.ఈ డబ్బులన్నీ ఎక్కడి నుంచి వస్తున్నాయి?.పేదలకు ఇవ్వమంటే మాత్రం రేవంత్ రెడ్డికి డబ్బులు ఉండవా?.మేం మూసీ శుద్ధికి వ్యతిరేకం కాదు.ఎస్టీపీలు కట్టు,మురుగునీరు రాకుండా చెయ్,కేసీఆర్ కట్టిన కాళేశ్వరం పైపులైన్లతో గోదావరి నీళ్లతో మూసీని శుద్ధి చెయ్.కానీ మూసీ అభివృద్ధి పేరిట పేదల ఇండ్లు కూల్చడాన్ని మాత్రమే మేం వ్యతిరేకిస్తున్నాం.బాపు ఘాట్ వద్ద అహింసా మూర్తి గాంధీ విగ్రహం పెట్టి ఆరాధించాలి తప్ప..ఆ విగ్రహం,నిర్మాణం పేరిట ప్రజల ఇండ్లు కూల్చుతూ,హింసాత్మక మార్గంలో భయాందోళనలకు గురిచేయడం దుర్మార్గం.ఇండ్లు ఖాళీ చేస్తారా,లేక జేసీబీ పంపి కూల్చమంటారా అని అధికారులు బెదిరిస్తున్నారు.రేవంత్ రెడ్డికి ఈ అపార్ట్‌మెంట్ అంటే కేవలం ఇటుకలు,సిమెంట్ మాత్రమే కావచ్చు..కానీ ఒక మధ్యతరగతి వాడికి రెక్కలు ముక్కలు చేసుకుని, బ్యాంకుల చుట్టూ తిరిగి అప్పులు



తెచ్చుకుని కట్టుకున్న జీవితకాలపు సొంతింటి కల అది.ఇండ్లు కూల్చడమంటే ఇక్కడి బతుకులను కూల్చడమే.పసిపిల్లలు కంటిమీద కునుకు లేకుండా రేపు పరీక్షలు ఎలా రాస్తారు?.నీకేంటి రేవంత్ రెడ్డి..జూబ్లీహిల్స్‌లో 100 కోట్లతో ప్యాలెస్ కట్టుకుంటున్నావు.రోడ్డున పడేది ఈ పేదలు.ఇప్పటివరకు మూసీ ప్రాజెక్టుకు అసలు డీపీఆర్ లేదు. ఎఫ్‌టీఎల్ ఫిక్స్ కాలేదు.ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ రాలేదు. కనీసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ కూడా జరగలేదు. అలాంటప్పుడు నోటీసులు ఎలా ఇస్తారు?.ఇందాక ఒక సోదరి మాట్లాడుతూ 'వి వాంట్ కేసీఆర్ బ్యాక్' అని అన్నారు.రాష్ట్రంలో కచ్చితంగా వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.అప్పుడు ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీని బాగు చేసి చూపిస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూముల రేట్లు పడిపోయాయి. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పడిపోయింది. ఎక్కడ చూసినా దోపిడీయే.హైడ్రా ముసుగులో దోపిడీ,మూసీ ప్రాజెక్టు విషయంలో దోపిడీ,ఫ్యూచర్ సిటీ పేరిట,సెంట్రల్ యూనివర్సిటీ పేరిట,భూముల అమ్మకాల పేరిట అంతా దోపిడీ చేస్తున్నారు.మేం కేవలం రాజకీయాల కోసం కాదు,ప్రజల కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసమే మేం మాట్లాడుతున్నాం.ప్రభుత్వం బేషజాలకు, పట్టింపులకు పోకుండా.. మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. పక్కనే ఓపెన్ ల్యాండ్స్ ఉన్నాయి.వాటిని డెవలప్ చేసుకోండి.అంతే కానీ మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను ఛిద్రం చేయకండి.మా ఇండ్లు కూలగొట్టే బదులు..మా నీళ్ల ట్యాంకులో విషం కలిపితే మేమంతా తాగి చచ్చిపోతాం..మమ్మల్ని చంపండి అని ఇక్కడ ఒక తల్లి అన్న మాట నన్ను ఎంతగానో కలచివేసింది.మీరెవరూ ఆందోళన చెందకండి,భయపడకండి.రేపు జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ అక్రమాలపై ఎంత దూరమైనా వెళతాం.బీఆర్ఎస్ పార్టీ,కేసీఆర్ పక్షాన మీకు అండగా నిలబడి,చట్టపరంగా పూర్తి స్థాయి పోరాటం చేస్తాం.

# వైరా మున్సిపాలిటీలో సామాజిక సేవకులకే పట్టం

**రాజకీయాల అతీతంగా 6 వార్డుల్లో గెలిపించిన ప్రజలు**

**లయన్స్ క్లబ్ కుటుంబాలను వరించిన విజయం**

నేటి, శుభోదయ ::: ఇటీవల జరిగిన వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు సామాజిక సేవకులకే పట్టం కట్టారు. ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తున్న కుటుంబాలను ప్రజలు ఆదరించారు. రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా 6



వార్డుల్లో లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులను ప్రజలు గెలిపించారు. వైరా మున్సిపాలిటీలోని 2, 5, 6,12,13, 20 వార్డులో లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులను ప్రజలను అక్కున చేర్చుకున్నారు . లయన్స్ క్లబ్ ఫాస్టెస్ట్ గవర్నర్ గా ఉన్న కాపా మురళీకృష్ణ సతీమణి ప్రముఖ గైనకాలజిస్ట్ కాపా చంద్రకళ 6వ వార్డులో గెలుపొంది ఏకంగా చైర్ పర్సన్ గా విజయం సాధించారు. లయన్స్ క్లబ్ లో సభ్యులుగా ఉన్న తిరుపతి శ్రీను భార్య తిరుపతి శివకుమారి 2వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థినిగా పోటీ చేసి విజయం సాధించారు. అదేవిధంగా లయన్స్



క్లబ్ కుటుంబానికి చెందిన కట్టా కృష్ణార్జునరావు భార్య కట్టా స్వరూప రాణి 5వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థినిగా పోటీ చేసి గెలుపొందారు. లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కాపా మురళీకృష్ణ భార్య కాపాచంద్రకళ 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థినిగా పోటీ చేసి అపూర్వ విజయాన్ని అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున చైర్పర్సన్ గా కూడా ఆమె గెలుపొందారు. లయన్స్ క్లబ్ కార్యక్రమాల్లో నిరంతరం ప్రముఖ భూమిక పోషిస్తున్న మాదినేని ప్రసాద్ సతీమణి మాదినేని సునీత 12 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థినిగా పోటీచేసి విజయం సాధించారు. ఈ వార్డులో లయన్స్ క్లబ్ సభ్యులు మిట్టపల్లి నాగి భార్య కృష్ణవేణి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓడిపోయారు అదేవిధంగా లయన్స్ క్లబ్ సభ్యుడిగా ఉన్న ముళ్లపాటి సీతారాములు భార్య ముళ్ళపాటి విజయలక్ష్మి 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం పొందారు. అంతేకాకుండా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐ కేర్ సెంటర్ ను నిర్వహిస్తూ నిరుపేద వృద్ధుల కళ్ళకు పునర్జీవం పోస్తున్న ఉంద్రు శ్యాంబాబు సతీమణి ఉంద్రు వరలక్ష్మి 20వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థినిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది తమ సత్తా చాటారు. ఇలా ఆరుగురు కౌన్సిలర్లు లయన్స్ క్లబ్ లో సేవా కార్యక్రమాలు నిర్వహించి మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించారు.

**ఈ సేవా మూర్తులకు ఘన సన్మానం**

కొమిరిశెట్టి శ్రీధర్ తన చిట్ ఫండ్స్ కంపెనీ నందు అందర్నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ముఖ్య సభ్యులు పాల్గొని అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయటం పట్ల శ్రీధర్ ను అభినందించారు వక్తలు మాట్లాడుతూ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళను వార్డు కౌన్సిలర్ను అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాస్ రావు లగడపాటి ప్రభాకర్ రావు మిట్టపల్లి శ్రీనివాసరావు పెనుగొండ ఉపేంద్రరావు చెరుకూరు శ్రీనివాసరావు గద్దె నీరజ చింతోజు నాగేశ్వరరావు సుగ్గల మాధవి నంబూరు శ్రీనివాసరావు నంబూరు రామారావు ఏపూరి రాజారావు ముళ్లపాటి సీతారాములు కొల్ల రాంబాబు సంగిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రజకులపై జరిగిన దాడిని ఖండించిన జాతీయ మానవ హక్కుల కమిటీ

**పసి బాలిక మృతికి బాధ్యులైన దోషులకు కఠిన శిక్ష విధించాలి**

**నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు చారకొండ బాబు**



కొల్లాపూర్ నియోజక వర్గం చిన్నంబావి మండలం నేటి శుభోదయ: నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక కులస్తులపై దాడి చేసి రెండు నెలల బాలికను బలి తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు చారగొండ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలకు పాల్పడిన నిందితులపై హత్య కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని, రజక కుటుంబంపై దాడి చేసి రెండు నెలల చిన్నారిని బలిగొన్న ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉంధ్యాల శ్రీనివాసరెడ్డి, తుకారాంరెడ్డి, సతీష్ రెడ్డిలను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబం శ్రీ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకుని వెళ్ళగా దర్శనం చేసుకోకుండా నిర్వాహకులు చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోగా ఎందుకు అడ్డుకుంటున్నారని అడిగిన చంద్రకళ కుటుంబాన్ని బూతులు తిడుతూ దుర్భాషలాడుతూ అతి కిరాతకంగా క్రూరంగా కొట్టి చిన్నారిని కాలుతో తన్నిన దుర్మార్గులను సాంఘిక బహిష్కరణ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.నిందితులపై కేసు నమోదు చేయకుండా ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్న పోలీసు అధికారులను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నమారు గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, మద్దెల కృష్ణయ్య, మండల బోయ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం లేబర్ కార్డులను అప్లై చేస్తున్న సిపిఐ నాయకులు



రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22(నేటి శుభోదయ):భవన నిర్మాణ కార్మిక సంఘం లేబర్ కార్డులను అప్లై చేస్తున్న భవన నిర్మాణం కార్మికులు సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏ ఆర్ దేవరాజ్ భవన్ లో మీసేవ అధికారులు,సిపిఐ రాజేందర్ నగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండలం ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా,సిపిఐ కార్యాలయం కార్యదర్శి జి సత్యం,మండల కౌన్సిల్ సభ్యులు మన్మారి రామచందర్, చంద్రమ్మ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి చికిత్సకు ఏడు లక్షల రూపాయల ఎల్ఓసి అందించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి22.: సిరికొండ మండలం న్యవనందికి చెందిన చిన్నారి రితన్య వైద్య చికిత్స కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన ఏడు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అందజేశారు. చిన్నారి తండ్రి దర్రాజుల సుమన్ కు ఈ పత్రాన్ని అందజేస్తూ చిన్నారి తర్వగ కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

నేటి శుభోదయ
సోమవారం - 23 - ఫిబ్రవరి - 2026

# జుట్టు రాలడం తగ్గాలంటే ఈ పోషకాలు అవసరం.. వీటిని రోజూ తీసుకోవాలి..



అందమైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అందుకోసం ఎంతో ఖర్చు చేస్తూ ఉంటారు. అనేక రకాల హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడుతూ ఉంటారు. అయినప్పటికీ చాలా మందికి అందమైన జుట్టును సొంతం చేసుకోవడం ఒక కల లాగానే ఉంటుందని చెప్పవచ్చు. ఒత్తైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలనుకునే వారు హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు జుట్టు పెరుగుదలకు అవసరమయ్యే సప్లిమెంట్స్ ను కూడా తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఈ సప్లిమెంట్స్ జుట్టు పెరుగుదలలో గణనీయమైన మార్పును తీసుకు వస్తాయని వారు సూచిస్తున్నారు. జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం, జుట్టును మందంగా, ఒత్తుగా చేయడం, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడం వంటి పనులను సప్లిమెంట్స్ నిర్వహిస్తాయని చెప్పవచ్చు. కనుక జుట్టు పెరుగుదలకు అవసరమైన వివిధ రకాల సహజ సప్లిమెంట్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## బయోటిన్..

జుట్టు పెరుగుదలకు మద్దతు ఇచ్చే వాటిల్లో బయోటిన్ ఒకటి. జుట్టు నిర్మాణానికి అవసరమయ్యే కెరాటిన్ అనే ప్రోటీన్ ను సంశ్లేషణ చేయడంలో ఈ బి విటమిన్ సహాయపడుతుంది. చాలా మంది బయోటిన్ లోపంతో బాధపడుతూ ఉంటారు. దీంతో జుట్టు రాలడం, పలుచగా తయారవ్వడం, జుట్టు విరిగిపోవడం వంటివి జరుగుతాయి. జుట్టు సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఆహారంలో గుడ్లు, గింజలు, తృణ ధాన్యాలు, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ఈ విటమిన్ లోపంతో మరింత ఎక్కువగా బాధపడే వారు బయోటిన్ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల జుట్టు సమస్యల నుండి సులభంగా బయటపడవచ్చు. సా పాల్మెట్టో అనే సప్లిమెంట్ ను తీసుకోవడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా బట్టతలతో బాధపడే వారు ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ సప్లిమెంట్ జుట్టు రాలడాన్ని తగ్గించడంతో పాటు జుట్టు తిరిగి పెరిగేలా ప్రోత్సహిస్తుంది. బట్టతలతో బాధపడే వారు ఎక్కువగా సింథటిక్ చికిత్సలను తీసుకుంటూ ఉంటారు. అలాంటి వారు సా పాల్మెట్టో సప్లిమెంట్ ను తీసుకోవడం ద్వారా చికిత్స అవసరం లేకుండా సహజంగా తిరిగి జుట్టును పొందవచ్చు.

## అశ్వగంధ..

జిన్సెంగ్ ( అశ్వగంధ) ను సాంప్రదాయ వైద్యంలో చాలా కాలంగా వాడుతున్నారు. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల తలకు రక్తప్రసరణ పెరుగుతుంది. జుట్టు కుదుళ్లు బలంగా తయారవుతాయి. జుట్టు తెల్లగా మారడాన్ని అకాల బూడిద రంగును నివారించడంలో జిన్సెంగ్ ఎంతో సహాయపడుతుంది. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం ద్వారా లేదా జుట్టుకు అప్లై చేయడం ద్వారా ఒత్తుగా, ఆరోగ్యవంతమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. సాధారణంగా వయసు పెరిగే కొద్ది కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీని వల్ల జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. జుట్టు రాలడం ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల తలచర్మం ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు బలంగా తయారవుతుంది.

## రోజ్‌మేరీ ఆయిల్..

జుట్టు రాలడాన్ని తగ్గించడంలో రోజ్‌మేరీ ఆయిల్ కూడా చక్కగా పని చేస్తుంది. జుట్టు సాంద్రతను గణనీయంగా పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, చుండ్రు సమస్యను తగ్గించడంలో, మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో రోజ్‌మేరీ ఎంతో సహాయపడుతుంది. ఈ మధ్యకాలంలో జుట్టు సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, హార్మోన్ల అసమతుల్యత, రసాయనాలు కలిగిన ప్రొడక్ట్స్ ను వాడడం, ఒత్తిడి వంటి వివిధ కారణాల వల్ల జుట్టు రాలడం ఎక్కువవుతోంది. ఇటువంటి సమస్యలతో బాధపడే వారు ఆయా చెప్పిన సప్లిమెంట్స్ ను వాడడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. ఈ సప్లిమెంట్స్ ను వాడడం ద్వారా జుట్టు సమస్యలు తగ్గడంతో పాటు మొత్తం జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. అంతమైన, ఒత్తైన, కాంతివంతమైన జుట్టును సొంతం చేసుకోవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# అవిసె గింజలను 30 రోజుల పాటు తిని చూడండి.. శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో గమనించండి..



అనేక పోషకాలను కలిగిన గింజల్లో అవిసె గింజలు ఒకటి. వీటిని సూపర్ ఫుడ్స్ అని కూడా పిలుస్తారు. ఈ గింజలు అనేక రకాల పోషకాలతో నిండి ఉంటాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ వీటిలో పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడం, జీర్ణక్రియ పనితీరు పెరగడం, రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండడం వంటి అనేక ప్రయోజనాలు శరీరానికి అందుతాయి. అవిసె గింజలను క్రమం తప్పకుండా ఒక నెల పాటు తీసుకోవడం వల్ల శరీరంలో కలిగే మార్పుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. అవిసె గింజల వల్ల కలిగే ముఖ్యమైన లాభాల్లో జీర్ణక్రియ మెరుగుపడడం ఒకటి. అవిసె గింజలు ఫైబర్ తో నిండి ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల పేగుల్లో కదలిక ఎక్కువగా ఉంటుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల క్రమరహిత పేగు నమూనాలతో వచ్చే ఇబ్బందులతో పాటు ఉబ్బరం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.

## గుండె ఆరోగ్యానికి..

ప్రతిరోజూ ఒక నెల పాటు అవిసె గింజలను తీసుకోవడం వల్ల హృదయనాళ వ్యవస్థలో గణనీయమైన పెరుగుదల ఉంటుంది. డయాస్టొలిక్, సిస్టోలిక్ ఒత్తిడి తగ్గుతుంది. గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. అవిసె గింజల్లో ఉండే ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు, లిగ్నన్స్ అని పిలువబడే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ ప్లాంట్ రసాయనాలు రక్తనాళాల్లో రక్తప్రవాహాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి. ఈ గింజలను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడంతో పాటు ధమనుల్లో అడ్డంకులు ఏర్పడకుండా ఉంటాయి. అలాగే డయాబెటిస్ లేదా ప్రీడయాబెటిస్ తో బాధపడే వారు భోజనంలో ఒక చెంచా అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఒకటి నుండి రెండు నెలల పాటు రోజుకు 10 నుండి 20 గ్రాముల అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. డయాబెటిస్ తో బాధపడే వారిలో రక్తంలో చక్కెర స్థాయిల్లో వచ్చే హెచ్చుతగ్గులను తగ్గించడంలో అవిసె గింజలు ఎంతో సహాయపడతాయని వైద్యులు చెబుతున్నారు.

## స్త్రీలలో హార్మోన్ల సమస్యలకు..

అవిసె గింజల్లో మొక్కల నుండి వచ్చే ఈస్ట్రోజన్ లాంటి సమ్మేళనాలు, లిగ్నన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల స్త్రీలలో హార్మోన్లు ఉత్తేజింపబడతాయి. మెనోపాజ్ లక్షణాలను తగ్గించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. స్త్రీలు ఈ గింజలను తీసుకోవడం వల్ల హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. సంతానోత్పత్తి అవకాశాలు మెరుగుపడతాయి. అవిసెగింజలను తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ గింజలు చర్మానికి మాయిశ్చరైజర్‌లా పని చేస్తాయి. చర్మాన్ని మృదువుగా చేయడంలో, జుట్టు కుదుళ్లను బలంగా చేయడంలో, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో ఈ గింజలు ఎంతో సహాయపడతాయి. అవిసె గింజలను ఒక నెల పాటు తీసుకోవడం వల్ల ఇటువంటి అనేక రకాల ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఈ గింజలు మొత్తం శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయని వీటిని ఆహారంలో భాగంగా తప్పకుండా తీసుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

# నిమ్మ, నారింజ వంటి పండ్లలోని విత్తనాలను తినవచ్చా..? తింటే ఏమవుతుంది..?

చాలా మంది సాధారణంగా నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి పండ్లను తీసుకుంటూ ఉంటారు. ఇవి పుల్లగా చాలా రుచిగా ఉంటాయి. అలాగే రుచి కోసం నిమ్మరసాన్ని ఇతర ఆహారాల మీద పిండుతూ ఉంటారు. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ పండ్లన్నీ గింజలను కలిగి ఉంటాయి. సాధారణంగా ఈ గింజలను పడేస్తూ ఉంటారు. కానీ కొన్నిసార్లు అనుకోకుండా ఈ గింజలను మింగేస్తూ ఉంటారు. ఈ గింజలను మింగిన తరువాత గింజలను మింగామే అని భయపడుతూ ఉంటారు. వీటి వల్ల ఏదైనా హాని కలుగుతుందో ఏమో అని భయపడుతూ ఉంటారు. అయితే ఈ గింజలను అనుకోకుండా మింగినా భయపడాల్సిన పని లేదని వైద్యులు చెబుతున్నారు. సిట్రస్ విత్తనాల పైన పొర హానికర సమ్మేళనాలు విడుదల అవ్వకుండా నిరోధిస్తుంది. కనుక వాటిని మింగినా భయపడాల్సిన పని లేదు. అవి జీర్ణం అవ్వకుండా అలాగే మన శరీరం గుండా మలం ద్వారా బయటకు వెళ్లిపోతాయి.

## పేగుల్లో ఇబ్బందులు..

అలాగే కొందరికి ఈ గింజలను తీసుకోవడం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా అని సందేహం వస్తూ ఉంటుంది. అయితే వీటిని తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని వైద్యులు చెబుతున్నారు. సిట్రస్ పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ వాటి గింజలు ఎటువంటి లాభాలను అందించవు కనుక వాటిని తీసుకోకుండా ఉండడమే మంచిది. ఇక ఈ సిట్రస్ గింజలను ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల



పేగులకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. వాపుతో పాటు జీర్ణవ్యవస్థలో అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. ఈ గింజలకు బయటి పొర గట్టిగా ఉంటుంది కనుక ఇవి జీర్ణం అవ్వకుండా శరీరం గుండా అలాగే బయటకు వెళ్తాయి. ఒకవేళ వీటిని నమలినా, చూర్ణం చేసినా అవి తక్కువ మొత్తంలో హైడ్రోజన్ సైనైడ్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తాయి. ఈ రసాయనం శరీరం ఆక్సిజన్ ను ఉపయోగించే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. వీటిని ఉద్దేశపూర్వకంగా ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల ప్రమాదం కలిగే అవకాశం ఉంది. వికారం, తలనొప్పి, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి.

## పెద్దలకు ఎలాంటి ప్రమాదం లేదు..

ఈ గింజలను ప్రమాదవశాత్తు తీసుకోవడం వల్ల పెద్దల్లో ఎటువంటి ప్రమాదం కలగదని వైద్యులు చెబుతున్నారు. ఇక సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, ఫ్లేవనాయిడ్స్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్ఫెక్షన్ లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఈ పండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందవచ్చు. కనుక రోజువారి ఆహారంలో భాగంగా సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# మన మహిళలదే సిరీస్

## మూడో టి20లో భారత్ విజయం
## 17 పరుగులతో ఓడిన ఆస్ట్రేలియా
## స్మృతి, జెమీమా అర్ధసెంచరీలు



అడిలైడ్: ఆస్ట్రేలియా గడ్డపై దశాబ్దం తర్వాత భారత మహిళల జట్టు టి20 సిరీస్ గెలిచింది. శనివారం జరిగిన ఆఖరి మూడో టి20లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత్ 17 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టుపై గెలిచింది. తద్వారా ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో పైచేయి సాధించింది. టాస్ నెగ్గిన భారత్ మొదట బ్యాటింగ్ ఎంచకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' స్మృతి మంధాన (55 బంతుల్లో 82; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధనాధన్ ఆటతో ఆసీస్ బౌలర్లపై చెలరేగింది. జెమీమా రోడ్రిగ్స్ (46 బంతుల్లో 59; 4 ఫోర్లు) అర్ధసెంచరీతో రాణించింది. ఆతిథ్య బౌలర్లలో అనాబెల్ సదర్లాండ్‌కు 2 వికెట్లు దక్కాయి. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసి ఓడింది. ఒక్క యాష్లే గార్డ్‌నర్ (45 బంతుల్లో 57; 5 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే పోరాడింది. స్పిన్నర్లు శ్రేయాంక పాటిల్ (3/22), శ్రీచరణి (3/32) ప్రత్యర్థి బ్యాటర్లను తిప్పేశారు. చివరిసారిగా భారత అమ్మాయిల జట్టు 2016లో కంగారూ గడ్డపై టి20 సిరీస్ నెగ్గింది. ఇప్పుడు మూడు ఫార్మాట్ల (టి20, వన్డే, టెస్టు)లకు కలిపి ఓవరాల్ చాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నారు. మ్యాచ్ గెలిస్తే రెండు పాయింట్లు, ఏకైక టెస్టు నెగ్గితే 4 పాయింట్ల ఆధారంగా ఓవరాల్ విజేతను ఖరారు చేస్తారు. దీంతో ఈ టి20ల్లో భారత్ 4--2 పాయింట్లతో పైచేయి సాధించింది.

## చెలరేగిన మంధాన

ఆట మొదలైన మూడో ఓవర్లోనే షఫాలీ వర్మ (7) అవుటైంది. క్రీజులోకి వచి?చన జెమీమాతో కలిసి స్మృతి మంధాన కంగారూ బౌలర్ల భరతం పట్టింది. దీంతో పవర్ ప్లేలో భారత్ 54/1 స్కోరు చేసింది. స్మృతి జోరు కొనసాగడంతో 38 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకుంది. అంతర్జాతీయ టి20 క్రికెట్లో ఆమెకిది 33వ అర్ధసెంచరీ కావడం విశేషం. మరోవైపు జెమీమా సైతం ధాటిగా పరుగులు సాధించడంతో ఈ భాగస్వామ్యాన్ని విడగొట్టేందుకు ఆతిథ్య బౌలర్లు ఎంతోసేపు శ్రమించాల్సివచ్చింది. ఎట్టకేలకు 17వ ఓవర్లో స్టార్ ఓపెనర్ మంధాన దూకుడుకు అనాబెల్ బ్రేకులేసింది. దీంతో రెండో వికెట్‌కు 121 పరుగుల భారీభాగస్వామ్యం ముగిసింది. చివర్లో హిట్టర్ రిచా ఘోష్ (7 బంతుల్లో 18; 2 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా పరుగులు రాబట్టింది.

## గార్డ్‌నర్ పోరాటం వృథా

భారత బౌలర్ల పవర్‌కు ఆసీస్ బ్యాటింగ్ 'పవర్ ప్లే' టాపార్డర్ కుదేలైంది. రెండో ఓవర్లోనే బౌలింగ్‌కు దిగిన శ్రేయాంక తన వరుస ఓవర్లలో జార్జియా వోల్ (10), ఎలైస్ పెరి (1)లను అవుట్ చేసింది. రేణుక... బెత్ మూని (6) పనిపట్టడంతో ఆస్ట్రేలియా ఒక దశలో టాపార్డర్ వికెట్లను కోల్పోయి 32/3 స్కోరు వద్ద కష్టాల్లో పడింది. ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (17 బంతుల్లో 26; 4 ఫోర్లు), యాష్లే గార్డ్‌నర్ కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. అయితే ఆంధ్ర లెఫ్టార్మ్ స్పిన్నర్ శ్రీ చరణి రెడ్డి (3/32), హైదరాబాదీ పేసర్ అరుంధతి రెడ్డి (2/35)లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన ఆసీస్ లక్ష్యానికి దూరమైంది. జట్టును గెలిపించేందుకు గార్డ్‌నర్ చేసిన పోరాటానికి అరుంధతి చెక్ పెట్టడంతోనే మ్యాచ్ భారత్ చేతుల్లోకి వచ్చేసింది.

# ఆసియా కప్ విజేత భారత్.. ఫైనల్లో బంగ్లాదేశ్‌పై ఘన విజయం



ఏసీసీ మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టైటిల్‌ను భారత్ వరుసగా రెండో ఎడిషన్‌లోనూ కైవసం చేసుకుంది. బ్యాంకాక్ వేదికగా జరిగిన 2026 ఎడిషన్‌లో భారత-ఏ జట్టు విజేతగా అవతరించింది. ఇవాళ (ఫిబ్రవరి 22) జరిగిన ఫైనల్లో టీమిండియా 46 పరుగుల తేడాతో బంగ్లాదేశ్-ఏపై ఘన విజయం సాధించింది. ఈ టోర్నీ తొలి ఎడిషన్ (2023) ఫైనల్లోనూ భారత-ఏ జట్టు బంగ్లాదేశ్-ఏపైనే విజయం సాధించే టైటిల్‌ను చేజిక్కించుకుంది. నేటి ఫైనల్లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా.. తేజల్ హసబ్నిస్ (51 నాటౌట్), కెప్టెన్ రాధా యాదవ్ (36) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 134 పరుగుల చేసింది. వీరిద్దరు కాకుండా భారత ఇన్నింగ్స్‌లో వ్రింద దినేశ్ (19) మాత్రమే రెండంకెల స్కోర్ చేసింది. మిగతా బ్యాటర్లలో నందిని కశ్యప్ 8, అనుష్క శర్మ 8, తనూజా కన్వర్ 1, ప్రేమా రావత్ 4, మిన్నూ మణి డకౌటయ్యారు. మమత మడివాలా 2 పరుగులతో అజేయంగా నిలిచింది. బంగ్లా బౌలర్ ఫాహిమ ఖాతూన్ (4-0-25-4) అద్భుతంగా బౌలింగ్ చేసి భారత్‌ను కట్టడి చేసింది. మరో బౌలర్ ఫాతిమా జహా సోనియా (4-0-19-1) పొదుపుగా బౌలింగ్ చేసింది. ఫర్జానా ఎస్మిన్ (4-0-30-1) పర్వాలేదనిపించింది. మిగతా బౌలర్లలో సంజిద అక్తర్ 3 ఓవర్లలో 12 పరుగులు.. ఫరీహా త్రిస్న 3 ఓవర్లలో 23 పరుగులు.. లతా మొండల్, సదియా అక్తర్ తలో ఓవర్ వేసి 14, 9 పరుగులిచ్చారు.



అనంతరం 135 పరుగుల లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్-ఏ జట్టు తడబడింది. భారత బౌలర్లు ప్రేమా రావత్ (4-0-12-3), తనూజా కన్వర్ (3.1-0-11-2), సోనియా మెంధియా (4-0-21-2), కెప్టెన్ రాధా యాదవ్ (4-0-16-1), సైమా ఠాకోర్ (2-0-11-1), మిన్నూ మణి (2-0-17-1) ధాటి?కి 19.1 ఓవర్లలో 88 పరుగులకే ఆలౌటై పరాజయంపాలైంది. బంగ్లా ఇన్నింగ్స్‌లో 20 పరుగులు చేసిన షమీమా సుల్తానా టాప్ స్కోరర్‌గా నిలిచింది. సర్మిన్ సుల్తానా (18), కెప్టెన్ ఫాతిమా ఖాతూన్ (14), సదియా అక్తర్ (10) అతికష్టం మీద రెండంకెల స్కోర్లు చేశారు. ప్రేమా రావత్ 3 వికెట్లు తీయడంతో పాటు 3 క్యాచ్‌లు కూడా పట్టి భారత గెలుపులో కీలకపాత్ర పోషించింది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620